ఆంధ్రసచిత్రవారపత్రిక

8-3-74

55 పైసలు

మమతల మంత్ర
సీరియల్ ప్రారంభం





వీనస్ కంబైన్స్



మంచివాడు

ఈస్ట్మన్ కలర్

దర్శకత్వం: వి. మధుసూదనరావు　నిర్మాత: టి. గోవిందరాజన్






సంగీతం:
కె.వి. మహదేవన్

పాటలు:
ఆచార్య ఆత్రేయ



కెమెరా:
పి.ఎన్. సెల్వరాజ్

కళ:
ఎస్. కృష్ణారావు



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 8–3–1974
శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణమాసము శు. పూర్ణిమ
సంపుటము : 67 సంచిక : 28
స్థాపితం : 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3
విడి ప్రతి వెల 75 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
నటి పద్మప్రియ
(ఫోటో: ప్రకాష్ కుమార్)

మనలో మాట

★ "రెండవ సీరియల్ కావాలి" అంటే 'పెద్ద కథ' కాదు అన్న పాఠకుల పట్టుదలే నెగ్గింది. ఈ వారం ప్రారంభించిన 'మమతల వంతెన' ఒక్కటేగాక వచ్చేవారం నుంచి సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి "బంగారు కలలు" నవలను ప్రారంభించే ప్రయత్నంలో వున్నాము.



"ఉమా శశి"

★ ఈ వారం (24, 25 పేజీలు) ప్రారంభమైన 'మమతల వంతెన' రచయిత్రి శ్రీమతి ఉమాశశి గారు కూడా లోగడ "ముగింపు మీకూ తెలుసు" అన్న రచన ద్వారా ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు సుపరిచితులు. ఆమె 1938 సం. లో తణుకులో పుట్టారు. కాని విద్యాభ్యాసం వుద్యోగం అన్నీ తిరుపతి లోనే జరిగాయి. శ్రీ పద్మావతీ కళాశాలలో సైకాలజీ లెక్చరర్‌గా వుంటున్నారు. శిశిరంలో వసంతం అన్న నవల, కొన్ని కథలు వారి అచ్చుఅయిన రచనలు. "సైకాలజీ అంటే విపరీతమైన యిష్టం. పుస్తకాలు చదవటం, సినిమాలు చూడటం నా హాబీలు" అని ఆమె తెలియజేశారు.

★ సీరియల్ అన్న మాటకి 'పెద్ద కథ' అన్న మాటకీ పాఠకుల దృష్టిలో ఏదో చాలా వ్యత్యాసం వున్నదని అనుకోవలసి వస్తున్నది. సీరియల్ అనగానే కనీసం పది వారాలైనా "పడాలి" అని 'నిడివి' అంతకు ఏమాత్రం తగ్గినా పెద్దకథ గానే పరిగణించాలి అన్న మాట!? అయితే యీ సందర్భంలో రచయితలకు చిన్న మనవి చేయాలనిపించింది. రచనా పాటవానికి సవాలుగా అనుకోండి, శిల్ప చాతుర్యానికి తార్కాణగా అనుకోండి మొత్తం మీద 'చిన్న కథలు' రాసి పంపితే సీరియల్ నవలల ప్రక్కన కథలకు కూడా తగిన సంఖ్యలో స్థానం కల్పించటానికి వీలవుతుంది అని భావిస్తున్నాము. పత్రికలను అచ్చువేసే కాగితం —"న్యూస్ ప్రింట్"— కొరత ఎంత భయంకరంగా వున్నదీ వేరే చెప్పనక్కర లేదనుకుంటాము.

శ్రద్ధాంజలి

సంగీతకళా తపస్వి, సుమధుర గాయకులు—సుప్రసిద్ధ సంగీత దర్శకులు, ఆదర్శప్రాయులైన స్వర్గీయ ఘంటసాల మాస్టారు సంగీత దర్శకత్వంలో వెలువడబోయే రామవిజేతా ఫిలింస్ వారి 'తులసి' చిత్రంలో ఆచార్య ఆత్రేయ గారి రచనలో నేపథ్యంలో వినిపించే పాటను వారి అస్వస్థత వల్ల నిర్మాత శ్రీ కె. ప్రభాకర్ గారి సూచన పై ఘంటసాల మాస్టారు ఆమోదించి ఆ పాటను నాతో పాడించి జనవరి 28 వ తేదీన జెమినీ స్టుడియోలో రికార్డింగ్ చేయించారు. అస్వస్థతతో ఎంతో బాధపడుతున్నప్పటికీ అయన ప్రక్కనే మీదవేసుకొని సంగీత దర్శకత్వంలో తనకు సహాయకుడుగా వుంటున్న వారి కుమారుడు వి. విజయకుమార్ చేత నాకు పాట నేర్పించి, నాచేత పాడించి విన్నతరువాత బాగుందని నన్నాశీర్వదించారు. తెలుగు సినిమా రంగంలో ఒక యుగ పురుషుడుగా వెలుగొందిన వారి ఆశీస్సులు చివరిసారిగా నాకు లభించటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. వారి సంగీత దర్శకత్వంలో రికార్డయినట్టి యీ ఆఖరి పాటను పాడే సదవకాశాన్ని కల్పించిన స్వర్గీయ ఘంటసాల మాస్టారు గారికి, నిర్మాత శ్రీ కె. ప్రభాకర్ గారికి సదా కృతజ్ఞుణ్ణి. అమరగాయకులు, కీర్తిశేషులు ఘంటసాల మాస్టారుగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేసుకొంటున్నాను. మిగిలి పోయిన వారి ఆశయాలను నెరవేర్చవలసిన బాధ్యత వారి అభిమానులందరి పైనా వున్నది.

బి. బసవేశ్వర్, (నేపథ్య గాయకుడు—మద్రాసు)

ఉత్తరాలు

కథలు

'నా కథా మొదలుపెట్టాడు' కథమాకు బాగా నచ్చింది. ఒక సనాతన వనస్త్రీ వారి దృక్పథంలో నించి ఈ కథ చూపిస్తుంది. రచయిత్రి శైలి కథనం, పాత్రపోషణ, అన్నీ బాగున్నాయి. అసహాయురాలైన ఆడపిల్ల అంతరంగ ఆవేదన, వర్గ విభేదం, రెండూ బొమ్మ సుస్పష్టంగా కథలో కనబడ్డాయి. రచయిత్రి నించి మరిన్ని మంచి కథలు ఆశిస్తున్నాం.

'కిరు', 'హారతి' అండ్ 'రాణి' (బొబ్బిలి)

సెటైర్లు, రంగ చిత్రంతో వెలువడిన (1—2—74) పత్రిక అత్యంతాకర్షణీయంగా ఉంది. పత్రిక మొత్తంలోకి కోట రాధాకృష్ణమూర్తి గారి "చెప్పరాని కథ" చాలా బాగుంది

కె. సుధాకర్, (కొవ్వూరు)

ముఖచిత్రం

ఎవరి బొమ్మ వేసారో
కవరు పేజీ చూసాను
నవయువ్వన సోయగంతో
నవ్వులు చిలికించింది
జగదేక సుందరి జయలలిత
సొగసు లొలుకు వలపుల లత!
అందమైన సుందరాంగుల
అట్టపైన వేస్తున్నందుకు
వాస్తవికత పోక పోయె
కథారచన లేస్తున్నందుకు
అందుకోండి మా పాఠక బృందం ధన్యవాదాలు
అందిస్తూ యుండాలి చిరకాల వినోదాలు

— మరువాడ భానుమూర్తి (కాశీబుగ్గ)


మరో తెలుగోడి గోడు

"మరో తెలుగోడి గోడు" మళ్లీ మీ పత్రికలో వేస్తున్నందుకు చాలా సంతోషం. తెలుగువాళ్ళ తమభాష, సంస్కృతి, సంగీతం, నాట్యాల గొప్ప

సినిమా దర్శకులు శ్రీ వి. రామచంద్రరావు ఆకస్మిక మృతి

ప్రముఖ సినిమా దర్శకులు శ్రీ వి. రామచంద్రరావు ఫిబ్రవరి 14 వ తేదీ నాడు వెల్లూరు ఆసుపత్రిలో గుండె పోటు వలన ఆకస్మికంగా మృతి చెందారు. వారి వయస్సు 47 సం లు. ఆయన "దేవుడు చేసిన మనుషులు", "గంగ మంగ" వంటి వర్ణ చిత్రాలకు దర్శకత్వం వహించారు.

ఉగాదికి విడుదల చేయాలని సంకల్పించిన తెలుగు సినిమా స్కోప్ చిత్రం అల్లూరి సీతారామరాజు కి కూడా ఆయనే దర్శకులు. చిన్న వయస్కుడైన వారి యీ ఆకస్మిక మృతి సినిమా రంగంలోని వారిని, ప్రేక్షకులను కూడా చకితులను చేసింది.



దక్షిణాదివారెవరు ?

"బొంబాయి ఉత్తర భారతదేశం కాదు!" అన్నాడు ఒక స్నేహితుడు — ఈ విలేఖరితో సుమారు ఇరవయి సంవత్సరాల క్రింద. అతను లక్నో నుంచి వచ్చి అప్పటికే బొంబాయిలో స్థిరపడిపోయాడు. హిందీ సినిమాలు బొంబాయిలో తయారయినంత మాత్రానా, అక్కడ బజారులో హిందీ బాగా వాడినంత మాత్రానా బొంబాయి 'హిందీ ఊరు' కాదు — అని ఈ స్నేహితుడి వాదం.

భారతదేశం మాప్ చూస్తే బొంబాయి కన్నా ఉత్తరంగా ఆంధ్రప్రదేశ్ ఎల్ల కొంత ఉందని తెలుస్తుంది. ఇక బొంబాయి రాజధాని అయిన మహారాష్ట్ర ఈ ఎల్లకి బాగా దక్షిణంగా విస్తరించుకుని ఉంటుంది.

అయితే, ఉత్తర భారతదేశం అంటే ఏమిటి? ఉత్తర భారతీయులు ఎవరు? దక్షిణ భారతీయులు ఎవరు?

శివసేనవారు కొందరు "దక్షిణభారతీయు" లని బొంబాయిలో హింస పెడుతున్నారు శివసేన దృష్టిలో 'దక్షిణం, ఉత్తరం' మాటలకి భాష ఒకటే ఆధారం అని పిస్తుంది. కన్నడం, అరవం, తెలుగు, మళయాళం దక్షిణ దేశం భాషలుగా చెలామణి అవుతున్నాయి. ఈ భాషలని మాట్లాడేవారిని శివసేనవారు దక్షిణ భారతీయులుగా జమకడుతున్నారని ఊహించవలసి వస్తోంది.

ఆంధ్రప్రదేశ్‌లోనివారు దక్షిణభారతీయులే అని శివసేన వాదించవచ్చు కాని ఈ రాష్ట్రంలోని ఒక ప్రాంతంవారు ఎందరు ఈ వాదాన్ని స్వీకరిస్తారో ఆలోచించి చూడాలి. ఒక కాలంలో ఒక వ్యక్తి ఈ ప్రాంతంలో ఉపన్యాసాలు చేస్తూ 'బృహన్మహా రాష్ట్ర'ని బలపరిచినట్లు ఈ విలేఖరికి గుర్తు. ఇదే ప్రాంతంలో తెలుగువారంతా ఒకటిగా ఉండాలన్న వారి గతి ఏమిటో అందరికీ తెలుసు! (ఉండనవసరంలేదని ఈ విలేఖరి నమ్మకం; ఉండవలసినదీ లేనిదీ నిర్ణయించగలిగినవారు ప్రజలేనని కూడా ఈ విలేఖరి నమ్మకం!)

దక్షిణ భారతీయులుగా వర్ణింపబడుతున్న వారికి ఉత్తర భారతదేశం అయినా కాకపోయినా ఉత్తరాదిగా పరిగణింపబడుతున్న ప్రాంతంలో సంరక్షణ లేకపోవటం శోచనీయం అన్నా అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్‌లో కొందరి దురదృష్టం ఏమిటంటే దక్షిణాది రాష్ట్రంగా పరిగణించబడుతున్న "వారి" రాష్ట్రంలో వారి భాషకే తగిన స్థానం లేకుండా పోతోంది...

ఉత్తరాలు

తనం తెలిసి కూడా పరిభాషియుల మధ్య మనభాషా సంస్కృతులను పెంపొందించే సంఘటనలు ఈ మధ్య కోకొల్లలు. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదు, తెలుగువారి ముఖ్యపట్టణం అని చెప్పుకోటానికి సిగ్గేస్తుంది. తిరుపతి కూడా అలానే తయారవుతూంది. ఇటువంటి విషయాలు చిన్నవైనప్పటికీ, తెలుగువారు ఈ వ్యాసాలు చూచి, చదివైనా వారి మన స్తత్వాలు, మార్చుకొని మున్ముందు తమ భాషా సంస్కృతులను గౌరవించి వాటి అభివృద్ధికి తోడ్పడతారని ఆశిద్దాము.

ఎస్. మోహన్, బరంపురం (ఒరిస్సా)

* * *

వారం వారం మీ పత్రిక, సర్వాంగ సుందరంగా వెలువడుతోంది. అనడానికి సందేహంలేదు. కాని సీరియల్స్ ఎక్కువవుతున్నాయి. మామూలు కథలే, ఎక్కువ వెయ్యండి. మీరి ఇంటర్వ్యూలు చేసే వారు మీ బంధువులా? అనుమానం కలుగుతోంది.

సి. కళ్యాణరాయ్, (మద్రాసు)

* * *

సినిమా శీర్షికకు అన్ని పేజీలు కేటాయించక్కర్లేదు, సినిమా పత్రికలు వేరేయున్నవి. కావున కథలు ఇతర శీర్షికలు పెంచండి.

చుండూరుపాటి రామారావు, (కాకినాడ)

* * *


మీరి ఇంటర్వ్యూలు మాకు ఇంటరెస్టింగ్‌గా లేవు, కారణం ప్రతివారు తెలుగువారైయుండి కూడా, తెలుగు సినిమాలు బోర్ అంటున్నారు

టి. మధుకుమార్, కె. శ్రీనివాసరావు, (విజయవాడ)

అలెగ్జాండర్ సొల్జె నిట్సిన్



1970 లో నోబెల్ బహుమతి పొందిన రష్యన్ రచయిత అలెగ్జాండర్ సొల్జెనిట్సిన్, తిరిగి స్వదేశానికి వెళ్ళనివ్వరు అనే భయం చేత, నోబెల్ బహుమతి అందుకునేటందుకు కూడా వెళ్ళలేదు కాని, ఇటీవల ఆయనను రష్యా ప్రభుత్వం దేశం నుంచి బహిష్కరించటంతో, పశ్చిమ జర్మనీ మీదుగా, స్విట్జర్లాండ్ చేరుకున్నారు. 1945 నుంచి 8 సంవత్సరాలు "లేబర్ క్యాంప్", ఖైదీగావున్న యీ రచయిత తాజా గ్రంథం "గులాగ్ ఆర్కిపెలాగో" లెనిన్, స్టాలిన్‌ల హయాంలో ఏర్పాటుచేసిన "లేబర్ క్యాంపులనే జైలు శిబిరాలలోని దుర్భర జీవితానికి అద్దంపట్టిన రచన ..." ఈసారి లేబర్ క్యాంపుకు వెళ్ళనని — అత్మహత్యకైనా పాల్పడ సిద్ధమనీ ఆయన ఆవటంతో యీ మహా రచయితను రష్యా దేశ బహిష్కృతిని చేసింది. అమెరికా బ్రిటన్‌లు యీనాయనకు ఆశ్రయమివ్వగలమని ప్రకటించాయి.


అలాగే వుండండి మీరు! నేను త్వరలో వస్తా..
అధికారపార్టీ
యు.పి. ఎన్నికలు
ఆర్థిక సంక్షోభం
ప్రజలు
కొన్ని షరతులపై నేను బంగ్లాదేశ్‌ని గుర్తిస్తాను..
అయితే యిదే స్వాగతం
బంగ్లా
బడ్జెట్‌ను తులనాత్మకం చేసే ప్రయత్నం
విధానం
తైల సంక్షోభం
ఇల్లు తగలబడి పోతూంటే!?
కేం ప్రభుత్వ

అదొక చిన్న పల్లెటూరు. ఆ వూరికి ఎటునుంచి చూసినా అయిదు మైళ్ళ విస్తీర్ణంలో చుట్టూరా కొండలు. ఆ కొండలమధ్య ఆ పల్లె నానుకుని పచ్చని పంట పొలాలు. పురాణ కథల్లో వర్ణించే ప్రకృతి రమణీయకత అంతా అక్కడే ఉందా అనిపిస్తుంది చూసేవారికి.

'తురకలపాడు' ఆ వూరి పేరు. ఇది ఒకప్పటి పురాతన పేరు. తరువాత రెండు సార్లు పేరు మారింది. ఊరుకూడా మారింది. ఆ వూళ్ళో ఎన్ని మార్పులొచ్చినా వూళ్ళో మనుష్యులు మాత్రం మారలేదు. వాళ్ళ జీవితాలు మారలేదు. అవినీతికీ, అక్రమానికీ అతీతంగా ఉంటూ వచ్చిందావూరు. నిజాయితీకీ, నిండుదనానికీ "అపర అయోధ్య" అనిపించుకుందా పల్లె. అందుకే కాబోలు "సత్యపురం" అని మారిందా వూరి పేరు.

కాని జ్యోతి శ్శాస్త్ర రీత్యా ప్రతి ప్రదేశానికీ ఉచ్ఛదశ, హీనదశ అని రెండు దశలుంటాయన్నది సత్యదూరం కాదు. ఆ వూరికి గడ్డు రోజులొచ్చాయని సూచనగా మూడేళ్ళు సరిగ్గా వర్షాలు పడలేదు. ఊరుచుట్టూ ఉన్న పొలాలు ఎండి బీటలు వేశాయి. ఆ పొలాల్లో దాదాపు సగం వరకూ అచ్యుతానివి. అచ్యుతం ఆ వూరికి మకుటంలేని మహారాజు.

అచ్యుతం ఇచ్చితమైన మనిషి నిజాయితీ విషయంలో మంచి తనానికి మచ్చుతునక అతడు. కాని ఆ రోజు ఉదయం అతనికి దుఃఖం ఆగలేదు—తన "మంచితనానికీ, తన నిస్వార్థానికీ, త్యాగ నిరతికీ, దైవచింతనకీ పరమావధి ఏమిటి?" అనిపించింది. అసలు విషయం తల్లి సుందరమ్మకు తెలియకుండా దాచాడు తనింతవరకూ, ఇక దాచటం అతని వల్ల కాలేదు. దాచి ప్రయోజనమూ లేదు.

"మన భూమి అంతా రేపే వేలం వేస్తారమ్మా!" అన్నాడు తల్లితో. అతని గొంతు జీరబోయింది.

పూజ ముగించుకుని అప్పుడే వసారాలోకి వచ్చిం తల్లి సుందరమ్మ దిగ్గుమని పోయింది ఈ మాట విని. తల్లడిల్లి పోయిందావిడ మనసు రాజమాత వంటి సుందరమ్మగారి మనసు బాధతో మూలిగింది. ఎన్ని గాలివానలొచ్చినా పడిపోని వటవృక్షం లాంటి సుందరమ్మ ఈ మాట వినగానే ఒక్కసారిగా దిగాలుపడి పోయింది. ఇక నిల్చోడానికి ఓపిక లేక ఆ ప్రక్కనే వాలుకుర్చీలో కూలబడింది.

"పొలం ఎంతవరకూ దేకినా మొన్నమనింటికి వచ్చి ధర్మపాదంగారే కొనేస్తారటమ్మా."

మంచిమనిషికి మంచిరోజులు

ఎస్. సుందరశివరావు

"ఎవరు? బొంబాయి నుంచి వచ్చానన్నారూ. అతనేనా ధర్మపాదం అంటే?"

"అవును. పెద్ద లక్షాధికారి. బొంబాయిలో ఏదో వర్తకం. అంత డబ్బున్న తెలుగు వ్యక్తి ఒకడు బొంబాయిలో ఉంటున్నాడన్న విషయం నా కిప్పుడే తెలిసింది!"

"భూమి చేతిలోంచి పోయాక మనమేమై పోవాలిరా?"

"ఇప్పుడు భూమి మన చేతిలో ఉండి మాత్రం ప్రయోజన మేముందమ్మా?

"అబ్బాయ్, పెద్దా, నువ్వేమన్నా అను కాని నాకే విషయం ఏమీ నచ్చలేదురా పూర్తిగా పొలమంతా పోయాక, మనమేమై పోవాలిరా? పసిదాని విషయం ఏం చేస్తాం?" అందావిడ వ్యాకులతతో.

"మరేం చెయ్యమంటావమ్మా? మూడేళ్ళుగా మన భుక్తి కోసం నే చేస్తూ వచ్చిన అప్పులెలా తీరుతాయి? చిన్నారి పెళ్ళిచెయ్యటమెలా? అమ్మాయ్! చిన్నారీ! గ్లాసుడు మంచి నీళ్ళు అందుకో అమ్మా!" స్తంభానికి ఆనుకుని దీర్ఘాలోచనలో పడిపోయాడు అచ్యుతం.

"అబ్బాయి, పెద్దా, ఇక భరించలేనురా! ఎన్నిగాలివానలొచ్చినా తట్టుకు నిలబడ్డాను నీ చేయూతతో—కాని ఈసారి ఈ గొడ్డలిపెట్టు నీ మెడ మీదే పడబోతోంది కర్కశంగా. ఇక తట్టుకో లేను నాయనా! ఇక నాకు ఓపిక లేదు ఆ భగవంతుడి మీదే భారం వేసి ఊరుకుందాం. ఇంతకంటే మనం చెయ్యగలిగేది లేదు..." బాధగా నిట్టూర్చిందావిడ.

"భగవంతుడు! ఎక్కడమ్మా దేవుడు? దేవుడనేవాడే ఉంటే ఇలా ఉంటాయా మన బ్రతుకులు? ఇంత అధోగతికి వచ్చే వాళ్ళమేనా మనం?" మొట్టమొదటి సారిగా కొడుకు కళ్ళలో ఎర్రజీరలు చూసిందావిడ—

"ఇంద నాన్నా! మంచి నీళ్ళు" నీళ్ళ గ్లాసు అచ్యుతానికి అందించింది శాంత.

శాంత ఇచ్చిన మంచినీళ్ళు తాగి ఇంట్లోంచి కదిలాడు అచ్యుతం. అలవాటు ప్రకారం అతని కాళ్ళు పొలం వేపు సాగినయ్.

అక్కడ తను చేసేదేమీ లేదని తెలుసు తనకి. అయినా పొలంలో ప్రవేశించి అదే దనగా అటూ, యిటూ కలియదిరగ సాగాడు తను. ఇంకొద్ది రోజుల్లో అది పరహస్తగతం కాబోతోంది. ఎండ, బీటలు వారిన ఆ భూమి నుండి మట్టి తీసి ఆ 'క్షేత్ర లక్ష్మి'ని ఉద్దేశించి "ఎందుకు తల్లీ —నా మీద నీ కింత ఆగ్రహం?" అనుకున్నాడతను. అతని హృదయం చితికి పోతోంది. కన్నీళ్ళు జల జలా రాలాయ్.

ఎందుకు తనమీద పగతీర్చుకుంటున్నాడో భగవంతుడు అర్థం కాలేదతనికి. తెలిసి తెలిసి తనే తప్పూ చెయ్యలేదు. చాతనైనంత వరకూ ఒకరికి 'మంచి' చేస్తూనే వచ్చాడు తానింత వరకూ. అయినా, ఏమో. పొరపాటునైనా ఎప్పుడైనా ఏ తప్పైనా చేశానేమో అన్న భ్రమతో ఓసారి గతంలోకి వెళ్ళాడు అచ్యుతం—

* * *

జానకి తన ప్రాణం. కాదు—ప్రాణంకన్న మిన్నగా ప్రేమించాడామెను. వివాహం కూడా నిశ్చయ మయింది. ఇక రెండు మూడు నెలల్లో తనకూ, జానకికీ ఆ మూడు ముళ్ళూ పడిపోను. కాని ఆ స్వల్ప కాలంలోనే తనకి తీరని అన్యాయం జరిగింది... తన గుండెల్లో నిప్పురేగింది. చిచ్చుపెట్టిన వాడింకెవడో అయ్యుంటే వెంటనే వాడి గొంతు నులిమేసి చంపేసి ఉండేవాడేతను! కాని ... కాని వాడు తన స్వంత తోబుట్టువు. తన తండ్రికి ముద్దుల కొడుకు—తన తమ్ముడు వాడు !...

తమ్ముడి పక్షపాతి తన తండ్రి. వాడిని ఎంతో పెద్దవాడిని చెయ్యాలని ఆయన సంకల్పం. అందుకే వాడిని పెద్ద చదువులకని ఇంగ్లండ్ పంపాడాయన. వాడి తెలివి తేటలకి మురిసిపోతూ తన తల్లితో అనేవాడాయన— "వాడు గవర్నరవుతాడే!" అని. కండలు కరిగ తన శరీరాన్ని మాత్రం వ్యవసాయానికి అప్పగించాడు తన తండ్రి. తన చెమటా, నెత్తురూ ఈ మట్టికే అంకితం చెయ్యమన్నాడాయన! కాదు, శాసించాడు. తనకి చాలా కష్టమని

పించింది. కానీ అతను తన తండ్రి! — అందుకే కిమ్మనలేదు తను—

ఆ రోజు ఇంగ్లండ్ నుండి ఊడిపడ్డాడు తన తమ్ముడు శేఖర్. "చిన్నాడొచ్చాడు, చిన్నాడొచ్చాడు! ..." అని పెద్ద సంబరమే చేశారు తన తలిదండ్రులారోజు. తనూ పొంగి పోయాడు. తమ్ముడు "పెద్ద చదువు" చదువు కొచ్చాడని నిజంగా తను ఉబ్బి తబ్బిబ్బ య్యాడు! "మరెవరూచదవలేనంత గొప్ప చదువు" తన తమ్ముడే చదువుకొచ్చాడని ఊరంతా దండోరా వేసుకొచ్చాడు తను ఎంతో గొప్పగా—

వాడు ఇంగ్లండ్‌లో ఆరేళ్ళు ఉండి వచ్చినా వాడిలో గమనించదగ్గ మార్పేమీ రాలేదు విదేశంలో చదువుకుని వచ్చాడన్న గర్వం కాని, అతిశయంగాని వాడిలో తలఎత్తలేదు. ఎప్పటి లాగే రబ్బరుబంతిలా గెంతుతూ, చలాకీగా కబుర్లు చెబుతూ, నలుగుర్నీ నవ్విస్తూ అతి త్వరలోనే వాడు మళ్ళీ ఈ పల్లెటూరి వాతావ రణానికి అలవాటు పడిపోయాడు.

వాడెంత చురుగ్గా ఉన్నా వాడిలోని దర్జా, ఆ రీవీ చూసి ఆశ్చర్యపోయాడు తను. వాడు నడుస్తూంటే ఒక రాకుమారుడు నడుస్తు న్నట్టుండేది! వాడు నవ్వితే ముత్యాలొలికి నట్టుండేది! మెరిసే అందమైన కళ్ళతో, నొక్కు నొక్కుల జుట్టుతో, నలగని దుస్తు లతో తెల్లగా 'దొరబాబు' లా మెరిసిపోయే "వాడు నిజంగా తన తమ్ముడేనా!" అనిపించేది తనకి...

"ఎవ్రరా అన్నయ్యా, ఈ అమ్మాయి?" అన్నాడు శేఖర్.

"జానకిరా, మన జోగారావు మామయ్య గారమ్మాయి. జ్ఞాపకం లేదూ, చిన్నప్పుడు మనతో దాగుడు మూతలాడేది!" అన్నాడుతను సిగ్గు తెరలలోంచి శేఖర్‌నే చూస్తున్న జానకిని ఉద్దేశించి—

"ఓ. జానకా? మన జానకే? ఎంతలా మారిపోయిందోయ్! బాగున్నావా జానకీ?"

సమాధానంగా అందమైన చిరునవ్వు ఒలి కించింది జానకి—

ఆ రోజు సాయంత్రం—పొలం పని ముగించు కుని కూలీలందరూ ఎవరి దారిన వాళ్ళు పోయాక తనూ ఇంటిదారి పట్టాడు.



ఆ వాళ తెలియని ఉత్సాహంలో ఉన్నాడు తను. హృదయమంతా 'తన జానకే' నిండి ఉంది. ఆ శుభగడియ ఎంతవేగం వస్తుందా అని ఎదురు చూస్తున్నాడు తను. మనో నేత్రం ఎదుట తనూ—తన జానకీ, ఎన్నో సుందర దృశ్యాలు ఊహించుకుంటూ నడక సాగిస్తున్నాడు తను! ఎన్నో మధుర స్వప్నాలు రోజూ కంటూనే ఉన్నాడు. ముఖ్యంగా ఆ రోజు—ఆ రోజల్లా "తనూ — తన జానకీ" ఇదేఆలోచన! "తన జానకి" అదే మంత్రో చ్ఛారణ!

"హా డ్యూటీ అయింది" అన్నట్టు పడమటికొండల చాటుకు తప్పుకుంటున్నాడు సూర్యుడు. కొంగలు కలకలా రావంచేస్తూ బారులు బారులుగా ఎటో పోతున్నాయి. పిల్లలు ఏడుస్తాయని కాబోలు, వేగంగా, గాభరాగా గూళ్లకు చేరుకుంటున్నాయి పక్షులు. 'మేమున్నాము నీకు అండగా' అన్నట్టు చుట్టూరా ఆ కొండలు. ఎంతో రీవిగా పొలాల గట్లలోంచి పారుతున్న నీటి గలగలతో లయబద్ధంగా మలయమారుతం — ఆ ప్రకృతి శోయగానికి ముగ్ధుడవుతూ నడుస్తున్న తనకి అల్లంత దూరంలో చెట్ల చాటున ఒక జంట కనబడింది.

తీరా దగ్గరకువెళ్ళి చూసేసరికి — తన కాళ్ళకింద భూమి కంపించి నట్టయింది! శిలాప్రతిమే అయ్యాడు తను! మొదట తన కళ్లని తానే నమ్మలేక పోయాడు!!...

వాళ్ళు తనని గమనించలేదు అసలు వాళ్ళీ లోకంలో ఉంటేగా అప్పుడు!

'తనది' అనుకున్న జానకి శేఖర్ కౌగిలిలో ఉంది!—

భగ్గుమంది తన హృదయం. ఇక ఆ దృశ్యం చూడలేక రెండు చేతులతోను కళ్ళు కప్పేసుకున్నా డొక్కసారి. చితికి, చివికి ముక్కలు పడిపోయింది తన గుండె! ... రోదించింది తన మనస్సు!... తన గుండెను పిండిచేశారు వాళ్లిద్దరూ!!...

'ఆమె'... ఆ స్త్రీ – జానకి! తను ప్రాణంగా ప్రేమించిన జానకి ఇక 'తన జానకి' మాత్రం కాదు...

'వాడు' ఆ నీచుడు వాడు మాత్రం తన తమ్ముడు!— వాడి కౌగిలిలో ఆమె! వాడు... వాడు తన తమ్ముడు కాదు ... సుగ్రీవుడి భార్యను అపహరించిన వాలి వాడు!!

మంచిమనిషికిమంచిరోజులు

ఛీ... కోపంతో దాదాపు పిచ్చివాడయ్యాడు తను —

"జానకీ! శేఖర్ !!—" గర్జించాడు తను సింహంలా —

అనుకోని ఈ హఠాత్సంఘటనకి అదిరి పోయారిద్దరూ — లేచి నిలబడబోతూ ఆ అదిరిపాటుకు తుళ్లి పడబోయారు, తనని చూసి బెదిరిపోయింది జానకి.

కోపంతో అరిచాడేగాని తనేం చెయ్య గలడు? ఏమిటి చేస్తే తన గుండెల్లో మంటలు చల్లారుతాయ్?

సిగ్గుతో, అవమానంతో, "ద్రోహం చేశావా?" అన్న అనుమానంతో కుమిలి పోయింది జానకి. కళ్ళతోనే క్షమాభిక్ష నర్థించిందామె.

భయంతో నిలువెల్లా కంపించ సాగాడు శేఖర్.

"వెనుక పోటుగా వెన్నులో బల్లెంపోటు పొడుస్తావనుకోలేదు జానకీ!..." అని మాత్రం అన్నాడు తను. తన కళ్ళలో నీళ్ళు తిరగటం గమనించారు వాళ్ళిద్దరూ.

"నన్ను క్షమించు అన్నయ్యా. నువ్వేశిక్ష విధించినా సరే అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను. కాని జానకిని మాత్రం నా నుండి దూరం చెయ్యకు! ..." అన్నాడు శేఖర్ దీనంగా.

ఇక వాడినేమంటాడు తను? ఏమనగలడు? ఏమని ఏంలాభం?—

"ఏమని ఏంలాభంరా తమ్ముడూ? 'నాది' అనుకున్న వస్తువును నువ్వు ఎగరేసుకు పోయావు. ఇది నా దురదృష్టం. అంతే.—"

"అన్నయ్యా క్షమించు. నన్ను క్షమించన్నయ్యా. జానకిని నువ్వు ప్రేమించావని నాకు తెలియదు." అంటూ తన కాళ్ళమీద పడ్డాడు శేఖర్.

"లే శేఖర్, ఇది నువ్వు తెలిసి చేసిన తప్పు కాదులే!" లేవనెత్తాడు తను తమ్ముణ్ని — "కిందటి జన్మలో నే చేసిన పాపానికి ఫలితం అయ్యుంటుందిది. కాని నాకు ఓ మాటియ్యి జానకిని ప్రాణప్రదంగా చూసుకుంటానని మాట ఇయ్యి అంతే నే కోరేది!" చెయ్యి చాపాడు తను.

శేఖర్ వాగ్దానం చేశాడు —

"నన్ను క్షమించు అచ్యుతం. నీ హృదయాన్ని గాయపరిచాను. ఒకటి మాత్రం చెప్పదల్చుకున్నాను. నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. అయినా చెప్పక తప్పదు. నీకు మాత్రం నేను మనసివ్వలేదు. నన్ను నమ్మ!..." అంది జానకి చీర చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ.

ఇక తనేం జవాబు చెప్పగలడు? ఆ చేదు నిండిన నిజాన్ని మ్రింగలేక అవాక్కయాడు తను. వ్యధిత హృదయంతో ఏడ్చాడు తను!

"ఓడిపోయాను! జీవితంలో తొలిసారిగా ఓడిపోయాను జానకీ!" అనగలిగాడు తను అతికష్టంమీద.

శేఖర్‌తో జానకి వివాహం అయిపోయింది.

కాని తను చేసిన వాగ్దానం నిలబెట్టుకో లేదు శేఖర్. వాడి నిజస్వరూపం అందరికీ క్రమక్రమంగా తెలిసొచ్చింది. ఇంగ్లండ్‌లోనే అనేక దురభ్యాసాలకు అలవాటు పడ్డాడువాడు. వాడొట్టి చవట చిత్తుగాడన్న విషయం అందరికీ త్వరలోనే తెలిసిపోయింది! వ్యాపారం మిషతో నాన్నగారి దగ్గర్నుంచి డబ్బు గుంజి మద్రాసు వెళ్లి సకల దుర్వ్యసనాలకూ డబ్బు దారాళంగా తగలేశాడు.

నాన్నగారికి తీరని ఆశాభంగం కలిగించాడు వాడు. వాడిలా తయారౌతాడని ఆయన కలలో కూడా ఊహించలేదు. కృంగి పోయారాయన.

పాపం జానకి గొంతుకూడా కోశాడు వాడు. ఆ అమాయకురాలిని మాయచేసి, మభ్య పెట్టి వలలో వేసుకుని చివరకు చిత్తక్షోభకు గురి చేశాడు వాడు! ఆమెను నిర్లక్ష్యంచేసి ఆమె జీవితం నరకం చేశాడు.

మద్రాసులో వాడు చేసిన అప్పులకు ఈ ఒక్క పొలంతప్ప నాన్నగారి దగ్గరున్న దంతా అయిపోయింది హారతి కర్పూరంలా.

ఏదో హత్యకేసులో ఇరుక్కున్నాడని పోలీసులు వాడికోసం గాలించడం మొదలెట్టారు. తరువాత వాడు పరారీ అయ్యాడని తెలిసింది. అప్పుడు జానకి గర్భవతి. వాడిలా తయారయ్యాడని మనోవ్యధతో కుమిలి పోయింది. తనకు జరిగిన అన్యాయం గురించి ఎవరితో మొరబెట్టుకుంటుంది? మనో వ్యాధితో కుమిలి, కృశించి, శల్యమైన జానకి ప్రసవించిన రెండో రోజునే కన్ను మూసింది... అక్కడితో ఆమె అధ్యాయం ముగిసింది! ఆమె మరణం తనకొక గొడ్డలి పెట్టే అయింది.

అప్పటికే మంచాన ఉన్న నాన్నగారికూడా



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

సి. హెచ్. వి. ఆర్. విశాఖపట్నం.

చెట్లు, కొట్టేయడంలేదా? అలాగే దయమాలిన భూ కామందులని, వ్యాపారస్తులని కొట్టేస్తే తప్పేంవుంది?

చెట్లూ చేమలూ దేవుని బిడ్డలయితే— మనం వారి తోబుట్టువులమే— అదే మన్నులో పుట్టాం కనుక —అదే మన్నులో కలిసిపోతాం కనుక. కాని మానవుడి కాళ్ళు మన్నులో వేళ్ళూని లేవే! మనందరి మీదా ఆధారపడే మనిషిని చంపే హక్కు— నీకూ— నాకూ లేదు.

ఎస్. కె. డి. మద్రాసు.

ఈ మధ్య సినిమాలలోనూ: రచనలలోనూ కూడా బ్రాహ్మలనెందుకు అవహేళన చేస్తున్నారు? పెద్దవారు వారెలా వూరుకుంటున్నారు?

ఏ కులంవాడినేనా అలా అవహేళన చేస్తే— కొంప అంటించేస్తారు. బ్రాహ్మడు నోరెత్తక "నన్నిలా అన్నారే" అని యింట్లోకూర్చొని బాధపడతాడు. అదీ వాళ్ళలోకున........పై వారిటి కమ్యూనిస్టులని, దళితవర్గాలని, మత, కుల విద్వేషాలని రెచ్చగొట్టేవి కూడదన్నారు కాని— మన్నుతిన్న పాములా అన్నివిధాలా అణగద్రొక్కబడుతున్న బ్రాహ్మణ్ణి ఏమీ అనవద్దని కాని, అతగాడు ఏ ప్రత్యేక వర్గానికి చెందినవాడు కాదనీ— పెద్దవారు కోడ్‌లో వుందో లేదో మరి ఈ మధ్య ఓ సినిమాలో "కోడిశాస్త్రి" అంటూ పిలిపించాడు. ఇంకోదాంట్లో ఓ సద్బ్రాహ్మడు "రెండు విభూతిపళ్ళియ్యి" అంటూ కోడిగుడ్లు కొనడం చూపించారు. యిదంతా కామెడీగా చెలామణి అయిపోతోంది — నోరులేని వాడికి ఎవరూ భయపడరు. విప్లవజాతి అని హరిజనుడినీ, అగ్రజాతిఅని బ్రాహ్మడినీ అణగ ద్రొక్కుతున్నారు.

ఎస్. వి. డి. విజయవాడ.

భర్త భార్యను, భార్య భర్తను అనుమానిస్తే ఆ దాంపత్యం........

అనుమానం.నమ్మకం పునాదిగా కలిసి బతకవలసిన ఇద్దరలా అనుమానించుకోవడం— అనుమానించబడడం— వ్యక్తిత్వాలకే మచ్చ.

జె. ఎ. ఆర్. కావలి.

కె. రా. వ్యభిచారిణి అయిన భార్యతో సంసారం చేయడం సమంజసమా?

తప్పేంలేదు, బలవంతపు పెళ్ళిళ్ళమీద జరుగుతున్న సంసారాలన్నీ ఏమిటో? వ్యభిచారంకాక.

ఎ. ఎస్. డి. చీరాల.

కొందరు తామే తెలివైన వాళ్ళం అని ఎదుటివారిని మాట్లాడనియ్యకుండా నోరు నొక్కేస్తారు—

బాగుంది. అలా నోరునొక్కితే కరవాలిగాని, పడివుంటే తెలివైన వాడని ఎలా అనడం సోదరి?

ఎమ్. జి. ఆర్. విజయనగరం.

నాకు వివాహం చేసుకోవాలని లేదు. మా కుటుంబంలో నలుగురైదుగురు నాశనం అయ్యారు.

నల్గురైదుగురే కాదు— ప్రపంచంబట్టి అక్కా, నీ దురదృష్టం కొద్దీ— నీ చుట్టుప్రక్కలే నాశనమైన వారిని చూశావు. నీ ముక్కుదాటి కొంచెం దూరంగా కూడా చూడు. వివాహం చేసుకుని సుఖంగా తృప్తిగా వున్నారు. వివాహం ఎప్పుడూ— ఏ ఒక్కరి వల్లా నాశనం కాదు. దానికి కారణాలు చాలా వుంటాయి. అవి అందరికీ వర్తించేవి కావు వ్యక్తిగతమైనవి. అంచేత— అందరిలాగే నేనూ— అనుకోకు.

కె. యు. ఎస్. ఆర్. తెనాలి.

జీవితం అంటే?

వర్తమానం. దాంట్లో తినడం, తిరగడం తిండిసంపాదించడం, చేతనైతే ఒకటీ అరా మంచి పని చేయడం— అన్నీ భాగాలే.

నవనాగరికత పేరుతో అధ్వాన్నంగా తయారవుతున్న యువతీ యువకులపై మీ అభిప్రాయం ఏమిటి?

క్షణక్షణానికి మారే ఫాషన్ని నాగరికత అంటారేమిటి?......అపోహలు. ఈనాటి సరదా రేపు వుండదు. వీటిని పట్టుకుని మీ లాంటి వాళ్ళుట్టే పతనమంతం అయిపోవడం చూస్తుంటే— పిచ్చిగా వుంటుంది నాకు.

ఎస్. ఎమ్. ఎస్. మద్రాసు.

స్త్రీ ఎవరిని ప్రేమించగలదంటారు? ఎంతకాలం?

తనని ప్రేమించిన వ్యక్తితోనే— సర్వం అర్పించుకుంటుంది స్త్రీ అంచేత!

పరకట్నం పై మీ అభిప్రాయం?

పెద్దలైన యువతీయువకులకది నిషిద్ధంగా తోస్తుందినాకు. పెళ్ళికి— చదువు అంటే వ్యక్తిని వస్తువుగా వెలకట్టడమేకదా?!

బి. టి. ఆర్. రాయగడ.

మన పత్రికలో భారతస్త్రీ తలవంచుకుని వుండడమే బాగుంటుంది.......

నిజం— మీ యిష్టాయిష్టాలతో నాకేం పని లేదు.! నేనేం అంత తప్పుచేశానని తలవంచాలి? ....ఆడదాన్నయి పుట్టినంత మాత్రాన— మీ ముందు తలొగ్గాలా?! మీరే ఆడదై (కర్మకాలి) పుట్టినుంటే— ఏంచేసేవారు?! పడివుండేవారా కదూ?



బి.ఎన్. రెడ్డి తో ఇంటర్వ్యూ

మనందరికీ, జనవరి యిరవై ఆరున తీపి వార్తను అందచేసిన భారత ప్రభుత్వాన్ని అభినందించాలి తెలుగు సినిమాల మహోత్కృష్ట్యాన్ని యావద్భారతానికి తెలియచేసిన ప్రతిభావంతుడు మన బి ఎన్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదు నిచ్చి సత్కరించింది కాస్త ఆలస్యంగా యిచ్చినా, అర్హత వున్న వ్యక్తికి, యోగ్యత వున్న బిరుదు నిచ్చినందుకు, ప్రభుత్వాన్ని మెచ్చుకోవాలి

బి ఎన్ రెడ్డి సృష్టించిన 'మల్లీశ్వరి' ని మరొక పది జన్మల తరువాత కూడా మరచిపోలేము బంగారు పాప' లాంటి సాంఘికాన్ని, 'రంగుల రాట్నం' లాంటి రమణీయ చిత్రాన్ని అందించినమహా మేధావి బి ఎన్ రెడ్డి

మారుతున్న మాయా చిత్ర జగత్తులో మేధస్సును, వయస్సును గౌరవించేవాళ్లు తక్కువ అవుతున్న రోజుల్లో, బి ఎన్ లాంటి గొప్పవాళ్లు చిత్రాలను చేపట్టకపోవడమే మంచిదేమో అని పిస్తుంది కదూ ! ఒక మంచి దర్శకుడ్ని, ఒక మంచి బిరుదు నిచ్చి గౌరవించిన గవర్నమెంటును అభినందిస్తూ, 'పద్మభూషణ్' తో జరిపిన భేటీని పొందుపరుస్తున్నాను

ప్ర 'పద్మభూషణ్' బిరుదాన్ని ప్రకటించినప్పుడు, మీకు ఎలాంటి అనుభూతి ఏర్పడింది ?

జ నా అభిప్రాయలో యిది బిరుదు కాదనుకొంటున్నాను చలన చిత్ర రంగంలో నేను చేసిన కృషికి, నా కళాభిరుచికి, నా చిత్రాలలోని ప్రత్యేకతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వొసగిన యోగ్యతాపత్రంగా భావిస్తున్నాను ఎందరో మహానుభావులు, ఎందరో ప్రతిభావంతులు వున్న మన దేశంలో ప్రభుత్వం నన్ను ప్రత్యేకంగా గుర్తించినప్పుడు, ఆనందించకుండా వుండగలనా ? కోట్ల ప్రజానీకంలో నాకు ఇలాంటి ప్రత్యేక గుర్తింపు వచ్చినందుకు నేను వుప్పొంగిపోయాను

ప్ర ఈ బిరుదు మీ బాధ్యతను పెంచిందా ?

జ ఈ బిరుదు రావడంతో బాధ్యతను పెంచుకునే మనస్తత్వం కాదు నాది నే నెప్పుడూ బాధ్యతను గుర్తించి, తదనుగుణంగా ప్రవర్తించే మనసు వున్నవాడిని

పలుకుబడి లేనిది !

ప్ర ఈ బిరుదు మీకు ఎప్పుడో రావలసి యుండ ?

జ ఎవరి పలుకుబడి, సిఫారసు లేకుండా నాకు లభించిన ంబా పద్మభూషణ్ నన్ను అదృష్టవంతుడ్ని చేసింది

విరమణకాదు

ప్ర మీరు చిత్ర నిర్మాణం మానుకొన్నారా ?

జ విరమించాలన్నది నా సంకల్పం కాదు నేటి చిత్ర పరిశ్రమ పరిస్థితిని పరికించినప్పుడు, నాలాంటివారికి అవకాశం తక్కువ అనిపిస్తుంది దాంతోబాటు నిర్మాతగా శ్రమపడే ఓపిక, బలం, వయసు నాకు లేదు

ప్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వుందంటారా ?

జ ఈ సమస్యకు భగవంతుడే సమాధానం చెప్పాలి కళామతల్లి ఎక్కువ ధరకు అమ్ముడు పోయే రోజులివి ఈ పరిశ్రమను నడిపేవారు, శాసించే, తీర్చిదిద్దే ఎక్కువమంది భాగ్యవంతులైన వ్యాపారస్తులు

ఆదరించేవాళ్లు !...

ప్ర కొత్త వాళ్లతోసినిమాలు తీస్తే ప్రజ లు చూడరా ?



జ ఎందుకు చూడరు వాళ్లకు కావలసినది మంచి కధలున్న చిత్రాలు పేరున్న తారలకు వున్న పలుకుబడి కొత్తవారికి వుండదు ఆదరించే ప్రజలపైన కొత్తవాళ్లను పరిచయం చేసేది ఆధారపడి యుంటుంది

ప్ర చిత్రాల విడుదల రద్దీ తగ్గాలంటే ఏం చెయ్యాలి ?

జ ఈ ప్రశ్నకు సమాధానం నేను ఎలా యివ్వగలను పంపిణీదారులను, పెట్టుబడిదారులను, సంవత్సరానికి ఎన్ని చిత్రాలలోనైనా నటించడానికి సాహసించే నటీనటులను ఈ ప్రశ్న అడగండి

జిల్లాకొక నాటకరంగం !

ప్ర మీ జీవితాశయం ఏమిటి ?

జ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మునిసిపాలిటీలోనూ, కనీసం ఒక జిల్లాలోనైనా ఒక నాటక మందిరం రావాలని కోరుతున్నాను ఆ నాటక ప్రదర్శనశాలలు అజ్ఞాతంగా వున్న కళాకారులను, రచయితలను, గాయకులను, ప్రజానీకానికి పరిచయం చేసి తెలుగువారి ప్రతిభ దిశ దిశలకు వ్యాప్తిచేయాలని

ప్ర కలర్ చిత్రాలవల్ల ప్రత్యేకమైన లాభాలున్నాయా ?

జ కలర్ చిత్రానికి, రాబడికీ సంబంధం లేదు ఎన్నో నలుపు — తెలుపు చిత్రాలు, కలర్ చిత్రాలకన్నా ఎక్కువ రాబడిని తెచ్చిపెట్టాయి

ప్ర ఎలాంటి చిత్రాలకు ప్రజాదరణ లభిస్తుంది ?

జ : ఇది తెలిస్తే మీరు చెప్పండి, నేనొక చిత్రాన్ని ప్రారంభిస్తాను.

ప్ర : మారుతున్న పరిశ్రమలో మీరు ఎంత వరకు ఈదగలరు ?

జ : వ్యాపారరీత్యా సంఖ్యలో పెరుగుతున్న చిత్రాలు పరిశ్రమలో వచ్చిన మార్పుగా నేను అంగీకరించలేను.

ప్ర : సాంఘికం, పౌరాణికం—రెండింటిలో దర్శకత్వం నెరపడానికి ఏది కష్టము ?

జ : విజ్ఞతగల దర్శకునికి రెండూ ఒక్కటే !

హీరోయిన్ వయసు యిరవైమూడు.

ఎవర్‌గ్రీన్ హీరోయిన్ అంటే నా దృష్టిలో జమున ఒక్కతే కనిపిస్తుంది. ఆమె యీ చిత్ర పరిశ్రమలో కాలూని యిరవై రెండు ఏండ్లు పూర్తయినాయి. అంటే ఆమె వయస్సు 23 అన్న మాట.

ఆంధ్ర ప్రేక్షకులు అభిమానించే జంటలలో అక్కినేని - జమున ఒకటి అంటే ఎవరైనా కాదంటారా? అట్టి జంట యిటీవల చిత్రాలలో కనిపించక పోవడానికి కారణమేమిటని ఆమెను అడిగాను.

"నటసామ్రాట్" నాగేశ్వరరావు గారంటే నాకు ఎంతో అభిమానం గౌరవం వున్నాయి. మాయిద్దరినీ పెట్టుకునే నిర్మాతలు రావడంలేదు. నాపైన



"కోరా కాగజ్" లో జయా బాధురి

ఆయనకు ఎంతో మంచి అభిప్రాయం వుంది మాకు ఎలాటి బేదాభిప్రాయాలు లేవు మాయిద్దరికీ సరిపడే పాత్రలుంటే, నిర్మాతలు పెట్టుకొంటారు

ఆ రోజుల్లో ఆయన, నేను కలిసి నటించిన చిత్రాలు ఇల్లరికం, ఇలవేలుపు, నిరుపేదలు, మిస్సమ్మ, గుండమ్మ కథ, కృష్ణమాయను ఒకసారి పర్యావలోకనం చేస్తే, ఇద్దరికీ ప్రాధాన్యత వున్నట్లు కనిపిస్తుంది ఇపుడొచ్చే చిత్రాలలో పెద్ద హీరోను పెట్టుకొన్నవాళ్ళు ఆయనమీద కథ నడిచే వాటినే ఎన్నుకొంటున్నారు అలాగే కథానాయిక వేషానికి ప్రాముఖ్యం వున్న చిత్రాలకు నాలాంటి వాళ్లను ఎన్నుకొంటున్నారు అందుకే నేను, నాగేశ్వరరావుగారు కలిసి నటించడం కుదరడం లేదు

ప్ర అక్కినేని, నందమూరి, శోభన్, కృష్ణ' కృష్ణంరాజులలోని ప్రత్యేకతలను చెప్పగలరా ?

జ పక్క ఆర్టిస్టు కూడా బాగా చెయ్యాలి అప్పుడే సన్నివేశం నిండుగా వుంటుంది అన్న భావం గొనియుండడం అక్కినేని ప్రత్యేకత

తనకు యితరుల విషయాలలో జోక్యం చేసుకునే మనస్తత్వం కాకపోవటం నందమూరిలోని ప్రత్యేకత

శోభన్‌తో పరిచయము తక్కువ నేనే మని చెప్పేది ?

ధైర్యానికి, కార్యసాధనకు ప్రతి రూపం కృష్ణ ఎవరూ చెయ్యలేని దానిని చేపట్టి, ఏదో సంచలనాన్ని సృష్టించడం ఆయనలోని ప్రత్యేకత

కనిపిస్తున్నాయి త్వరలో మంచి నటుడయ్యే సూచనలు ఆయనలో వున్నాయి

(నాకు కూడా నాగేశ్వరరావు గారి వలె పక్క ఆర్టిస్టు బాగా చేస్తున్నారా లేదా, లేకపోతే చెప్పి చేయిద్దాము అనే మనస్తత్వం వుంది అది కొందరికి బాధ కలిగించవచ్చు కానీ రిజల్టు బాగా వస్తుంది)

ప్ర మీ మనసుకు నచ్చిన పాత్రలనే మీరు పోషిస్తున్నారా ?

జ 90 శాతం అలాంటివే జరుగుతూంది కొన్నిసమయాల్లో కాలానుగుణంగా కొన్ని పాత్రలను (యిష్టం లేకపోయినా) పోషించవలసి వస్తుంది

మమత "చిత్రం విడుదల అయినప్పుడు, జమున జీన్స్ వెయ్యడమేమిటి అని అనేకులు విమర్శించారు (అంతకు ముందుకూడా జీన్స్‌తో అత్తను దిద్దిన కోడలు చిత్రం వచ్చింది అంతకన్నాముందు బంగారు సంకెళ్ళు వచ్చింది) ప్రజలకు నచ్చని దుస్తులను ధరించడమో, వాళ్ళకు యిష్టంలేని పాత్రలను పోషించడమో, ఇకపై జరగదు అని నా అభిమాన ప్రేక్షకులకు హామీ యిస్తున్నాను

ప్ర గ్లామర్‌కి, అందానికి గల వ్యత్యాసం ?

జ భగవంతుడు యిచ్చిన రూపలావణ్యాలను అందం అంటారు సహజంగాలేని వస్తువుకు రూపాలంకరణ చేసినప్పుడు వచ్చే అందాన్ని గ్లామరు అంటారు (ఈ రెండింటికీగల తారతమ్యాన్ని చెప్పాలంటే ఒక పుస్తకం వ్రాయవచ్చు)

ప్ర మన చిత్రాలకు బంగారుపతకం వస్తుందంటారా ?

జ అక్కినేని, ఆదుర్తి నిర్మించిన 'మూడుముళ్ళు' చిత్రానికి ఆ యోగ్యత లభించగలదని ఆశించాను ఆ కథలో సమాజానికి పనికివచ్చే మహత్తర సందేశం వుంది కానీ బంగారు పతకం యివ్వడానికి ప్రభుత్వానికి మనసొప్పింది కాదు

ప్ర అవార్డు కంటూ చిత్రాలు వున్నాయా?

జ రియలిజమ్ వున్న చిత్రాలను, నిత్య జీవితంలో జరిగే సంఘర్షణ, సంతోషాలకు ప్రాముఖ్యత వున్న చిత్రాలను, మన దేశ సంస్కృతిని ప్రచారంచేసే చిత్రాలను అవార్డు చిత్రాలుగా నేను పరిగణిస్తాను

"భారతి" చిత్రంలో కొత్త నటుడు రెడ్డి పాల్గొన్న దృశ్యం



(ఎవరైనా అలాంటి ధ్యేయంతో చిత్రం నిర్మిస్తే, నేను వుచితముగా నటిస్తాను)

ప్ర: మీ తెర జీవితంలో చెప్పుకో దగిన విశేషం ఏదైనా వుందా?

జ: వుంది. నేను నటిగా ప్రవేశించినది మొదలు నేటివరకు 'డల్' పీరియడ్ లేకపోవడం విశేషం కాదా? (రెండు సంవత్సరాలు నేనుగా నటించలేదు. చిరంజీవి వంశీ పుట్టినప్పుడు.)

ప్ర: మీ అబ్బాయికి సినిమా ప్రభావం అబ్బితే...

జ: జీవితానందంగా భావిస్తాను. కానీ వాడికి అన్నీ వాళ్ల నాన్నగారి గుణాలు, పోలికలు వచ్చాయి. ఎప్పుడు చూచినా పుస్తక పఠనం. ఎలాగయినా, వంశీని ఒక కళలో గొప్పవాడ్నిగా చెయ్యడానికి కృషి చేస్తాను.

ప్ర: ఆర్టిస్టులకు బిరుదులు, సన్మానాలు అవసరమా?

జ: తప్పకుండా కావాలి. అవి మా బాధ్యతను, కర్తవ్యాన్ని పెంచుతాయి.

ప్ర: ప్రజలు మిమ్మల్ని ఎలాంటి పాత్రలలో చూడడానికి యిష్టపడుతున్నారు?

జ: పండంటి కాపురం, కలెక్టర్ జానకి చిత్రాలలో ధరించిన పాత్రలంటే వాళ్లకు చాలా యిష్టం. సంసారాన్ని తీర్చిదిద్దే వుత్తమ గృహిణిగా చేస్తే వాళ్ళకు మరింత యిష్టం. అన్ని చిత్రాలలో అలాంటి పాత్రలే వస్తాయా? ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఎలాంటి పాత్రను చేపట్టను.

"ఎవర్ గ్రీన్ జమున"



"మనుషుల్లో దేవుడు"లో ఎన్. టి. రామారావు



సినిమా

ప్ర: ఇప్పుడు నటిస్తున్న చిత్రాలలో మీకు నచ్చిన పాత్ర...?

జ: ఇటీవల నా మనసుకు నూరు శాతం సంతృప్తి నిచ్చిన పాత్ర 'మేమూ మనుషులమే'లో కుప్పి. ఇప్పుడు వేస్తున్న వాటిలో యశోద భూమిక.

ప్ర: మీ జీవితాశయం ఏమిటి?

జ: మన తెలుగు చిత్రానికి బంగారు పతకం లభించడానికి ప్రయత్నించడమే. తప్పక లభిస్తుంది.

అయితే మీరే అలాంటి కథను ఎన్నుకొని, మీరే డైరెక్ట్ చెయ్యండి అని సలహా యిచ్చినప్పుడు ఆమె చేస్తానేమో అన్నట్టుగా ఎక్స్‌ప్రెషన్ యిచ్చింది.

నాగయ్య స్మారక నిధి

స్వర్గీయ నాగయ్యగారు యిహలోకాన్ని వదిలి వెళ్లినా, ఆయనపై పెంచుకొన్న ప్రేమ, భక్తి, అనురాగం, అభిమానం మనల్ని వదిలి వెళ్లలేదు ... వెళ్లలేదు.

మూడు దశాబ్దాల చిత్ర చరిత్రను సృష్టించిన మహానటుడు. "పోతన, త్యాగయ్య, రామదాసు, యోగివేమన" పాత్రలకు జీవంపోసిన తపస్వి. ఎంతటి మహానటుడో, అంతటి ఉదారస్వభావుడు. ఆర్జించినదంతా ఆర్తులకు, అనాథలకు, ఆప్తులకు పంచి పెట్టిన మహాత్యాగి. కర్మయోగిగా జీవితాన్ని సాగించిన ధన్యజీవి.

అట్టి మహామనిషికి ఆయనయెత్తు శిలా విగ్రహాన్ని, త్యాగరాయ నగరులో ప్రతిష్ఠించడానికి పరిశ్రమ పెద్దలు పూనుకొన్నారు.

'నాగయ్య స్మారక నిధి'కి శివాజీగణేశన్ అధ్యక్షుడు. కార్యదర్శిగా ఇంటూరి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా గుమ్మడి వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా బి. ఎన్. రెడ్డి, ఏ. ఎల్. శ్రీనివాసన్, నాగిరెడ్డి, పి. పుల్లయ్య, అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, జగ్గయ్య, అంజలీదేవి, కృష్ణ, సుందరరాజన్, వి. కె. రామస్వామి మరియు డి. వి. ఎస్. రాజులు వున్నారు. విరాళం యిచ్చేవాళ్ళు నెం. 1, లక్ష్మినరశింహన్ వీధి, మద్రాసు—17 కి పంపాలి.

కోడెనాగు

'మల్లెమాల' సుందరరామిరెడ్డి పంచరంగులలో నిర్మించిన 'కోడెనాగు' చిత్రాన్ని సుభాషిణీ థియేటర్లో చూడడం జరిగింది. ఈ చిత్రానికి అయిదుగురు హీరోలు వున్నట్టు నాకు అనిపించింది.

చిత్రాన్ని సర్వాంగసుందరంగా నిర్మించిన ఎం. ఎస్. రెడ్డిని మొదటి హీరోగా పేర్కొనాలి. టేస్టు వున్న నిర్మాత అని ప్రతి ఫ్రేములో నిరూపించారు. ఖర్చుకు వెనకాడక, వేల్యూబుల్ పిక్చర్‌గా తయారుచేశారు.

చిత్రం ఆద్యంతం వేగంగా సాగడానికి కృషి చేసిన దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావును మరొక హీరోగా పరిగణించాలి. చిత్రంలో సంగీతంపట్ల పెండ్యాల తీసుకొన్న శ్రద్ధ ప్రతి పాటలో కని

పిస్తుంది. ముఖ్యంగా నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ఎంతో సహాయపడింది అని చెప్పాలి. సంగీత సారథిని మూడవ హీరోగా పేర్కొనక తప్పదు.

చిత్రంలో ఛాయాగ్రహణం అద్భుతంగా వుందంటే తక్కువ వ్రాసినట్టు అవుతుంది. నాలగవ నాయకుడు కె. ఎస్. ప్రసాద్ అన్నమాట. అయిదవ హీరో ఎవరయ్యా అంటే ఆచార్య ఆత్రేయగారే. ఆయన మహాకవి మాత్రమే గాక మహానటుడు అని ఋజువుచేశారు. ఇన్ని వ్రాశారే, శోభన్ సంగతేమిటని మీరడగొచ్చు.

కొత్త మలుపు

''కోడెనాగు'' చిత్రం శోభన్ నటనపైన ఆధారపడి యుండడంవల్ల, ఆ పాత్రపట్ల ఆయన తీసుకున్న కృషి, ఆసక్తి ప్రతి సన్నివేశంలో కనిపిస్తుంది. అతడి నటజీవితంలో కొత్త మలుపును తెచ్చే చిత్రం యిది. ఆవేశం ఆవహించిన నాగరాజుగా ఎంత రౌద్రంగా నటించాడో, అబద్ధం ఆడని కోడెనాగుగా ఎంతో హుందాగా నటించాడు. ఆయనకు ఆత్రేయ, చంద్రకళ, లక్ష్మి, రాజబాబు మంచి సపోర్టు నివ్వడం జరిగింది. విజయా డిస్ట్రిబ్యూషన్‌కి విజయాన్ని చేకూర్చే చిత్రంగా దీనిని పేర్కొనవచ్చు.

రామయతండ్రి

కవుముదీ పిక్చర్స్ తలపెట్టిన మరొక మహత్తరమైన, కరుణరస ప్రధానమైన చిత్రం ''రామయతండ్రి'' త్వరలో ప్రారంభమవుతుంది. ఈ కథను ఏ నాయకుడు విన్నా, ఎగిరి గంతువెయ్యక మానడు. అంత వుదాత్తమైన పాత్రగా నాయకుని సృష్టించారు, రెడ్డిగారు.

రవిశంకర్‌లో కొత్త హీరో !

రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించబోయే ''బలిపీఠం'' చిత్రంలో కొత్త హీరో ప్రవేశించాడు. ఆయన ప్రేక్షకులకు పాతవాడు. ఈ సంస్థకు కొత్తవాడు. ఆయనే శోభన్‌బాబు. ఈ సంస్థకు సునీల్ చవుదరి అధినేత.

నెరవేరిన కోరిక !

శోభన్‌బాబుతో చిత్రం నిర్మించాలన్న కోరిక ఎప్పట్నుంచో వుందట, సునీల్ చవుదరికి. 'మేనకోడలు' చిత్రానికి ఆయన్ను అడిగారట. కాల్‌షీట్లు కుదరక శోభన్ చెయ్యలేకపోయారట. ఈ చిత్రానికి ఆయన అంగీకరించారు. ఇందులో శారద నాయికగా నటిస్తున్నది. శోభన్—శారదలు జంటగా నటించిన చిత్రాలకు మినిమమ్ గ్యారంటీకి యిబ్బంది వుండదు. ఈ చిత్రానికి దాసరి మాటలను, చిత్రానుకరణను సమకూర్చ, నారాయణరావు దర్శకత్వాన్ని చేపట్టారు.

హీరోకి నచ్చిన నవల !

ప్రసిద్ధ నవలా రచయిత్రి ముప్పాళ రంగ



''లక్ష్మీ చిత్ర''వారి చిత్రంలో వాణిశ్రీ

నాయకమ్మ విరచితమైన 'బలిపీఠం' నవలను హీరో శోభన్‌బాబు అయిదు వందలసార్లు చదివారట. ఎప్పుడో తెలుసా ? ఆయన కళాశాలలో వున్నప్పుడు.

దేవదాసు ప్రత్యేకత !

సంచలన నిర్మాత డి. ఎల్. నారాయణ ఆంధ్ర ప్రేక్షకులకు అందించిన ఆణిముత్యము ''దేవదాసు''. అప్పుడే కాదు... యిప్పుడే కాదు... ఎప్పుడయినా దేవదాసు ఒక కల్పవృక్షం అంటే తప్పులేదనుకొంటాను. యావద్భారతం మరచిపోలేని, మరపురాని మహత్తర చిత్రం దేవదాసు. ఉత్తర భారతంలో నాగేశ్వరరావు కన్నా దేవదాసునే ఎక్కువ మందికి తెలుసు.

దేవదాసు పాత్రను దిలీప్‌కుమార్ లాంటి మహానటుడు పోషించారు. ఆయన నాగేశ్వరరావులా చెయ్యలేకపోయారు. దక్షిణ భారత మేటి నటుడు శివాజీ దేవదాసును తను చెయ్యలేను అన్నారు.

నటసామ్రాట్ అద్భుతంగా నటించిన చిత్రాల లిస్టును తీసుకుంటే, ఆ లిస్టులో మొదటిదిగా కనిపించేది దేవదాసు అంటే ఎవ్వరికీ అభ్యంతరం లేదనుకొంటా, దేవదాసే నాగేశ్వరరావు; నాగేశ్వరరావే దేవదాసు అంటారు మన ప్రేక్షకులు. దేవదాసు పాత్రను బ్రదర్ నాగేశ్వరరావు కోసమే వ్రాశారా అని ఒకానొక సందర్భంలో నటరత్న ప్రశంసించారు.

ఆయనతో తీస్తారా ?

ఒక ప్రముఖ నిర్మాతకు 'దేవదాసు'ను మళ్ళీ నాగేశ్వరరావు చేత వేయించాలన్న కోరిక పుట్టింది. వ్యాపార దృష్ట్యా దేవదాసు చిత్రాన్ని సృష్టించడం ఆయన అభిమతం కాదు. కథనంలో కూడా కొత్తదనం చూపించే విధంగా దేవదాసును రూపొందించారట. రైలు దిగి బండిలో దేవదాసు పార్వతిని వెతుక్కుంటూ వెళ్ళిన దగ్గర్నుండి కథ ప్రారంభమవుతుందట.

శాంతినికేతన్

ప్రముఖ నవలా రచయిత్రి ఆరికెపూడి కౌసల్యాదేవి వ్రాసిన 'శాంతినికేతన్' నవలను, రంగుల చిత్రంగా రామానాయుడు రూపొందిస్తారు. ఆ చిత్రంలో కథానాయకుడి పాత్రను తను పోషిస్తున్నట్టు శోభన్‌బాబు చెప్పారు.


ఊర్వశి

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజెస్ తలపెట్టిన



''ఇంటింటి కథ''లో రమాప్రభ, సత్యనారాయణ

రెండవ చిత్రం యిది. పేరును బట్టి, యిది పౌరాణికం అని కొందరు అనుకోవచ్చు. కానీ యిదొక అపూర్వమైన సాంఘికం. ఊర్వశి



''మాధవీ కంబైన్స్'' వారి నెం.3 లో నాగేశ్వరరావు

అనగానే, అందమైన అమ్మాయి కథ అని కొందరు భావించవచ్చు.కానీ యిది ఒక నల్లరంగు అమ్మాయి జీవిత కథ.

తెలుపు — నలుపుల భావ సంఘర్షణ సారమే 'ఊర్వశి' చిత్రకథ. ఇంతవరకు తెలుగు చిత్రంలో కనపడని గ్లామరు లేని పాత్రగా ఊర్వశి పాత్ర సృష్టించబడింది.

కవల పాత్రలు !

రంగు మార్పుగొన్న కవలలుగా ఊర్వశి ద్విపాత్రాభినయం చేస్తున్న చిత్రమే ''ఊర్వశి''. రెండు పాత్రలకు వున్న వైవిధ్యం నింగికి, నేలకు వున్నంత అని చెప్పొచ్చు. తెల్ల అమ్మాయికి, హిందీ అబ్బాయి సంజీవ్‌కుమార్ జతగాడు. నల్లమ్మాయికి గిరిబాబు నాధుడు. ఈ చిత్రంలో సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు ముఖ్య పాత్రధారులు. దర్శకత్వాన్ని బాపయ్య, రచనను సత్యానంద్, సంగీతాన్ని చక్రవర్తి, కూర్పును అంకిరెడ్డి, కళను కుదరవల్లి నిర్వహిస్తారీ చిత్రానికి.

బెర్లిన్‌లో శారద !

బెర్లిన్‌లో జరగనున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనే అవకాశం అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైసెస్‌వారి ''శారద'' చిత్రానికి లభించింది. ఇలాంటి అదృష్టం తెలుగు చిత్రాలలో శారదకు మాత్రమే దక్కింది.

తులాభారం సమాప్తం !

శ్రీ రమణ చిత్రవారి ''తులాభారం'' షూటింగు పూర్తయింది. ఈ చిత్రంలో భార్యాభర్తలు ప్రేమ జంటగా నటించడం ఒక విశేషం. కోర్టు దృశ్యాలు ప్రత్యేక ప్రశంసలకు పాత్రమయ్యే విధంగా వచ్చాయట. పబ్లిక్ ప్రాసిక్యూటరుగా చలం వాదించిన ఘట్టాలు, కోర్టులో శారద యిచ్చిన రియాక్షన్సు జనాన్ని ఆకర్షించే విధంగా వున్నాయట. ఈ చిత్రంలో సత్యం సంగీతం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారట. ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, అంకిరెడ్డి కూర్పును, మధు ఛాయను, నాగాంజ

సినిమా

నేయులు దర్శకత్వాన్ని నిర్వహించారు ప్రధాన పాత్రలను చలం, శారద, పద్మనాభం, రమాప్రభ, కాంతారావు, సాక్షి రంగారావు, మమత పోషించారు.

డూ... డూ... బసవన్న !

ఇలాంటి పేరును ఎవరు పెట్టగలరో పాఠకులకు తెలియనిదికాదు. ''సంబరాల రాంబాబు, బుల్లెమ్మ—బుల్లోడు, దేవుడమ్మ'' పేర్లను ఎవరయితే పెట్టారో, ఆయన 'డూ...డూ... బసవన్న' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, సత్యం సంగీతాన్ని, మధు ఛాయను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తారు.

ఆ మధ్య తెనాలిలో జరిగిన సంగీత, నృత్య కళాశాల దశమ వార్షిక ఉత్సవాలలో చక్కని నృత్యములు చేసిందని ప్రశంసలందిన చి. కోవల్లె పద్మ. 11 సం.లు.



మంత్రి అయిన బంట్రోతు

''బంట్రోతు భార్య'' చిత్రంలో మొదటి పేరును గొన్న పాత్రను చలం పోషించారు. బంట్రోతు ప్రక్కనున్న వేషాన్ని విజయనిర్మల ధరించింది. కలెక్టరుగా కృష్ణంరాజు, అతగాడి అర్ధాంగిగా శ్రీవిద్య నటించారు. అల్లు రామలింగయ్య ఒక వినూత్నమైన భూమికను నిర్వహించారు. పద్మనాభం, రమాప్రభ, రావు గోపాలరావు, సాక్షి రంగారావు, కాకరాల సహాయ పాత్రలను పోషించారు. బంట్రోతుగా వున్న చలం కొంత కాలానికి మంత్రి హోదాను అందుకొంటాడు. అదెలా జరిగిందో తెలియాలంటే 'బంట్రోతు భార్య' చిత్రం చూడవలసిందే. ఈ చిత్రానికి దాసరి దర్శకుడు. నారాయణరావు నాజూకయిన మాటలను రాసిన యీ కామెడీ చిత్రాన్ని దాసరి సత్యనారాయణమూర్తి, అల్లు అరవింద నిర్మించారు.

ఇంతవరకు దాసరి దర్శకత్వం వహించిన చిత్రాలలో ఏడిపించిన ఘట్టాలు ఎక్కువగా వున్నాయి. 'బంట్రోతు భార్య'లో ఆద్యంతం నవ్వించే ఘట్టాలు ఎక్కువగా వుండడం ప్రత్యేకత కాదా ?

హీరోల చిత్రంలో హీరో !

ఇద్దరు కథానాయకులు చిత్ర నిర్మాణానికి పూనుకొన్నారు. ఒకరే యిద్దరికీ హీరోగా నటిస్తానని మాట యిచ్చారట. 'కళా వాచస్పతి' జగ్గయ్య తీయనున్న చిత్రంలో, కాంతారావు నిర్మించనున్న చిత్రంలో హీరోగా నటించడానికి కృష్ణ తన అంగీకారాన్ని తెలిపారట.

సమతలో శోభన్ !

'ఇదాలోకం' చిత్రాన్ని అందించిన సమత చిత్ర ఈసారి ఒక రంగుల చిత్రాన్ని తలపెట్టారు. ఈ చిత్రంలో శోభన్‌బాబు కథానాయకుడు. కథను నిర్మాత ఛటర్జీ వ్రాశారు.

విదేశాలలో శోభన్ చిత్రం

ఫల్గుణా కంబైన్స్ నిర్మించబోయే కొత్త చిత్రంలో శోభన్‌బాబు నటించడానికి అంగీకరించారు. వైవిధ్యమున్న ద్విపాత్రాభినయం ఈ చిత్రంలోని ప్రత్యేకత. మరొక ప్రత్యేకత ఏమిటంటే యీ చిత్రంలో కొంతభాగం విదేశాలలో చిత్రీకరించడం. ఈ చిత్రాన్ని పి. ఏకామ్రేశ్వరరావు నిర్మిస్తున్నారు.

ఆగ్రా అవుట్‌డోర్ !

సురేష్ మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''చక్రవాకం'' చిత్రంలో నాయికా నాయకుల డ్రీమ్ సాంగ్ ఒకటువున్నది. ఈ పాటను ఆగ్రాలో చిత్రీకరించడానికి నిర్ణయించారు, నిర్మాత నాయుడు. తెలుగు చిత్రాలలో యింతవరకు తాజమహల్‌ను ఎవరూ ఉపయోగించలేదేమో అనిపిస్తుంది.

'చక్రవాకం' చిత్రానికి ఆత్రేయ, బొర్కోట్ల, కృష్ణారావు, మార్తాండ్, మహదేవన్ లాంటి సాంకేతిక ప్రవీణులు, శోభన్, వాణిశ్రీ, చంద్రకళ, రంగారావు, అంజలీదేవి, నాగభూషణం, అల్లురామలింగయ్య, కృష్ణకుమారి లాంటి మేటి నటీనటులు వుండ, ప్రేక్షకులు ఎంతయినా ఆశించవచ్చు, యీ చిత్రంపైన

అమాయక శిఖామణి !

నాగభూషణం ఒక కొత్తతరహా పాత్రను 'ఆడపిల్లల తండ్రి' చిత్రంలో పోషిస్తున్నారు నలుగురమ్మాయిలను కన్నతండ్రిగా, డబ్బు, హోదా లేని సాధారణ వ్యక్తిగా, అందరినీ నమ్మి మోసపోయిన మంచిమనిషిగా నాగభూషణం నావల్టీ వేషాన్ని విశిష్టంగా వేస్తున్నట్టు తెలుస్తోంది ఈ పాత్రను కధకుడు వాసు నాగభూషణం చేత వేయించడమే ప్రత్యేకత

ఆయన యజమానిగా అల్లురామలింగయ్య వెరైటీ వేషాన్ని వేసట్టారు అమాయకుడైన నాగభూషణాన్ని బెదిరించి, దబాయించి డబ్బు దండుతూ నానాశోభలకు గురిచేస్తూ కాలక్షేపంచేసే వ్యక్తిగా వింతగా నటిస్తున్నారని తెలుస్తోంది ఈ కొత్త కాంబినేషన్‌కి అంకురార్పణ చేసిన ఘనత, దర్శకుడు వాసుకు దక్కింది

అసమర్ధుడు, అమాయకుడు అని అందరిచే జమకట్టబడిన నాగభూషణం, దుర్మార్గుల ఆట కట్టించే మహాయోధుడిగా మారి, అన్యాయాన్ని అరికట్టుతాడు అతని వింత చర్యలకు అందరూ ఆశ్చర్యపోతారు నాగభూషణంలో అంత మార్పు ఎలా వచ్చిందో తెలుసుకోవాలంటే 'ఆడపిల్లతండ్రి' చిత్రం చూడవలసిందే

ఆడపిల్లలుగా భారతి, జయసుధ, పద్మప్రియ, బేబీ శశికళ నటిస్తున్నారు భారతిని ప్రేమించిన వ్యక్తిగా కృష్ణంరాజు, జయసుధకు జతగాడుగా రాజబాబు, పద్మప్రియ ప్రియుడిగా చంద్రమోహన్ నటిస్తున్నారు ఈ చిత్రానికి భమిడిపాటి మాటలను, ప్రత్యగాత్మ ట్రీట్‌మెంటును వ్రాశారు సంగీతాన్ని చలపతిరావు, ఛాయను వి ఎస్ ఆర్ కృష్ణారావు, కళను తోట నిర్వహిస్తున్నారు

ప్రత్యగాత్మ జీవితాశయం !

దర్శకుడు ప్రత్యగాత్మ వుత్తమ కధకుడు, వుత్తమోత్తమ సంభాషణలు సమకూర్చ సమర్ధుడు ఆయన ఒక మహత్తరమైన కావ్యాన్ని వ్రాస్తున్నారు గద్యరూపంలో రచింపబడుతున్న యీ కావ్యము ప్రకృతికాంతకు సంబంధించినది

ప్రకృతి కాంత ఎవరు ?

శకుంతలను ప్రకృతి కాంతగా సృష్టిస్తున్నారు ప్రత్యగాత్మ శకుంతల జీవిత గాధను రంగులలో నిర్మించాలన్న ఆశ చాలాకాలంగా ప్రత్యగాత్మకు వుంది విశాల ప్రపంచం ప్రశంసించే విధంగా ఈ చిత్రాన్ని ఆయన రూపొందించడానికి దీక్షబూనారు "ఈ చిత్రం అనుకున్నవిధంగా నిర్మించడానికి సంవత్సరమైనా కావాలి. ఈ చిత్రం పూర్తయ్యేవరకు మరొకదానికి దర్శకత్వం వహించడం అసాధ్యం. అందుకే సమయంకోసం వేచియున్నాను. శకుంతలను 'న భూతో న భవిష్యతి'గా తీస్తాను. ఇది నా జీవితాశయం" అన్నారు ప్రత్యగాత్మ.



"మమతల్లో దేవుడు" లో ఒక దృశ్యం

మూడు ముళ్లు !

'చిల్లరకొట్టు చిట్టెమ్మ' నాటకాన్ని రచించిన దాసం గోపాలకృష్ణకు ఏనాడో మంచిదశ రావలసింది కానీ, ఆదేమి విడ్డూరమో, త్వరగా రాదయ్యె ఆయన ఎన్నోసార్లు తన విధివిగూర్చి వగచిన విషయం నాకు తెలుసు ఇప్పుడిప్పుడే ఆయనకు గిరాకీ తగులుతూ వుంది

కిరణ్ ప్రొడక్షన్స్‌కి దాసం తన కథను వినిపించారు కధపేరు "మూడుముళ్లు" కథ నిర్మాతలు క్రిష్టఫర్, హనుమంతరావులకు, దర్శకుడు పి సి రెడ్డికి నచ్చింది మాటలను గోపాలకృష్ణనే వ్రాయమన్నారు, కిరణ్‌కి అధ్వర్యం వహిస్తున్న పి వి రమణయ్య కృష్ణ నాయకుడు

"గాలిపటాలు"లో రాజబాల, శ్రీవిద్య



నటరత్న ఎన్ టి.ఆర్.

ఒప్పుకున్న పౌరాణికం

పౌరాణిక పాత్రలకు యావద్భారతం అంతా గాలించినా, మన నటరత్న తప్ప మరొకరు కనిపించరు ఆయన ఎన్నిసార్లు దేవుడి వేషం వేసినా, ఎప్పటికప్పుడు పవిత్రంగా కనిపించి, ప్రజల హృదయాలను దోచుకుంటారు

'నటరత్న' శ్రీ రా ము డి గా నటించడానికి (శ్రీరామాంజనేయ యుద్ధం చిత్రంలో) అంగీకరించారట ఈ వర్ణ చిత్రానికి బాపు దర్శకత్వం చేపట్టారట ఈ చిత్రాన్ని సత్యాన్ని పేరులో యిముడ్చుకొన్న మూర్తి + పేరులో నారాయణ శబ్దం వున్న వ్యక్తి నిర్మిస్తున్నారు

—శ్రీనివాస్





ఎంత చేదువార్త! హాయిగా విలాసయాత్ర పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన రాధాకృష్ణకి ఎంత చెడ్డ వార్త అందింది! ఇంక అతను దిగులుపడ్డాడు.

ఉద్యోగం పోయింది జూనియర్ ఇంజనీర్లు కొందర్ని రిట్రెంచి చేస్తున్నారు. ఆ జాబితాలో అతని పేరుంది. ఎంతోమందిలో అతనొకడు అని రాధాకృష్ణ సరిపెట్టుకున్నా శారద బాధ పడింది.

కొత్త కోడలు వచ్చిన వేళా విశేషం కొడుకు ఉద్యోగం వూడిందని అత్తగారూ వాళ్ళూ అనుకుంటారు ఒక వైపు భర్తకి ఉద్యోగం పోయిందన్న బాధ, మరోవైపు ఇలా అందరూ అనుకుంటారన్న దిగులు శారదకి!

ఆమె మాటలు విన్న రాధాకృష్ణ నవ్వేశాడు.

"పిచ్చి పిచ్చిగా ఆలోచించకు శారదా! ఎవరి అదృష్టం వాళ్ళదే ఇంకొకరి మీద ఆధారపడి వుంటుందనుకోవడం కేవలం అవివేకం. సరే! సరే! ఇంకేముంది ఇక్కడ? పద మన ఊరికి పోదాం. సామాను సర్దేయి చూడు అలా బాధపడితే ఏం లాభం? ఇది జీవితం. సర్దుకోవాలి. కైలాస కోనలో నే చెప్పలేదూ?" అంటూ శారదని ఓదార్చాడు రాధాకృష్ణ

కైలాస కోన. ఎంత బావుందా జలపాతం! పైనుంచి ఉరుకుతూ నీటిధారలు!. ఎక్కడ చూసినా రాళ్ళు చుట్టూ చిన్న, పెద్ద కొండలు ఎత్తయిన కొండల మధ్యనుంచి నీళ్ళు పారుతూ, తుళ్ళుతూ కిందకి దూకుతున్నాయి! ఎక్కడో మొదలయి రాళ్ళ మధ్యనుంచి తప్పించుకుంటూ పాయలు పాయలుగా విడిన ధార, కొండ అంచునించి కిందకు జారిపడుతోంది సెలయేటి గలగల సన్నగా వుంది! మనసుకు హాయిగా వుంది! జలపాతాన్ని, క్రింది ఏరునూ తన్మయంగా చూస్తూ ఆనందం అనుభవిస్తున్నారు కొత్త దంపతులు శారద, రాధాకృష్ణ

వాతావరణం ఆహ్లాదంగా వుంది శారద చుట్టూ కలయ చూసింది తమ తోటి ప్రయాణీకులందరు చెల్లాచెదురుగా అటు ఇటు తిరుగుతున్నారు

"ఇక్కడే ఎంతసేపు?" అంటూ అటువేపు ఏదో ఆశ్రమం వుంటే చూడ్డానికి వెళ్ళారు నీటిధార దగ్గర వీళ్ళని వదిలేసి

కొంతసేపు నిశ్శబ్దం తన ఆలోచనల్లోంచి తేరుకుని శారదతో అన్నాడు రాధాకృష్ణ

"చూశావా? శారదా! ఈ నీటి ప్రవాహం జీవితం ఆ రాళ్ళు కష్టాలు రాళ్ళమీంచి తప్పించుకుంటూ ఈ నీటి ప్రవాహం ముందుకు పోతున్నట్లే మనంకూడా రాళ్ళలాంటి కష్టాల్ని తప్పించుకుంటూ ముందుకు, మున్ముందుకు సాగిపోవాలన్నమాట!"

"బావుందండీ మీ ఉపమానం" నవ్వింది శారద.

"నిజం శారదా!" అన్నాడు లేస్తూ

అదంతా గుర్తొచ్చింది శారదకి నిజమా! కష్టాలు రాళ్ళల్లాంటివి అయితే మొదలయ్యాయి కష్టాలు తమ జీవితంలో

2

అమలాపురంలో వీరభద్రయ్య పేరు చెప్తే తెలీని వారుండరు ఒకప్పుడు చాలా స్థితిమంతుడు ఇరవైయెకరాల పొలం పాలెపు లంకలో అమలాపురంలోనే రెండుమేడ లుండేవి బాగా వున్నవాళ్ళల్లో

అతనొకడు. ఎంత వున్నవాడయినా అయిదుగురు పిల్లల్ని పెంచి పెద్దచేసేటప్పటికి అతని పని అయిపోయింది పెద్దకొడుకు రంగనాథం చదువురాక వ్యవసాయంలో తండ్రికి ఆసరాగా వుండిపోయాడు రెండోవాడు భాస్కరం, బ్యాంక్ ఏజంటు మూడోవాడు సూర్యం బడిపంతులు నాలుగో సంతానం దుర్గ ఆమెకి ఘనంగా పెళ్ళిచేసి అత్తవారింటికి పంపేశారు ఆఖరివాడు రాధాకృష్ణ

ఇతనికి చదువు బాగా వంటబడుతోందని ఇంజనీరింగ్ చెప్పించారు మొత్తానికి పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు అన్నిటికి పదెకరాలు హారతి కర్పూరంలా హరించుకుపోయాయి

ఉమ్మడి కుటుంబం ఎలాగోలాగ సంసారం ఒడ్డున పడిందనుకున్నాడు వీరభద్రయ్య, రాధాకృష్ణకి ఉద్యోగం దొరికిందనగానే, మరో రెండు నెలలకే పెళ్ళికూడా చేసేసి నాగార్జున సాగర్‌కి పంపేశాడు కొత్త దంపతుల్ని.



'సిమెంటు ఫ్యాక్టరీ ఒకటి కడ్తానన్నావే, మరి ఉన్నట్టుండి ఇప్పుడా ప్రయత్నం మానేశావేం?"
"కట్టడాన్కి సిమెంటు దొరకలేదోయ్—"

కానీ ఇప్పుడీ ఉత్తరం.

వీధిలో అరుగుమీద పడక్కుర్చీలో కూర్చుని అప్పుడే వచ్చిన ఆ ఉత్తరాన్ని చదువుతున్నాడాయన

అసలే ఇంటి పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నప్పుడు ఇప్పుడీ ఇద్దరు మనుషులు!—ఆయనకి భారంగానే అనిపించింది అయినా కన్నకడుపు తప్పుతుందా? "ఉన్నదాంట్లోనే కలో గంజో" భారంగా నిట్టూర్చాడు

"ఎక్కడినుంచండీ? ఉత్తరం" అంది సీతమ్మ పమిటచెంగుతో చేతులు తుడుచుకుంటూ వీధరుగు మీదకు వచ్చి

"మన చిన్నవాడు రాశాడే"

"ఏమని రాశాడేమిటి?" సంబరపడుతూ అడిగిందామె!

"అంత ఆనందపడే విషయం కాదులే అబ్బాయిని ఉద్యోగంలోంచి తీసేశారుట"

"అయ్యో రామా! అదేమిటి?"

"అవునే ఇంజనీర్లు ఎక్కువమంది అయిపోయారు ఉద్యోగాలు తక్కువయాయి ఏం చేస్తారు మరి?"

"వాడెంత బాధ పడుతున్నాడో! వచ్చెయ్యమని రాసెయ్యండి అయినా కోడలు వచ్చిన వేళావిశేషం"

ఆవిడ మాట పూర్తి చెయ్యకుండానే అందుకున్నాడు వీరభద్రయ్య.

"ఇప్పుడయితే అన్నావుకానీ మరోసారి ఆ మాట నీ నోటంట రానీయకు కోడలే కాకుండా వాడు కూడా బాధపడతాడు. ఇంట్లో అందరికీ చులకనవుతుంది నీ నోరు కాస్త కట్టేసుకోవే సీతమ్మా" అన్నాడాయన లేచి లోపలికెడుతూ

నొరిక్కురుచుకుందావిడ నిజమే అయినా కోడలు మాత్రం పరాయిదా, తన కొడుకు భార్యే కదా!

3

వచ్చిన వారం రోజులకే తన ఇంట్లో తన విలువ, శారద విలువ ఎంతో తెలుసుకున్నాడు రాధాకృష్ణ

మగవాడికి ఉద్యోగం వుంటేనే ఎక్కడేనా విలువ అన్న మాట తెలుసుకున్నా చేయగలిగిందేమీ కనిపించలేదు రాధాకృష్ణకి

చాలా ఉద్యోగాలకు ప్రయత్నాలు చేస్తున్నాడు ఊర్లోనే, ఏదైనా, ఎంత చిన్న ఉద్యోగంలోనైనా చేరెయ్యాలనుకున్నాడు! కాని

ఒక నెల గడిచేసరికి పరిస్థితులు మరీ బాగులేవనిపించా యాతనికి తనయితే మగవాడు వీధిలోకి పోతుంటాడు కానీ శారద ఎంతో అవమానాల్ని దిగమింగుకుంటున్నట్లు అర్థం చేసుకున్నాడతను చేతవున్న కాస్త డబ్బు అయిపోతోంది, రోజులు గడుస్తున్నకొద్దీ పూర్తిగా తండ్రిమీదే ఆధారం

మరోనెల పుట్టిన మొదటిరోజు వీరభద్రయ్య రాధాకృష్ణను పిలిచి ఖర్చులకి వుంచమని వంద రూపాయలు చేతిలో పెట్టాడు రాధాకృష్ణకి మనసు ఆర్ద్రమయింది కన్నతండ్రి కాబట్టి అడగకుండానే అవసరం తెలుసుకున్నాడు తండ్రిమీద ఎంతో అభిమానం, ప్రేమ, భక్తి పొంగుకొచ్చింది ఇంత మంచి తండ్రి!

"నాన్నా" అన్నాడంతే నోట మాటరాక

"పిచ్చివాడా! బెంగ పెట్టుకోకు వెధవ ఉద్యోగం అదే దొరుకుతుంది అమ్మాయిక్కూడా నచ్చచెప్పు" అని భుజం తట్టి పంపేశాడు

ఆ డబ్బు తీసుకుని వెంటనే తన గదిలోకి వచ్చేశాడు రాధాకృష్ణ అదృష్టవశాత్తూ అది చాలా పెద్ద ఇల్లు అందరికి తలో గదీ వుంది

గదిలోకి రాగానే శారదని పిలిచి యాభై రూపాయ లిచ్చాడు

"నాకెందుకు? మీరే వుంచుకోండి" అంది శారద

"అర్థాంగివికదా! ఫిఫ్టీ ఫిఫ్టీ" అన్నాడు నవ్వుతూ

వింతగా చూసింది శారద

"ఏమిటలా చూస్తావు? ఇంకా వీడు ఎలా నవ్వగలుగుతున్నాడనా?"

"ఛ ఎందుకలా కించపరచుకుంటారు మంచిరోజులు తప్పకుండా వస్తాయి" అంది అనునయంగా

నిట్టూరుస్తూ "ఎందుకో ఆ ఆశ నాలో లేదు శారదా!" అన్నాడు రాధాకృష్ణ.

"అదేమిటామాటలు?" మందలింపుగా అంది శారద.

"అవును. నాకెందుకో అలా అనిపిస్తోంది. చూడు. నేనేమైనా ఫర్వాలేదు ఇంట్లో నువ్వెలా వుంటున్నావు? నాకామాత్రం తెలీదూ?"

"ఎలాగేమిటీ? ఇంట్లోవాళ్లేం పరాయివాళ్లా? అత్తగారు, తోటికోడళ్లు, దొడ్డమ్మగారు. అంతే కదా! పెద్దవాళ్లొక మాటంటే దానికంత బాధ పడాలా?"

"ఒకమాటా? అసలు నువ్వు అడుగుపెట్టిన వేళావిశేషం ఉద్యోగం వూడిందని రోజుకోసారైనా అనకుండా వున్నారా వీళ్లు? అన్ని మాటలు వాళ్లంటుంటే అమ్మ విని వూరుకుంటుందే అని నా బాధ"

"ఛ ఛ ఏమిటిది? అత్తగారుమాత్రం, పాపం ఏం సమాధానం చెప్తారు అయినా ఒకళ్లనని ఏం ప్రయోజనం? మనరోజులు బాగుపడేవరకూ యిలా కాలక్షేపం చెయ్యడమే!"

"ఏమమ్మో! చెల్లెలా! రా, రా పిండి రుబ్బాలి మరిదితో కబుర్లు రాత్రికి తీరిగ్గా చెబుదువుగానిలే" అని కేక వినబడింది, బయటినుంచి. ఆ గొంతు శ్యామలది తత్తరపాటుతో గదిలోంచి వచ్చేసింది శారద శ్యామల ఆయింటి మూడోకోడలు

పెద్ద కోడలు శాంత వీరభద్రయ్య అక్క కూతురే ఆవిడ నిజంగా శాంతమూర్తే! రెండో ఆవిడ సరస్వతి కాస్త నూరేకారం పాలు ఎక్కువ నోటి దురుసుతనమూ ఎక్కువే శ్యామల మూడో కోడలు స్కూలుఫైనలు వరకూ చదువుకుంది కోడళ్ళలో చదువుకున్నది తనే నన్న గర్వం వుండేది ఆవిడకు శారద వచ్చాక తగ్గింది శారద హోమ్ సైన్స్ పట్టభద్రురాలు మరి

ఆ ఇంట్లో ఆడవాళ్ళు ఏదో మాటా మాటా అనుకోడం పరిపాటే కానీ మగవాళ్ళు ఇంట్లో వున్నంతసేపూ ఎవరూ అధిక ప్రసంగం చెయ్యకూడదు ఆడవాళ్ళ మాట జారుకోడాలు మగవారి దాకా వెళ్ళవు అన్నదమ్ములు కలిసికట్టుగా వుండి ఇంటిని నడుపుతున్నారు తండ్రిమాటంటే ఇంట్లో అన్నదమ్ములకు వేదవాక్కు ఎప్పుడయినా మగవాళ్ళ దాకా ఏ కబురైనా వెళ్ళిందంటే అది రంగమ్మ ద్వారానే రంగమ్మ, వీరభద్రయ్యకు అక్కయ్య శాంత పుట్టగానే తండ్రిని కోల్పోయింది ఆ తర్వాత రంగమ్మ తమ్ముడింటికి చేరింది. ఆ యింట్లో పెద్దదిక్కు రంగమ్మే వీరభద్రయ్యతో సహా ఆవిడ పోటీఫాటికి అందరూ రుడుస్తారు ఆ అలుసు చూసుకుని ఆవిడ ఒకోసారి మరీ విజృంభిస్తుంది

రాధాకృష్ణ ఉద్యోగం పోవడానికి కారణం పూర్తిగా శారద ఇంటిగడప తొక్కడమనే రంగమ్మ సంపూర్ణ విశ్వాసం ఆ పిల్ల పాదం మంచిది కాదు కాబట్టే తన ఆఖరి మేనల్లుడికి ఉద్యోగం పోయిందని ఆవిడ నమ్మకం. అందుకే శారదని అడపా దడపా ఏదైనా అనకుండా ఆవిడకు నిద్రపట్టదు ఆవిడ కెదురు నిలిచి ఎవరూ సమాధానం చెప్పలేరు రంగమ్మకి వంత పాడేది సరస్వతి, ఆ యింటి రెండో కోడలు. పెద్దకోడలు శాంత, తల్లి కెప్పుడూ వత్తాసు రాదు శాంత ఎప్పుడూ శారద పక్షం చదువుకున్నా ఏ మాత్రం అతిశయంలేని శారదంటే శాంతకి మక్కువ ఆఖరి మరిది రాధాకృష్ణంటే ఎంతో ఆపేక్ష.

కత్తిమీద సాములా ఆ ఇంట్లో జీవితం వెళ్ళుకొస్తోంది శారద రంగనాధం, శాంతలకి ఒక్కత్తే కూతురు కుసుమ. కుసుమకి శారదంటే



అతిప్రేమ శారద పిన్ని కుసుమ దృష్టిలో దేవత వాళ్ళిద్దరూ బాగా కలిసిపోయారు

4

రోజులు మహాభారంగా గడుస్తున్నాయి రాధాకృష్ణకి, శారదకి. మరో నెల గడిచేసరికి అతనికి బ్రతుకంతా ఎంతో చీదరగా, విసుగ్గా వున్నట్లనిపించింది ఆమెకీ అంతే ఈ జీవితం ఇల్లాగే గడపాలేమో! అన్న భయంకరమైన ఆలోచనలో వుంది శారద

రాధాకృష్ణ చేతిలో చిల్లిగవ్వ లేదు శారదకి ఓవాడు జ్వరం వచ్చింది రెండు రోజులు పట్టి నట్లు తిరిగేసింది మూడోరోజు జ్వరం ఎక్కువయింది డాక్టరు దగ్గరకు తీసికెళ్ళాలి డబ్బు ఇబ్బంది తండ్రిని అడగడానికి మనసొప్పలేదు రాధాకృష్ణకి శారద చేతికున్న రెండు బంగారు గాజులు అమ్మి డాక్టరుకి ఫీజిచ్చి టానిక్కులు, మందులు కొనుక్కొచ్చాడు. 'కాస్త జ్వరానికే ఇంత హంగామా?' అంటూ ఇంట్లో వున్న ఆడంగులు గుసగుస లాడుకున్నారు అయినా రాధాకృష్ణ లెక్కచెయ్యలేదు కానీ అతనికి చాలా బాధగా వుంది ఇలా ఒక్కొక్క నగ అమ్మేస్తుంటే చివరికి మిగిలేదేమిటి? శారదకు తను పెట్టకపోగా, ఆమె పుట్టింటివారు పెట్టిన నగలు అమ్మేస్తే ఎలా?

శారదకు జ్వరం తగ్గి మామూలు మనిషయ్యేసరికి వారం రోజులైంది

* * *

పత్రికలో చివరగావున్న ప్రకటన చూచి రాధాకృష్ణ ఒక నిర్ణయానికి వచ్చేశాడు గత వారం రోజులుగా ఆ ప్రకటన చదువుతూనేవుంది. గబగబ లేచి దుస్తులు మార్చుకుని వీధిలోకి వెళ్లిపోయాడు

"నమస్కారం."

"రావోయి నీ పేరు."

"రాధాకృష్ణ" చెబుతూనే గదినంతా పరిశీలించాడు

ఆ గది చాలా విశాలంగా వుంది ఆఫీసు టేబిల్ముందు 'రివాల్వింగ్ ఛెయిర్'లో కూర్చున్నారు డాక్టర్ శివరాం ఆయన వయస్సు యాభయికి తక్కువ వుండదు బంగారు ఫ్రేముతో వున్న కళ్లద్దాలు పెట్టుకున్నాడు ఆయనకి రాధాకృష్ణను చూడగానే అనుమానం వేసింది కాస్త చదువుకున్న వాడేమోనని

"ఏమయ్యా ఏమైనా చదువుకున్నావా?"

"చదువుకున్నానండి"

"ఏం చదువుకున్నావేమిటి?"

సిగ్గుపడుతూ "ఆ ఏం చదువోలెండి" అనేశాడు ఏదో వానాకాలం చదువు అనే అర్థం స్ఫురించేటట్లు

"లైసన్స్ తెచ్చావా?"

జేబులోంచి డ్రైవింగ్ లైసన్స్ తీసి డాక్టరుగారికి చూపించాడు

కొంతసేపుదాన్నిచూసి పక్కనపెట్టేశాడాయన

"ఇప్పటిదాకా నా కారు నేనే నడుపుకుంటున్నానోయ్ ఇదిగో. ఈమధ్య వంట్లో బాగలేక డ్రయివర్ని పెట్టుకుందామనుకున్నాను .. సరేలే. ఇంతకుముందు ఎక్కడైనా పనిచేశావా?"

"లేదండీ"

"ప్రొద్దున్న ఎనిమిదినుంచి, సాయంకాలం ఆరుదాకా పని వుంటుంది మధ్యలో పన్నెండు గంటలనుండీ మూడుదాకా విశ్రాంతి యింటికెళ్లి భోంచేసి రావచ్చు ఇంతకీ మీ ఇల్లెక్కడ?"

"అగ్రహారంలో"

"పని సరిగ్గా చెయ్యాలోయ్" అన్నాడాయన కొంతసేపాగి

"అలాగేనండీ!"

"నెలకి వందరూపాయలిస్తాను సరేనా?"

"మీ ఇష్టమండీ!"

"రేపటినుండి పనిలో చేరు"

"ష్యూర్ అలాగేసర్" వెనక్కితిరిగాడు రాధాకృష్ణ


సంభాషణలో ఇంగ్లీషు మాటలు దొర్లడం ఆయన గమనించాడు అందుకే అడిగాడు

"ఇంతకీ నువ్వెంతవరకూ చదువుకున్నావోయ్?"

ఈ ప్రశ్నసే మళ్లా ఎదుర్కోడం రాధాకృష్ణకి

(30వ పేజీ చూడండి)

కోడె పెట్ట



బాగంటి శంకర్

నిద్రలేచేను. టైము చూస్తే పావుతక్కువ తొమ్మిదైంది. అబ్బ...ఎంతదాకా పడుకున్నా?! ఒళ్లంతా నొప్పులు నొప్పులుగా వుంది. రాత్రి అనుభవాన్ని తలుచుకుంటే సిగ్గు ముంచుకొస్తోంది. "వస్తాను ... మళ్లీ ఎప్పుడో నీ దయ?" అన్నాడు మా యింటి దగ్గర డ్రాప్‌చేస్తూ చక్రధర్.

ఇటూ అటూ ఓసారి చూసి తలుపు తాళంతీసేను. "వస్తా ... గుడ్‌నైట్" అన్నా... మళ్లీ ఒంటిమీద స్మారకం వుండడం యిప్పడే!! చక్రధర్ ఎంత రసికుడు?! మనిషి ఒడ్డూ—పొడవూ వుండి, అందం లేకపోయినా, ఆకర్షణీయంగా, సెక్సీగా ఉంటాడు!!

గాస్ స్టవ్‌మీద గిన్నెలో నీళ్లుపెట్టి బ్రష్ చేసేను కాఫీ కలుపుకుని తాగేను. అప్పటికి కొంచెం బావుంది నరాల్లోకి కొంచెం శక్తి వచ్చినట్టుగా వుంది వేన్నీళ్లు వేడెక్కుతూంటె తలకి నూనె రాసుకున్నా. హెయిర్ ఆయిల్ వాసన అహ్లాదాన్నిస్తూ ఎంతో బావుంది. రాత్రి క్రీమ్ రాయడం మర్చిపోయాను. అద్దంలో చూసుకుంటే మొహం నిండా మొటిమలు కనిపిస్తున్నాయి. పొగరుగా వున్నాయవి! అవి నాకు కొత్త అందాన్నిస్తాయి — చక్రధర్ చెప్పినట్లు! 'కోల్డ్‌క్రీమ్' మొహానికీ — కాళ్ళకీ రాసేను ... 'ఫెమీనా' తిరగేస్తూ కూర్చున్నా. నీళ్లు కాగేయి. చలికాలం, వేన్నీళ్లు పోసుకుందుకే బద్ధకంగా వుంటుంది. టైము తొమ్మిదింపావయింది. ప్రిన్సిపాలుచేత ఈరోజా తిట్లుతినాలేమో ఖర్మ!! సీతా లెప్పుడొచ్చిందోగాని అన్నం, కూర వండి వున్నాయి. నేనెప్పుడు లేచి తలుపు తీసేనో నాకే గుర్తులేదు . ఒళ్లు తెలీని నిద్ర పట్టేసింది. "వెళిపోతానమ్మా . . తలుపేసుకోండి" అని సీతాలు అండం లీలగా గుర్తుకొస్తోంది. .

నీళ్లు తోరుపుకొని బాత్‌రూం కెళ్లా. చీర చూసుకున్నా. మడతా గట్రా నలిగిపోయాయి! రాత్రి చీరయినా మార్చకుండా పడుకున్నా. రెండు దాటేక అవన్నీ గుర్తుండవ్! మగ్గుతో నీళ్లు పోసుకున్నా ఒంటినిండా ..మూడు మగ్గులన్నాని ఒళ్లు పూర్తిగా తడవలేదు ... నగ్నంగా నా అందాన్ని నే చూసుకుంటూంటే ఎంతో బావుంటుంది. ద్రేకులాలా నా ఆనందాన్ని చక్రధర్ 'రాత్రి' అనే కోలబద్దతో కొల్చేశాడు!

కాని ఎన్నాళ్ళూ ఈ జీవితం అనిపించింది ... ఒళ్లు తుడుచుకొని కట్‌డ్రాయరు, బ్రా వేసేను... నిజమే, నా యవ్వనం యిలా వున్నన్నాళ్ళూ మగజాతంతా నా యింటిచుట్టూ తిరుగుతుంది నా ముంగిట్లోనే పడిగాపులు కాస్తుంది ... యింతకీ నా యవ్వనకాలంలో ఎవడో ఒకడు తగలకపోనడు... ముసిలాడయినా బాగా డబ్బున్నవాణ్ణి ట్రాపచేస్తేసరి

నా బతుకు అందంగా, ఆనందంగా వెళ్లిపోతుంది . కాని ప్రస్తుతానికి అమ్మడుపోవడమే జరుగుతోంది!! అర్ధాంగిగా నన్ను చేరదీసుకొని నెత్తిన పెట్టుకొనేవాళ్లు లేరు . ఒకర్రాత్రికి నన్ను రాణీని చేసేవాళ్లే అంతా. ! చాలీచాలని జీతంతో కొడుకులని, కూతుళ్లని పోషించలేని బడిపంతులు మా నాన్న! నా చదువు మామయ్య చలవవల్లనే జరిగింది...నా చలవ మామయ్యకి కూడా లేక పోలేదు !! అప్పటినుంచీ యింట్లో అంతా నాకో జోతవేసి వదిలేసారు నా అంతట నేను ఉద్యోగం సంపాదించేను ! పెళ్లిచేసినా నాన్న నన్నే గుమాస్తాకో కట్టబెడతాడు ! గుమాస్తాతో నా బ్రతుకు అలో చిస్తేనే అసహ్యమేస్తోంది అందుకే ఈ స్థితి కొచ్చేను అందులోనూ ఈ సుఖాలకి అలవాటు పడినదాన్ని యిప్పుడుమాత్రం నా బ్రతుకంతా అర్థాన్నమైపోతే ఆత్మహత్య చేసుకున్నంత పనౌతుంది! మా కాలేజీ స్టేఫంతా ఒకటే గోల! గువ్వపిట్టలా నే నెగిరిపోతానని!! గువ్వకీ – నాకూ పోల్కెక్కడ ?! పోనీ ఆత్మహత్య చేసుకుంటానా చేసుకుంటేమాత్రం ఈ లోకం నన్ను శీలవతి అంటుందా అనదు .

ఆలోచనల కన్నట్టు న్నవధిలేదు మిల్స్ చేసి త్వరగా వెళిపోవాలి ప్రిన్సిపాలు ఎన్ని మాటలందో? ఎప్పుడూ లేటేనట టెంపరరీదాన్ని కాబట్టి వచ్చే నెల తీసేస్తుందట ! కాలేజీ లంతా గొడవ గొడవగా వుంది నామీద ! లోకంలో సుఖాన్ని అనుభవించలేని వాళ్లు అలాగే వుంటారు మాకోలీగులు . పెళ్లిళ్లు కాక, మడిగట్టుకొని సెంటల్ వ్రరీస్ తో పిచ్చివాళ్లయి పోతున్నారు . పెళ్లిళ్లు చేసుకున్న వాళ్లు కాపురాలు సన్నగా వుండక మొగుళ్ళ తిరుగుళ్ళని మాన్పించలేక బాధ పడుతున్నారు . చేను నాశనమవకుండా ఉండేందుకు కంచెలాంటి వాళ్లు మొగుళ్లు – అని వాళ్ల అభిప్రాయం !! దేశంలో ఎన్ని కంచెలు చేన్లని కాపాడుతున్నాయి ?? ఇన్ఫెక్షనుకని నియోగించిన ప్రతివాడూ కక్కుర్తి పడుతున్నాడు చేయిజాపుతున్నాడు నా దృష్టిలో కరప్షను పోదు మానం విషయంలో అసలు పోదు మనిషి వెధవైతే వెధవమీద మరో వెధవని వేస్తే ఆ వెధవ వెధవపన్లు కాక మంచి పన్లెలా చేస్తాడు?

జడల్లుకొని, బసంత పౌడరు రాసుకొని ఆకుపచ్చని చీరకి మేచయేలా ఆకుపచ్చ తిలకం పెట్టుకొని అన్నానికి కూర్చున్నా నాలుగుముద్దలు తినేసి నా నోట్ బుక్ పట్టుకొని తాళం వేసి పైకొచ్చా వెధవ సిటీబస్ ఎప్పుడూ వేళకి రాదు నడిస్తేనే యింకా వేగం వెళ్తాం పర్లాంగు దూరం నడిచి రిక్షా ఎక్కేను కాలేజీ కెళ్లేసరికి పదింపావయింది ఫస్టవరు నాదే! స్టూడెంట్స్ క్లాసులో గుసగుసలాడుతున్నారు తిన్నగా క్లాసులోకి వెళ్లిపోయాను చెప్పడానికేముంది మామూలే గిరిజ పుణ్యమా అని నోట్స్ యిచ్చిపోయింది ఆ నోట్స్ డిక్టేట్ చేస్తే బోలెడువాళ్లు లెక్చరిచ్చక్ర్లేదు! డిక్టేట్ చేస్తున్నా సబ్జెక్టు – చేసి నాయుకుల నీతులు చెప్పేటట్లు పిల్లలు బుద్ధిగా రాసుకుంటున్నారు – ప్రాయి గింగిరెత్తుల్లో ఎలాడగు

న్నట్లు ! ప్రిన్సిపాలు రౌండ్సు కొచ్చింది. నా క్లాసు పక్కనుంచే వెళ్తోంది . . పైనుంచి నన్ను రమ్మని సంజ్ఞ చేసింది . "క్లాసయేక ఓసారి రండి ... మీతో మాట్లాడాలి" అంది ఆమె.

"అలాగేనండి" అన్నా.

క్లాసయేక వెళ్లేను ఆమె రూముకి క్లార్క్ తో ఏదో మాట్లాడుతూ ఆమెని పంపించేసింది ... "అలా కూర్చోండి" అంది కుర్చీ చూపిస్తూ కూర్చున్నా రిజిష్టరు తీసుకొని సంతకం చేసేను "చూడండి . మీ ప్రవర్తన యిప్పటికీ మెరుగు పడలేదు .. వచ్చేవారం జోసెఫ్ గారొస్తున్నారు ఆయన మన కాలేజీ ఫౌండరు ! మీ సంగతి ఆయనకేమని చెప్పను ? మీ బిహేవియర్ గురించి ఏమని చెప్పమంటారు ? ఆయన చాలా స్ట్రిక్టు . తిన్నగా పని చెయ్యకపోతే పీకిపారేయమని నాకు ఎప్పుడో అధికారాన్నిచ్చేరు ఏం చెయ్యమంటారు చెప్పండి ... ఊ జాతా" అంది అనుమానాస్పదంగాను, అధికారంగాను నా కళ్లల్లోకి చూస్తూ

నేను ఏమీ సమాధానమివ్వలేదు . "యికనుంచి లేటుగా రానన్నా" అందుకే ఆమెకి నేనంటే అంత కోపం ! ఆవిడో సుపీరియర్ లాగ, అందలాన్ని ఎక్కించి ఆమెకి నే భజన చెయ్యను లిడుతూన్నప్పుడు భయపడుతూన్నట్టుగాని, కేర్ చేస్తున్నట్లు గాని కనిపించను ఈవిడేదో చేసే తీరుతుంది జోసఫ్ గారు ఈవిడగారికి సర్వాధికారం యిచ్చేసారుట ప్రిన్సిపాల్సుకేమైనా అధికారం యిస్తే యిలాటి పెత్తనాలే చెలాయిస్తారు !! రాత్రి చక్రధర్ కి చెప్దామనుకుంటూ, మర్చిపోయేను. దీనికి పైఎత్తుకి అతనికతనే సాటి ! నా ఉద్యోగం ఎలా పోతుందో చూస్తాను !!

సాయంత్రం ఫోనుచేశాను చక్రధర్ కి అయిదు కల్లా రూంకి రమ్మని అలాగే వస్తానన్నాడు ఫోనులో నాలుగున్నరయింది క్లాసులయిపోయాయి సిటీ బస్సు దిగి యింటిదారంట నడుస్తున్నా ఎదురుగుండా ఎవరో కుర్రాళ్లొస్తున్నారు బావున్నారు కుర్రతనం, చిలిపితనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది వాళ్లలో "వస్తోంది చూశావ్, పెద్ద హీండురా" అన్నాడో స్టూడెంట్

నవ్వుకున్నాను జీవితం అంటే తెలీని కుర్రాళ్లు! హేండైనా, లెగ్గైనా కావలసింది డబ్బని తెలియదు వాళ్లకి – నాగురించి చాలా తక్కువే విన్నారు !

కాఫీ కలుపుకుని తాగుతూంటె చక్రధర్ వచ్చేడు రూంకి "ఉండండీ మీకూ కలుపుతా" అన్నా

"అక్కర్లేదు . మిగిలింది నాకియ్యి" అని మిగిలిన సగం కాఫీ నానుంచి తీసుకొని తాగేడు చక్రధర్ నాకెంతో గర్వమనిపించింది మగాడు నా జీవితాంతం యిలాగే వుండాలి ! కాని, ఒకే మగాడు ఉంటాడో ఉండడో అన్న అనుమానం లేకపోలేదు !!

"ఏమిటట అంత అర్జంటుపని, సీతా జార్గీతా ?" అనడిగేడు నా కళ్లల్లోకి చూస్తూ

'ఒక్కే అదేంకాదు . మా ప్రిన్సిపాలు విషయము ఉద్యోగం ఊడదీస్తా ఊడదీస్తానని ఒకటే

నౌకాదళంలో ఆఫీసరు ఒకాయన సముద్రంలో పడిపోయాడు ఒక నావికుడు ఆయన్ని రక్షించాడు. నీకు నా కృతజ్ఞతని ఏవిధంగా చూపించగలను, అని అడిగాడు ఆఫీసరు.

"సార్, అసలు దీన్ని గురించి ఎవరికీ చెప్పకండిసార్ ! మిమ్మల్ని రక్షించానని తెలిస్తే మావాళ్లంతా నన్నే సముద్రంలోకి తోసేస్తారు." అని పణిగాడు నావికుడు

జడిపిస్తోంది. టెంపరరీ దాన్నట !" అన్నా

"ఎలా చేస్తుందో నేనూ చూస్తా . డోంట్ వర్రీ డియర్.. జోసఫ్ అని కాలేజీ ఫౌండరు, నాకు డియరెస్టు ఫ్రెండ్ వచ్చే వారం వస్తున్నాడు హైద్రాబాదు నుంచి నిన్ను ఇంట్రొడ్యూస్ చేస్తాను. ప్రిన్సిపాలు కాదు దాని తలలో జేజమ్మ కూడా గడగడ లాడాల్సిందే అతని మాటంటే డోంట్ బి వర్రీడ్... పద పిక్చరుకి పోదాం" అని నన్ను లాక్కున్నాడు చక్రధర్. యింకేం, జోసఫ్ ని చక్రధర్ కీ తెలుసునట ! చెప్తా ప్రిన్సిపాలు కిచ్చిన అధికారం ఏమిటో. . ?!

నైలెక్స్ సారీ కట్టుకున్నా ఐటెక్స్ కళ్ళకి దిద్ది, వేనిషింగ్ క్రీమ్, పౌడరు రాసుకున్నా ఉడికులోన్ జల్లుకున్నా

"ఓహ్హో .. అప్సరసవే సుమా నువ్వు. ఏమిటి ఈ చీరని మర్చిపోలేదన్న మాట నువ్వు ?" అనడిగేడు నా పమిట పట్టుకుంటూ చక్రధర్

"ఎలా మర్చిపోతాను యిది మీ తొలికానుక, అసలు మీ పరిచయమె కానుకతో మొదలైంది" అన్నా మూతిని నయ్యారంగా తిప్పుకుంటూ. అలా అంటే మగాడెంత పొంగిపోతాడో నాకు తెలుసు పొంగి ఎంతలా లొంగిపోతాడోకూడా తెలుసు నాకు !!

"పోదామా ?" అన్నా

"ఓ కె కమాన్ అన్నట్టు స్వెట్టరేసుకోవూ ?" అనడిగేడు చక్రధర్ గ్రీన్ కలర్ స్వెట్టరేసుకొని (అదీ అతనిచ్చిందే!) వెళ్లేను అతనితో వీధిలోకి స్కూటరెక్కేం యిద్దరమూ. అతని నడుంమీద చెయ్యివేసి పట్టుకున్నా గట్టిగా యితని దగ్గర్నుంచి అంతా నాకు లాభమే వ్యాపారస్తుడు . ఎంత లాగగలనో అంతా లాగేను !" ప్రేమ్ చేద్దామనిపించినా రెండో పెళ్లాంగా ఉండడం యిష్టం లేదు ! మొదటి పెళ్లామంటే ఊరంతా భయం ! సందులుకూడా జాగ్రత్తగా చూసుకుంటూ తీసుకెళ్తాడు అందుకే .. అయినా పెద్ద టౌన్లో ఉన్న ఫెసిలిటీవే అది ఒకడి గొడవ మరోడికి తెలీదు పేట మారితే !

పిక్చరయేక హోటలు కొచ్చాం. చికెన్ ఆర్డరిచ్చేడు యిద్దరికీ తను విస్కీ తెప్పించుకున్నాడు చక్రధర్ కళ్ళు ఎర్రగా ఉన్నాయి ఎక్కువ స్టేమినా లేదు ! వాలితే గురువుగారిని చూడక్కర్లేదు !! నోరు విప్పితే కంపు కొడుతోంది అతని దగ్గర.

కోడి పెట్ట

నాకు రూంకి పోవాలనిపించింది. ఎందుకో నిద్ర రొస్తోంది

"నా రూంకి పోదాం" అంటూ రేష్‌గా తన రూంకి తీసుకెళ్ళేడు అతని అవసరం నాకు చాలా ఉంది కాదనకుండా వెళ్ళేనందుకే అతని రూము సెపరేట్‌గా, ఎవ్వరికీ సంబంధం లేకుండా, ఎవ్వరికీ ఏమీ అర్థమవకుండా ఉండేలా తీసుకున్న రూము! నాకు నా రూములాగానే అనిపిస్తుంది!

"యిక్కడే ఉండిపోరాదూ ఈ నైట్‌కి?" అన్నాడు!

"అబ్బె అలావద్దు నే వెళ్ళిపోతాను" అన్నా

"సరే నీ యిష్టం" అని నన్ను నా "రూంకి డ్రాప్ చేసే"డతను

* * *

వారం రోజులూ ప్రిన్సిపాలు ఏదో ఒక మాట అంటూనే ఉంది. పీకల దాకా కోపమొస్తున్నా ఏమీ అనలేక ఊరుకున్నాను చక్రధర్ యిచ్చిన ప్రామిస్ నిలబెట్టుకుంటాడన్న ఆశతో గడిపేను వారమంతా ఆ రోజ శనివారం మధ్యాహ్నం క్లాసుల్లేవు కాలేజీకి వచ్చేడు చక్రధర్ అతనితో కలిసివెళ్ళేను ఓ కాస్మాపోలిటన్ హోటల్‌కి అప్‌స్టైయిర్ కారిడార్‌లో ఈజీచైర్‌లో సిగరెట్టు కాలుస్తూ, ఆలోచిస్తూ కూర్చున్నాడు జోసెఫ్! పక్కనే, చిన్న స్టూలు, దానిమీద ఏష్ ట్రే!

"హాయ్!" అన్నాడు చక్రధర్‌ని చూసీ చూడ్డంతోటే

"హౌ ఆర్ యు యార్? హౌ ఈజ్ యువర్ బిజినెస్?" అనడిగేడు చక్రధర్‌ని

"ఫైన్ ఏమిటీ ఈ మధ్య ఎక్కడా దర్శనాల్లేవు. హైద్రాబాదు లోనేనేమిటి అన్నీ?! యిక్కడికీ ఓ సారి రావొచ్చుగా" అన్నాడు చక్రధర్ నవ్వుతూ నా వైపు చూస్తూ

'యూ సిల్లీ" అని జోసెఫ్ చక్రధర్‌ని భుజం మీద కొట్టేడు

"కమిన్" అంటూ రూంలోకి తీసుకెళ్ళేడు

జోసెఫ్ రూములో ఓ పక్కగా ఫోను, పైన ఫేను, యూఫోమ్ బెడ్, అందంగా అమర్చబడి ఉన్నాయి టేబిల్‌మీద "వైట్ హార్స్" విస్కీ బోటిల్ పెద్దది ఉంది దాని పక్కన గోల్డ్‌ఫ్లేక్ ఫిల్టర్ టిప్డ్ సిగరెట్టుపెట్లు, అగ్గిపెట్లు ఓ రెండు ఉన్నాయి 'వాటిపక్కనే కేజూనట్ పెద్ద పేకట్ ఒకటి ఉంది.

"బై ది బై... ఐ హేవ్ ఫర్‌గాటెన్ వన్ థింగ్...దిస్ ఈజ్ మిస్ సుజాత" అని నన్ను ఆయనకి పరిచయం చేసేడు చక్రధర్

"గ్లేడ్ టు సీ యు" అని షేక్‌హేండ్ చేసేడు జోసెఫ్.

"ఎక్స్క్యూజ్‌మి." అని చక్రధర్ బయటికి వెళ్ళిపోయాడు జోసెఫ్... "కమాన్ డియర్. సిట్‌డౌన్" అని ప్రక్క చూపించాడు నా పక్కనే అతను కూర్చున్నాడు మనిషి నల్లగా, లావుగా ఉన్నాడు బోయ్ కోసం బెల్‌రింగ్ చేసేడు బోయ్ వచ్చేడు. "ఎనీ టిఫిన్ యు వాంట్?" అనడిగేడు నాకేసి చూస్తూ

"నో థాంక్స్ ఓన్లీ కాఫీ... మరి చక్రధర్?" అన్నా.

"ఓ హౌ యిన్నొసెంట్ యు ఆర్? అని అటు తిరిగి ఒక బ్రూ పట్రా" అన్నాడతను బోయ్‌తో

బేరర్ వెళ్ళిపోయాడు "కమాన్ డియర్" అన్నాడు. మౌనంగా అవసరంకోసం ఒదిగిపోయాను. తలుపు చప్పుడయింది. ప్యూన్ కాఫీ తెచ్చి టేబిల్ మీద పెట్టేడు వాడు వెళ్ళేక తలుపు గడియ వేసేడు జోసెఫ్ "యు టేక్ కాఫీ" అని తను విస్కీ ఏమీ కలపకుండా గడగడ తాగేసాడు. నేను కాఫీ పూర్తిచేసేలోపల రెండు గ్లాసులు పూర్తి చేసేడతను

పావుగంట పోయాక నాకూ తాగుదామనిపించింది... అభ్యంతరం లేనిదాన్ని! అడగకుండా ఓ గ్లాసు తాగేను. జోసెఫ్ ఆశ్చర్యపోయి. "సో యు ఆర్ వెల్ డెవలప్డ్!" అన్నాడు.

"ఇండియా అండర్ డెవలప్డ్ అయినా ఇండియాలోని ఆడవాళ్ళు అండర్ డెవలప్డ్ అనుకోవడం అవివేకం!" అని యీ "బ్లాకీ"కి తెలియదు కాబోలు.

* * *

మర్నాడు ఉడుకుడుకు వేన్నీళ్ళు పోసుకొన్నా పోలేదు ఒళ్ళునెప్పులు మర్నాడుకూడా తల దిమ్ముగానే ఉంది నాకు. ఆవేళ అంతా రెస్టు తీసుకున్నా రోజు రోజంతా పడుకున్నా. పడుకున్నా, నిద్రపట్టక "నా బ్రతుకింతేనేమో యిక" అని బెంగతో కూడిన కలలు కన్నా నేనో చందనం కట్టెనట, చిల్లర దేవుళ్ళకే నన్నరగదీసి పైన పారేసేరట!! కలత నిద్ర!!

సోంవారం కాలేజీ కెళ్ళాను ప్రిన్సిపాలు కబురు చేసింది నా కోసం. ఏదో ఉందనుకొని వెళ్ళేను ఆవిడ రూంకి. ఏమన్నా అంటే లెఫ్ట్ అండ్ రైట్ యిచ్చేద్దా మనుకుంటూ వెళ్ళేను

"అలా కూర్చో సుజాతా" అంది ఆమె. ఎప్పుడూ లేనిది ఏకవచన ప్రయోగం?!

కూర్చున్నా "ఏమిటండీ కబురు చేసేరుట?" అన్నా "స్టైలుగా"

"ఆఁ ఏంలేదు అయామ్ సారీ ఫర్ మై బిహేవియర్" అంది ఆమె.

"మీరేమంటున్నారో నా కర్థం కావట్లేదు" అన్నా

"ఏంలేదు నిన్ను కొంచెం హార్ష్‌గా తిట్టే విన్నాళ్ళూ నువ్వు ఎవరివో పరాయిదాని వనుకున్నా – నువ్వూ–నేనూ ఒకే దొడ్డిలోని కోడి పెట్టలం!!" అంది ఆమె

నిజమే, మేం గువ్వపిట్టలం కాదు!! . ప్రిన్సిపాల్ నా హ్యాండ్ షేక్ చేసింది కోడిపెట్టలా వుంది నా కంటికి-ఆమెకంటికి నేనూ అంతే..

మమతల వంతెన

(27వ పేజీ తరువాయి)

ఇష్టంలేదు అయినా తప్పేటట్లులేదు చెప్పెయ్యడమే మంచిదనుకున్నాడు

"బి ఇ ప్యాసయ్యాను సార్!"

"వ్హాట్?!" తుళ్ళిపడి కళ్ళు పెద్దవిచేసి అంత చదివి, డ్రయివర్ పనికి ఎందుకు వచ్చినట్లు అని చూశా డతనివైపు

"కూర్చోవోయ్" అన్నాడు

"పర్వాలేదు సర్" అన్నాడు రాధాకృష్ణ

"అలాకాదు, ముందు కూర్చోవలసిందే"

తర్వాత ఆ డాక్టర్ అన్ని విషయాలు వివరాలతో సహా రాబట్టాడు రాధాకృష్ణనుంచి.

"అలాగా ఇంత చిన్న ఉద్యోగానికి నువ్వు రావడం నాకు చాలా ఆనందంగా వుంది. ఎందుకంటే పరువనీ, ప్రతిష్టనీ అసందర్భంగా లేని హోదా పెంచుకోనందుకు మంచిపని చేశావు ప్రస్తుతం చేరేసెయ్ తర్వాత చూద్దాం"

"ఓకే సార్!" లేచాడు రాధాకృష్ణ

ఇంటికి రాగానే విషయం అందరికీ చెప్పేశాడు భోజనాల దగ్గర అందరూ తెల్లబోయారు తల్లి గోలపెట్టింది "నీకేం ఖర్మరా బాబూ" అంటూ

ఎవరినీ లక్ష్యపెట్టలేదు రాధాకృష్ణ రంగమ్మ మాత్రం అందుకుంది

"కొంతమంది పాదం మోపుతే అంతేనమ్మా అంతే"

వెంటనే రాధాకృష్ణ తింటూ తింటున్న అన్నం వదిలేసి లేస్తూ "అత్తా! ఇంకొక్కమాట మాట్లాడకు" అంటూ వెళ్ళిపోయాడు.

విసురుగా మాతి దగ్గరకు వెళ్ళి చెయ్యి కడుక్కుని తన గదిలోకి వెళ్ళిపోయాడు. అందరూ మందలించారు రంగమ్మని అయినా ఆవిడేదో సణుక్కుంటూనే వుంది.

ఆ రాత్రి దగ్గరకు వచ్చిన శారదను చూచి "నేను చేసింది తప్పంటావా? శారదా!" అన్నాడు.

"మీరు చేసిన పని మీకు తృప్తిగా వుందా లేదా?" అడిగింది శారద

"నాకు చాలా హాయిగా వుంది ఏమీలేక గోళ్ళు గిల్లుకునేకంటే తెలిసిన విద్యతో నాలుగు రాళ్ళు సంపాదించుకోడం వివేకవంతమైన పని అని నా ఉద్దేశం"

"మరింకేం? నాకు చాలా గర్వంగాకూడా వుంది చిన్నపని అని ఈసడించుకోనందుకు. మీరు చెప్పింది నిజం నెలకు వంద రూపాయలు తక్కువేం కాదు ప్రస్తుత పరిస్థితుల్లో" అంది

"శారదా" అంటూ వూపిరి సలపకుండా కౌగిట్లో బంధించేశాడు శారదను 'తగిన అర్ధాంగి' అన్న తృప్తితో.

(ఇంకా వుంది)


ఆమె సున్నితమైంది... ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది... అందుకే ఆమె పరిపూర్ణస్త్రీ...
పట్టువంటి టాల్క్... అనురాగ పూరితమైనది.
మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో
మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్
ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించ
గల్గేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని
మీకు కల్గించేది. హేలో కోసమే ప్రత్యేకించిన
సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని
కల్గించేందుకుతే. వీయిల్ ఆఫ్ లౌతో
అలంకరించుకోండి. హేలో
మాత్రమే వెదజల్లు సువాసన
గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజలు
సువాసనలు... అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

అవీ - ఇవీ - అన్నీ

బ్రౌన్ జాబులు

(1832 నుంచి 1857 దాకా)

బంగోరె సంకలనం ప్రచురణ అయిన ఈ గ్రంథం వెల 5 రూ.లు ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ— 2కు వ్రాయవచ్చును. ఇందులో బ్రవున్‌గారి జీవిత విశేషాల అనుబంధం కూడాకలదు.

సా గు మ ద్దు లు

అనకాపల్లి చెరకు పరిశోధనా స్థానం వజ్రోత్సవ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి సౌజన్యంతో ఆవిష్కరింపబడిన ''సస్యశ్రీ'' గారి రచన ''సాగుమద్దులు'' అనే 60 పుటల గ్రంథం — వ్యవసాయ సామెతలను వాటి వెనుక గల అర్థాన్ని, నైసర్గిక తత్వాన్ని తెలుగు పద్యాలతో విడమరిచి చెప్పేదిగా ఉన్నది — మా కార్యాలయం చేరింది. ఆచార్య దివాకర్ల వెంకటావధాని, శ్రీ గంటి శ్రీరామమూర్తి మున్నగు పలువురు విఖ్యాతులు దీన్ని శ్లాఘిస్తూ చేసిన రచనలు గూడా పొందుపరిచారు. ప్రతులకు సస్యశ్రీ (యన్ యస్ శర్మ) పంచదార ఫ్యాక్టరీ కాలనీ, ఏటికొప్పాక (విశాఖజిల్లా) అని వ్రాయాలి

ఖైదులో కవితలు :

డాక్టర్ హోచిమిన్ వ్రాసిన ప్రిజన్ డైరీకి శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, ఎ. బి. కె. ప్రసాద్‌ల తేటతెలుగుసేత అయిన గ్రంథాన్ని జనసాహితీ విజయవాడవారు సమర్పించారు. వెల 200 పైసలు

నాగపూర్‌లో తెలుగు నాటిక

నాగపూర్ కామర్స్ కళాశాల పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు శ్రీ రావుపాటి కృష్ణారావు నిర్వహణలో శ్రీ ఆర్. వెంకటరామారావు రచించిన 'ది గేమ్'' అనే తెలుగు నాటికని ప్రదర్శించారు

రైల్వే యిన్‌స్టిట్యూట్ నాటక పోటీలు

జనవరి నెల 24 నుండి 27 వరకు విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో నాటక పోటీలు నిర్వహింపబడ్డాయి. పోటీల్లో మొత్తం 8 నాటకాలు ప్రదర్శింపబడ్డాయి.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌చే జాపబడ్డయీ పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా— ఆర్. టి. సి వారి 'శిథిల శిల్పం' (రు. 516) ద్వితీయ ప్రదర్శనగా అభ్యుదయ రచయితల సంఘం విజయవాడ నాటక విభాగం వారి 'ఎర్రమట్టి' రు. (316.) తృతీయ ప్రదర్శనగా కళాభారతివారి 'సంధ్యారాగంలో శంఖారవం' (రు. 216.) నాటకాలకు బహుమతులు లభించాయి. ఉత్తమ రచనగా శ్రీ బి. జి తిలక్ ఆర్ట్స్ థియేటర్స్ వారు ప్రదర్శించిన శ్రీ భీసెట్టి లక్ష్మణరావు 'సమాజం మారాలి' నాటకానికి (రు. 116.) బహుమతి లభించింది.

కళారాధన నృత్య ప్రదర్శనలు

కళారాధన వెరైటి నృత్య ప్రదర్శనల బృందం వారు జనవరి 5వ తేదీన నిజామాబాద్‌లో, 6వ తేదీన ధర్మపురి సాంస్కృతిక సహాయార్థం కరీంనగర్



ఛాయాచిత్ర గ్రహణంలో అంతర్జాతీయ కీర్తి గడించి ఎన్నో అవార్డులు అందుకున్న కేరళవాసి శ్రీ టి. ఎన్. లాల్ పిట్టల్ని, ప్రకృతిని ఫొటోల్లో పట్టుకోడంలో అసాధారణ ప్రజ్ఞావంతులు. వారి కళా తపస్సుకిదొక ఉదాహరణ.

గోదావరి ఖనిలో, 10వ తేదీన భాన్సువాడ గ్రామస్థుల కోరికపై భాన్సువాడలో, 11వ తేదీన మిట్టపల్లి లలిత కళా నికేతన్ సహాయార్థం మిట్టపల్లిలో, 12వ తేదీన సర్‌సిల్క్ క్లబ్‌వారి ఆధ్వర్యంలో సిరిపూర్ కాగజ్‌నగర్‌లో వైవిధ్యంతో కూడిన నృత్య ప్రదర్శనలు యిచ్చి అన్ని భాషల ప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు. (ఒ వి)

తుంగభద్ర గీతాలు.

దొండపాటి రామారావు రచించిన ''తుంగభద్ర గీతాలు'' పుస్తకం మా కార్యాలయానికి చేరింది. వెల:1.25 ప్రతులకు: రాంసన్ పబ్లిషర్స్, డోర్. నెం: 15—4/2—13 ఎ, టావ్‌లైన్, చిత్తూరు ఆం. ప్ర. మరియు రాంసన్ పబ్లిషర్స్, ఇనుగుదురుపేట, మచిలీపట్నం — ఆం. ప్ర.

ఎర్ర గులాబీ

విద్యార్థుల రచనల సంకలనం 'ఎర్రగులాబీ' మా కార్యాలయం చేరింది ప్రచురణ : యువసాహితి సాహిత్య, సాంస్కృతికసంస్థ, న్యూటవును, మహబూబ్‌నగర్.

తెలుగుజాతి మేల్కొనాలి

మారెళ్ల సుబ్బారావుచే రచింపబడిన ''తెలుగు జాతి మేల్కొనాలి'' అను పుస్తకము మా కార్యాలయానికి చేరింది. వెల: 2.00రూ. ప్రచురణ: రామకృష్ణ ప్రచురణలు, చెరుకుపల్లివారివీధి, గవర్నరుపేట, విజయవాడ— 2.

దేవుడు మళ్ళీ మనుష్యుల్ని మోసంచేశాడు

ఎస్. వి. బాలసుబ్రహ్మణ్యం.

దేవుడు మనుష్యుల్ని మళ్ళీ మోసంచేశాడు
దివిలో గంధర్వగానం వెగటేసిందట
మన మహాశ్వరిగానం పై మనస్సైనదేవుడు
మనల్ని మళ్ళీ మోసం చేశాడు
మన మేష్ట్రుల్ని ఎత్తుకు పోయాడు.
దివినుండి భువికి దిగి వచ్చిన
గంధర్వ పారిజాతం నేడు
గగన కుసుమమయింది
ఏం? త్యాగరాజా, తాన్‌సేన్‌లు
నాకలోకంలో మూగ పోయారా?
మా గాన రాజును ఎత్తుకెళ్ళావ్?!
ఇన్ని కోట్లమంది ఉసురు నీకు
తగలక పోతుందా
ఏం? విధాతవయితే ఏం?

నీ తలరాత ఇదే అయినప్పుడు
నువ్వుమాత్రం ఏం చేయగలవు!
మేష్ట్రారూ! దేశాన్ని సంగీత మయం
చేయాలనుకున్నారు పాటల బడి పెట్టి,
మరి— ఇన్నికోట్లమందిని మూగవోయేట్లు
చేయడానికి మనస్సెలా ఒప్పిందండీ!
నాకంటూ మిగిలిన వరం ఒక్కటే
మీరు చేసిన చివరి పాటను పాడే
అదృష్టాన్ని పొందటం —
ఇన్నాటి దాకా మీరు తినివదిలిన
మెతుకులు తిన్నాం
ఈ రోజు నుంచి మీ ఎంగిలి ప్రసాదమే
మహాభాగ్యంగా తలచి తింటాం!
పాడుకుంటాం !!.

"ఏమో, ఆలోచించటానికే భయంగా ఉంది బాబూ!" అంది సుందరమ్మ కూర మరింత అతని విస్తట్లో వేస్తూ.

"నేనొకటి చెప్తాను చేస్తారా?"

"ఏమిటి?" అన్నట్టు చూశారతని వేపు తక్కిన ముగ్గురూ.

"నాకెవ్వరూ లేరు. నా ఆస్తికి వారసులంటూ ఎవ్వరూ లేరు. ఈ అమ్మాయిని నా తో పంపండి. ఈమె బాధ్యత నేనుతీసుకుంటాను. ఈ పిల్లని నాకంటి రెప్పలా చూసుకుంటాను. తగిన వాడినిచూసి, చేసి ఇద్దర్నీ నా దగ్గరే అట్టే పెట్టుకుంటాను."

ఆ ముగ్గురూ ఆశ్చర్యపోయారు. నిశ్శబ్దంగా ఉండిపోయారందరూ. మౌనంగానే భోజనాలు ముగించారు.

శాంత దీర్ఘాలోచనలో పడిపోయింది.

"నాతో బొంబాయి వస్తావా?" అని ఇందాకా అతనన్న మాటలు కేవలం హాస్యాని కన్నవి కావని ఇప్పుడర్థమైందామెకు. నిజానికి తను బరువే అయిపోయింది వీళ్ళకు. ఆ మాట వాళ్ళనలేరుగాని తనకిమాత్రం తెలీదా? పాపం నాన్న ఎంతలా బాధపడుతున్నాడో! నాన్నమ్మ ఎంత క్రుంగి పోతోందో లోలోపల! ఆమాత్రం తను గ్రహించలేదా? కాని పిల్లను వదిలి ఉండ లేదే! అమ్మో!...

"ఛీ!" అటువంటి ఆలోచన తన మెదడులోకి వచ్చినందుకు తనను తనే మందలించుకుంది శాంత.

మంచిమనిషికిమంచిరోజులు

(9వ పేజీ తరువాయి)

"ఏమిటలా ఆలోచిస్తున్నావు శాంతా! రా, కూర్చో భోంచేద్దాం" సుందరమ్మ పిలుపుతో ఉలిక్కిపడింది శాంత.

* * *

"నేనడిగిన దానికి జవాబు చెప్పారు కారు" అన్నాడు ధర్మపాదం.

"అంటే..."

"అదే, శాంత విషయం"

"కాస్త ఆలోచించుకో నివ్వండి!"

"ఇంకా ఆలోచనేమిటండీ అచ్యుతం గారూ? నా మాట విని ఈ పిల్లను నాతో పంపండి. ఇంతకంటె మీరు మాత్రం చేయగలిగే దేముంది? శాంత సుఖసంతోషాలు మీవి మాత్రం కావా?"

"అది సరే...కాని..." అంటూ తల్లివేపు చూశాడు అచ్యుతం—

"ఒరే, పెద్దా, అలాగే చెయ్యిరా. ధర్మపాదంగారి దయవల్ల ఈ పసిపిల్లయినా సుఖపడుతుంది. దానికి ఇక్కడేముందిరా రేపు, మనతో వచ్చే కష్టాలుతప్ప!"

"నాన్నమ్మా!" ఇంచుమించు గావుకేక పెట్టింది అక్కడే ఉండి వింటూన్న శాంత. "నాన్నమ్మా, ఇన్నాళ్ళూ పెంచి పెద్ద చేసిన మీకు ఇప్పుడు బరువైపోయానా? నాన్నా, చెప్పు నాన్నా, నువ్వుకూడా..." డగ్గుత్తికతో గొంతు జీరబోయింది.

"అవునే, బరువైపోయావే నువ్వు. కాలకు రాలా! మాతో ఉండి ఏంబావుకుంటావే? నువ్వు మాకొద్దే! ఈ కొంపలో నువ్వుండటానికి ఎంత మాత్రం వీలులేదే. పో. నువ్వు మా నుంచి దూరంగా పోవే! నువ్వుపో!!..." ఆవేశంగా అరిచింది సుందరమ్మ. కాని కన్నీళ్ళని ఆపుకోలేక పోయిందావిడ. అచ్యుతం నిర్ఘాంతపోయాడు—

"నాన్నమ్మా... నాన్నా, చూడు నాన్నా నాన్నమ్మ ఎలా అంటూందో! నాన్నమ్మా నిజంగా నీ మనసులోంచి వచ్చే మాటలేనా ఇవి? నాన్నా చెప్పు నాన్నా... నువ్వు కూడా నన్ను పొమ్మంటున్నావా? నిజంగానే నన్ను వెళ్ళగొట్టేస్తారా? మిమ్మల్ని ఇద్దర్నీ వదిలి నేనెలా బతికేదినాన్నా? నన్నువదిలి మీరు మాత్రం ఉండగలరా? ఏదీ, నా ముఖం చూసి చెప్పు నాన్నా, నన్ను పొమ్మంటావా? నిజంగానేనా?"

అవాక్కయ్యారు సుందరమ్మా, అచ్యుతమూనూ.

"లేదమ్మా, నిన్ను వదులుకోలేను చిట్టి తల్లీ! నిన్ను వదిలి ఉండలేనమ్మా!" శాంతను కౌగిలించుకొని ఏడ్చేశాడు అచ్యుతం.

సుందరమ్మ శాంతను అక్కున చేర్చుకుంది.

కొరడా దెబ్బ తిన్న వాడిలా అయిపోయాడు ధర్మపాదం. శాంత నిర్ణయం అతనికి ఆశనిపాతమే అయింది. అతని కళ్ళలో నీళ్ళు తిరగటం ఎవరూ గమనించలేదు.

"అమ్మాయ్, శాంతా, బొంబాయిలో నా ఆఫీసుకి అర్జంటుగా ఉత్తరాలు రాయాలి. ఒంటరిగా కూచుని రాసుకోవటానికి అనువుగా ఏదేనా గది చూపించు" అన్నాడు ధర్మపాదం.

వెంటనే అచ్యుతమే కలుగజేసుకున్నాడు. "అయ్యో, ఎంత మాటండీ, అంతంత ఈ కొంపలో మీకు గదే లేదనుకున్నారా? రండి ఇలా దయచెయ్యండి" అంటూ అతన్ని ఒక విశాలమైన గదిలోకి తీసుకుపోయాడు.

"ఇదే మీ మకాం. మీ యిష్టమొచ్చినంత కాలం మీరుండొచ్చు ఈ గదిలో" అతన్ని ఒంటరిగా వదిలి అక్కణ్ణుంచి కదిలాడు అచ్యుతం.

ఆ మర్నాడు ప్రాతఃకాల సమయం. అలవాటు ప్రకారం తనే ముందులేచాడు

గొంతు లేని గోడు

—ఆచార్య ఆత్రేయ

నా కవితకు కంఠం పోయింది!
నా మాటలకు మాట పడిపోయింది!
నా ఊహల పలుకులను
తేనె చినుకులుగా చిలికిన
దివ్య గాత్రం క్షణమాత్రంలో
దివంగత మైంది!

తెలుగు నాట నా పాటలను
ప్రతి నోటి మాటగా మార్చిన
గాంధర్వం గగనకుసుమ మైపోయింది!
మృత్యు శీతల హస్తం సోకగానే
మూగ పోయింది!
ఇంక నేనేం వ్రాసినా
ఎవరు పాడినా ఏముంది?
ఘంటసాలా! గాన కళాల వాలా!
నేను చూడలేదు, చూడలేను
నువ్వు లేని నీ వదనాన్ని!
నేను చూడలేదు, చూడలేను
విష్ణువత్తులకు పంపి
ఆ మృత్యువు నాహ్వానించిన
ఆ పంచ భూతాల గేహాన్ని!
కర్మ సంచిత దేహాన్ని!
అందులో ఏముంది — అది పట్టి బొందె

నేడు మాలలు వేసినా
రేపు మంటలు తింటాం!
కానీ నువ్వు వుంటావు
నిన్ను మేమనుదినం వింటాము
నీ గొంతును మాలో గొణుక్కుంటూ
దాని అంతు తెలియక ఆవులిస్తుంటాము.
నిన్ను స్మరిస్తూ నీ మరణాన్ని విస్మరిస్తాము!
అందుకే నువ్వమరుడవు!
నువ్వే కాదు —
నీ స్వరంతో — నీ గానామృతరసంతో
నా లాంటి కవుల నెందరినో
అమరులను చేశావు!
మా మాటలకమృతం పోశావు
అవి అఖిలాంధ్ర ప్రజలూ పంచుకునే
గీతలుగా సంగీతాలుగా
అందించావు — అందరిలో నిండావు!
అందుకే నువ్వు "అమరుడవు"
కనపడ కుండా వినపడటం
నాకలవాటు చేశావు
కన్నీళ్ళు కళ్ళకే గానీ
చెవుల కడ్డం రావు
అందుకే నువ్వు అమరుడవు!
ఈ పాడు లోకానికెన్ని

మేలుకొలుపులు పాడావు
ఈ రాతి గుండెల కెన్ని
రాగాలు నేర్పావు
గొంతునే బంగారు గని చేసి
కోరినవారికి లేదనక
త్రవ్వి త్రవ్వి దానం చేశావు!
పదివేల పై చిలుకు
పాటలంటే మాటలా
నీ గాత్రం పలికిన మంత్రాలు,
మాధుర్యాలు!
మాకు నువ్విచ్చి వెళ్ళిన వరాల వరాలు!
పాట పాటకు ఒక పూట
ఆయుర్దాయాన్నదనంగా
బ్రహ్మయ్య నీకివ్వగలిగితే
ఇంకెన్నేళ్ళుండే వాడివి
ఈ మృత్యువు తలదన్నే వాడివి!
కాని దేవుళ్ళివ్వరు
వాళ్ళు పట్టి పిసినిగొట్లు
మానవులంటే వాళ్ళకు కనుకుట్టు
అందుకే —
ఉన్నట్టుండి పోయావు
పోయినా వున్నట్టే వున్నావు
ధ్వని ఉండేంతవరకూ వుంటావు!

అచ్యుతం. ఉదయాన్నే ఆ చల్లనివేళ కాస్త దూరం పడవటం అతనికి అలవాటు. ధర్మ పాదాన్నికూడా తీసుకువెళ్ళాలనే కోరిక కల్గిందతనికి. ధర్మపాదం గది దగ్గరకెళ్లి తలుపు తోశాడు.

తలుపు తోసిన అచ్యుతం ఖాళీగది చూసి నిర్ఘాంతపోయాడు! మంచంమీద ధర్మపాదం లేడు! మంచంమీద సరిగ్గా మధ్యకి తోలు పెట్టె ఉంది. దానిమీద ఓ కాగితం. ఏదో రాసి ఉంది దానిమీద.

ధర్మపాదం వ్యవహారమూ, అతను మంచం మీద ఆ పెట్టె ఉంచిన-తీరూ చాలా చిత్రంగా తోచాయి అచ్యుతానికి — కుతూహలం కొద్దీ మంచం దగ్గరకెళ్లి ఆ పెట్టె మీదున్న ఉత్తరాన్ని తీసి చూశాడు. అది ధర్మపాదం రాసిన ఉత్తరం. గబగబ ఆత్రతగా చదవ సాగాడు.

అన్నయ్యా —

నా ఉనికి నీకు తెలియనివ్వ కూడదను కున్నాను. అందుకే వేషం బాగా మార్చాను కాని "పరాయివాడి" సొమ్ము తినుకోవనే భయంతో నా నిజస్వరూపం బయట పెట్టేశాను మరి! మంచంమీది పెట్టెలో ఇరవై వేల రొక్కం ఉంచాను. వేరే మూడు లక్షలకి చెక్కురాసి ఉంచాను నీపేర. అది కూడా పెట్టెలోనే ఉంది. ఇదంతా ఎలా సంపాయించానో, ఇన్నేళ్ళూ ఎలా జీవించానో చెప్పదల్చుకో లేదు అనవసరం కూడా.

నేను చేసిన పాపాలకు ప్రాయశ్చితం లేదని తెలుసు అయినా నా సంతృప్తికోసం నీకు సహాయం చెద్దామనీ, నా బిడ్డను తీసుకు పోదామనీ (స్వార్థంతో) వచ్చాను. కానీ—

భగవంతుడు ఎవరికి తగిన శిక్ష వాళ్లకు విధిస్తాడు. ఆనాడు 'నీది' అనుకున్న నీ ప్రేయసిని మాయచేసి అపహరించాను. కాని ఈనాడు నాకేం జరిగిందో చూశావుగా! 'నాది' అనుకుని కొండంత ఆశతో వేనొస్తే — నా కన్న బిడ్డనే నాకు కాకుండా చేశాడు దేవుడు.

మంచి మనిషివి నువ్వు అన్నయ్యా! నీ మంచితనం ఊరికనే పోదు. అందుకే భగవంతుడు నన్ను పంపేడేమో! ఈ రోజు నుండీ నీకు మంచి రోజులు ఆరంభం!—

నాగురించి చింతించకు. వెతకటానికి ప్రయత్నించకు. ఎంత తమ్ముడినైనా పుణ్యాత్ముడివైన నీ ఎదురుగా ఉంటూ జీవించే అర్హత నాకులేదు. నీ తమ్ముడినని చెప్పకునే అర్హత ఎప్పుడో పోగొట్టుకున్నాను. అందుకే ఎలా వచ్చానో, అలాగే వెళ్లిపోతున్నాను. నా చిట్టితల్లికి కలుషితమైన నా జీవితం గురించి చెప్పకు—ఇదే నే కోరేది!

వస్తా, శలవు.
నీ తమ్ముడు, శేఖర్"

ఒక్క ఉదుటున గదిలోంచి బయటకు పరుగెత్తాడు.

"తమ్ముడూ, శేఖర్!" గట్టిగా అరుస్తూ పిచ్చివాడిలా పరుగు తీశాడచ్యుతం—

తమ్ముడి జాడలేదు—"తమ్ముడూ, శేఖర్! తమ్ముడూ శేఖర్!!" అంటూ గట్టిగా అరుస్తూ అలా ఎంతదూరం పరుగెత్తాడో పాపం. అతని అరుపు మాత్రం ఆ కొండల మధ్య ప్రతిధ్వనించింది!—

భగవంతుని గుణములు—



బులుసు వేంకటరమణయ్య • ధర్మపథం

భగవంతుడనే మాటకు దేవుడని అర్థం. ఆ దేవుడు షడ్గుణైశ్వర్య సంపన్నుడు—అనగా ఆరు గొప్ప గుణములతో కూడి ఉన్నవాడని అభిప్రాయం. ఆ గుణాలు—జ్ఞానం, ఐశ్వర్యం, శక్తి, బలం, వీర్యం, తేజస్సు అనేవి.

ఈ ఆరు గుణాలూ దేవునియందే కాకుండా ఆయనయొక్క అవతారమూర్తులయందున్నూ ఉంటాయి. శ్రీకృష్ణుడు భగవదవతారమూర్తి కాబట్టి అతనియందున్నూ ఈ గుణాలు కాన వస్తున్నవి. ఆయన గీతలో భగవానుడని పేర్కొనబడియున్నాడు.

తెలుగులో భగవంతుడు, భగవానుడు అని రెండు పదాలూ వాడుకలో ఉన్నవి. దేవుని విషయంలో 'భగవంతు'డనే పదాన్నీ, భగవదవతారములకూ, వ్యాసుడు మున్నగు మహర్షులకు 'భగవానుడు'అని సామాన్యంగా వాడుక.

ఆ గుణాల స్వరూపం ఇది—

1. 'ఇది నిత్యము—ఇది అనిత్యము' అనే వివేకంతో కూడిన చైతన్యబోధకు సంబంధించినది జ్ఞానం. దానిమూలంగానే సర్వమూ బోధపడుతుంది.

2. ఈశ్వరుడు సర్వస్వతంత్రుడు. సమస్తమునకూ కర్త—అట్టి స్వతంత్ర కర్తృత్వానికి సంబంధించిన గుణమే ఐశ్వర్యం.

3. శక్తి అనేది బ్రహ్మయొక్క ప్రకృతి. దాని సర్వతోముఖభావమే జగత్తు రూపంగా వెల్లడి అవుతూ ఉంటుంది.

4. దేవుడు సర్వకాల, సర్వావస్థల

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

పి. పద్మావతి — ఒంగోలు.

నాకు వివాహమై 2 సంవత్సరాలు అయినది. 8 నెలలవాడు అబార్షన్ అయినది. 3 సంవత్సరాలు దాటితే పిల్లలు పుట్టరని మావారు అంటున్నారు నాకు ఎక్కువగా బియ్యం తినే అలవాటువున్నది.

వివాహమయిన 3 సంవత్సరములకే పిల్లలు పుట్టకపోతే నిరాశ చెందటం అనవసరం. అయినా మీరు లేడీ డాక్టరుగారిదగ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలి. వారు (డి + సి.) చేయుటం ద్వారాను, లేక ఇతర మందుల ద్వారా మీకు సహాయపడగలరు. మీ శ్రీవారిని కూడా పరీక్ష చేయించుకోమనండి. ఇది ఎంతో అవసరం.

ఎస్. ఇ. — ధర్మవరం.

నాకు కొన్ని నెలలుగా గుండెలో నెప్పి వస్తున్నది. అరికాళ్లు, అరచేతులు మంట పెడతాయి. నా వయస్సు 29 సంవత్సరాలు. .. .

మీరు ఎక్కువగా ఆలోచించటం మానాలి, కొద్ది కొద్దిగా ఆహారం, రోజుకి ఎక్కువసార్లు తీసుకోవాలి. కారం, పులుపు తీసుకోకూడదు. పాలు, పళ్లు ఎక్కువ ఎక్కువగా వాడితే మంచిది

'అల్బిటిక్స్' మాత్రలు రోజుకి మూడు చొప్పున ఒకనెలరోజులు వాడండి. కాపంచి ఆకు దొరికితే రసం తీసి ప్రతిరోజూ త్రాగితే మంచిది.

యం. సరస్వతీ సత్యనారాయణరావు—నెల్లూరు.

మా బాబు వయస్సు 1 సంవత్సరం 8 నెలలు. వాడికి 8 వ నెలలో 'న్యుమోనియా' వచ్చినది అప్పటినుండి నెలకి 2 సార్లు దగ్గు, జలుబు, ఆయాసం వస్తున్నది. .

మీ బాబుకి, 'మాంటో టెస్టు' — 'ఎక్స్‌రే టెస్టు', మల పరీక్ష, నెత్తురు పరీక్ష చేయించి చంటిపిల్లల వైద్యులకు చూపించండి ''ప్రైమరీ కాంప్లెక్స్' అయినప్పుడు ఇలా రావటం జరుగుతుంది.

ఆర్. లక్ష్మి — విజయవాడ.

నా వయస్సు—19 సంవత్సరాలు బుతుక్రమం వచ్చే ముందు 2, 3 రోజులనుంచి కొద్దిగా జ్వరం వచ్చినట్లు వున్నది దగ్గువస్తున్నది. రెండుసార్లు నోటినుంచి రక్తం వచ్చింది

మీరు వెంటనే చెస్టు ఎక్స్‌రే తీయించుకొని కఫం పరీక్ష చేయించుకోవాలి ఈ పరీక్షల ఫలితాన్ని బట్టి వైద్యం చేయించుకోవాలి

జి. రమాలక్ష్మి — హైదరాబాదు.

నా వయస్సు 17 సంవత్సరాలు చాలా 'వీక్'గా వుంటాను ఎన్నో మందులు వాడాను.

మందులు—అంటే 'టానిక్'లు ఎంతవరకు పని చేస్తాయున్నది—వివాదాంశము

మనిషి యొక్క నిర్మాణము—ఆహారము మీద, శరీర తత్వము మీద, అలవాట్లమీద, ముఖ్యంగా కుటుంబములోని ఇతరుల శరీర నిర్మాణాన్ని బట్టి వుంటుంది. 'టానిక్'లు వాడితే అందులోని 'ఆల్కహాల్' ప్రభావం వల్ల మరింత ఆకలి అవుతుంది కాని దానికి తగిన పోషకపదార్థాలు ఆహారంలో లేనప్పుడు ఎంతమంచి 'టానిక్, అయితే మాత్రం ఏం చేస్తుంది ?

అయినా ఎవరైనా— జీవితాంతము టానిక్‌ల మీద ఆధారపడగలరా ? క్రమేణా 'టానిక్'లలో వున్న పదార్థాలను ఆహారంలోనే తీసుకోవచ్చుగా !

టి. ఆర్—ఏలూరు. (రామచంద్రరావుపేట)

నాకు వివాహమై 8 సంవత్సరాలు అయినది. పిల్లలులేరు నాకు ఇంతవరకు 3 సార్లు డి. సి. చేశారు. మా వారిని కూడా పరీక్షచేసి వారికి లోపం లేదన్నారు

. .. మీకు డి. సి. మాత్రమేచేసి మిగిలిన పరీక్షలు, చెయ్యకపోవటం ఆశ్చర్యంగా వున్నది. 'ట్యూబ్ టెస్టింగ్' మొదలగు పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుని సలహా ప్రకారం— మీలోని ఇతర లక్షణాలను బట్టి— 'ఈస్ట్రోజన్— ప్రొజెస్టిరన్' వాడాలి

పి. ప్రమీలా రెడ్డి — కర్నూలు.

మా బాబుకి 7 సంవత్సరాలు వాడికి 1½ సంవత్సరంనుంచి ప్రతి ఆరు నెలల కొకసారి ఏదో ఒక ఎముక 'ఫ్రాక్చర్' అవుతున్నది

ఈ రోగం పుట్టుకతో వచ్చేది. దీనికి పెద్దగా ఎవరూ వైద్యం చెయ్యలేరు. వయస్సు వచ్చినకొద్దీ ఇలా తరచూ ఫ్రాక్చర్ కావటం తగ్గుతుంది వీటికి నోర్పు వహించటంకన్న ప్రస్తుతం చేయకలిగిందిలేదు.

భవాని— హైదరాబాద్

ప్రతిరోజూ ఒకటి, రెండుసార్లు పడుకొనిలేస్తే కళ్లు, బైర్లు కమ్మినట్లుగా వుంటాయి. అంతా నల్లగా కనిపిస్తుంది .

★ ఇలా చాలా మందికి జరుగుతుంది. దీనిని ''పాస్చ్యురల్ హైపోటెన్షన్'' అంటారు. నెత్తురులో హిమోగ్లోబిన్ తగ్గి అనీమియా వచ్చినవారికి ఇలా తరచూ వస్తుంది. శరీరపు ఆరోగ్య స్థితి, పోషక పదార్థాల లోపం వల్ల కూడా ఇలా జరుగ వచ్చును.

'ఫెర్రస్‌లేట్', విటమిన్ 'సి'— 'మార్విటా' మొదలగు మందులు వాడండి. వ్యాయామం కొంచెమైనా అవసరం. ●

యందున్నా సృష్టిని చేస్తూనే ఉంటాడు గదా! అది ఆయనకు ఒక విలాసం. అందువల్లనే సృష్టిక్రియవల్ల ఆయనకు ఎటువంటి శ్రమయు కలుగదు. ఈ రీతిగా శ్రమ లేక పోవడమే బలం.

5. ఎల్లప్పుడును నిర్వికార స్థితిలో ఉండి, ఎట్టి మార్పులు లేక, ఒక్కరీతిగా ఉండడమునకే వీర్యమని పేరు.

6. ఇతరుల సహాయాన్ని అపేక్షించకుండా, అసహాయశూరుడై తానొక్కడే అన్ని పనులనూ చేసుకొనగలుగుటయే తేజస్సు.

లోకంలో మహాపురుషులు లేకపోలేదు. ఒక్కొక్కరియందు ఒక్కొక్క గుణమే ఉంటుంది. లేదా కొందరిలో పలు గుణాలలో కొన్నిమాత్రం ఉండవచ్చును. కాని—

ఈ ఆరు గుణాలూ ఉన్నవాడు భగవంతుడు ఒక్కడే అని గ్రహించవలసి ఉన్నది.

"నీకో శుభవార్త తెచ్చేను" అన్నాడు శ్రీపతి లోపలి కడుగు పెడుతూనే భార్యతో.

"ఏమిటది" అంది అపర్ణ మెరిసే కళ్లతో.

"అబ్బో! అంత సులువుగా చెప్పేస్తానేమిటీ! ఏదో ఊహించు చూద్దాం" అన్నాడు ఊరిస్తూ.

"ఏమిటి చెప్మా! ఆఁ తెలిసింది తెలిసింది. మా అన్నయ్యకి కూతురు పుట్టిందని ఉత్తరం వచ్చింది" అంది దృఢంగా.

చిన్నగా నవ్వి "మీ అన్నయ్యకి కూతురు కాకపోతే కొడుకు పుడతాడు. ఎవరో ఒకరు పుట్టటం మానేస్తారా! కాని ఉత్తరం మాత్రం అక్కడనించి కాదు" అన్నాడు.

"ఓ! అయితే వచ్చింది ఉత్తరమేనన్న మాట. మరేం మా అమ్మమ్మ వస్తున్నానని వ్రాయించింది" అంది కాఫీ అందిస్తూ.

"ఊఁ! పదిహేను రోజుల క్రిందటే మాపి వచ్చిన అమ్మమ్మకోసం బెంగ పెట్టుకుంటున్నావు గాని ఆ ఉత్తరం మాత్రం కాదు" అన్నాడు శ్రీపతి వేడివేడి కాఫీ చప్పరిస్తూ.

"ఓహో! తెలిసేసింది! నా ఫ్రెండ్ లీలారాణ్ ఉత్తరం వ్రాసింది" అందామె అదేపన్ని నిశ్చయంతో.

"పర్ణా! నీ ఫ్రెండు లీలారాణ్ కాకపోతే నారాయణరావో, గిరిజాకుమారో ఎవరో ఒకరు ఎప్పుడూ ఉత్తరం రాస్తూనే ఉంటారు కదా అదో గొప్ప విషయమా!" అన్నాడతను బిగ్గరగా నవ్వుతూ!

తను తెలుసుకోక పోయినందుకు కాదుగాని, భర్త అలా నవ్వుతున్నందుకు కోపం వచ్చింది అపర్ణకి. బుంగమూతి పెట్టి మీరు "చెప్పకూడదేమిటీ" అంది ఉడుకు మోత్తనంతో.

"మరొక ఛాన్సిచ్చాం. ఈసారి గూడ తప్పితే అప్పుడు మేం చెప్పేస్తాం" అన్నాడు విషయం తేల్చకుండా.

"ఈసారి మీరే చెప్పక్కర్లేదు. ఇంకా తెలుసుకోలేక పోడానికి నేనేమంత తెలివి తక్కువ దాన్ననుకున్నారా! నా నవలో, కథో ప్రచురిస్తున్నామని సంపాదకులు ఉత్తరం వ్రాసేరు" అంది తొణుకు బెణుకు లేకుండా!

"సంతోషించేంలే తెలివికి" అన్నాడు. గర్వం ధ్వనిస్తోందా కంఠంతో, తనో గొప్ప రచయిత్రి భర్తనని.

ఆయన అభిమాన మలాటేది, తన రచనలు మొదట్లో వరుసగా నాలుగు ప్రచురణ కవర్లమని తిరిగి వచ్చినపుడు తను దాదాపు

రచనలు విరమించుదామని అనుకున్నప్పుడు ఆయనేమన్నారు. "పర్ణా! కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. నీ రచనలలో సత్తు ఉంది ఏవో రెండు రచనలు తిరిగి వచ్చేయే అనకో ఇంత విచారిస్తారా! ఈసారి కథ వ్రాయి, తప్పకుండా ప్రచురింప బడుతుంది" అని తనకి నచ్చచెప్పి వ్రాయించేరు. ఆయన ఆశీర్వాద బలం, చాలా రచనలు ప్రచురింప బడడమే కాకుండా పోటీకి పంపిన రచనలకు కూడా ప్రైజులు వచ్చేయి, ఇప్పుడు శ్రీపతి మాటలు వింటూంటే చిన్నప్పుడు "పాపా! నువ్వు పాసుకాకపోతే ఈ పి యు. సి. ఆంధ్రా యూనివర్శిటీలో ఒక్కడు పాసవ్వలేడు" అన్న నాన్నగారి మాటలు గురుకు వచ్చేయి "ఔను నాలోఉన్నది నా శక్తికాదు నామీద రెండు ప్రభావాలు పనిచేసి నన్ను శక్తివరురాలినవనిపిస్తున్నాయి. నాలో శక్తి లేకపోయినా శక్తి ఉన్నాదనే నాన్నగారి మాటలూ, ఆయన మాటలే నాలో జీవంపోసి నన్ను వ్యక్తిగా చేసేయి" మనసులో గొణుక్కుంది.



"ఏమిటోయ్ మాటలాడుతూ మాటలాడుతూనే ఆలోచనలు చెప్పుకోలేనని ఒప్పేసుకుంటే నేనే చెప్పేస్తానుగా."

"నేను చెప్పుకోలేనని ఎప్పుడో ఒప్పేసుకున్నాను" అంది అపర్ణ ఎర్రబడ్డ ముఖంతో.

"అయితే చెప్పేస్తున్నా విను, మీ బావ గారి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది" అన్నాడు.

"మా బావగారి దగ్గర్నించా! అంటే మీ అన్నయ్య దగ్గర్నించేనా, అయితే నా బావ గారంటారేమిటి? మీ అన్నయ్యనక. 'పి ముక్కేదంటే ముఖం చుట్టూ త్రిప్పి చూపించినట్టు.' అయినా మీ అన్నయ్య దగ్గ ర్నించి మీకు ఉత్తరంవస్తే అది నాకు శుభ వార్తెలా గౌతుందండీ!" అంది అపర్ణ.

"పోనీ! నాకు కాకుండా ఆ ఉత్తరం నీకే వస్తే" అన్నాడు అర్థోక్తిలో.

"ఏమిటీ! అక్కయ్య వ్రాసిందా!" అంది కుతూహలంగా

"ఏం! మీ అక్కయ్యేగాని మా అన్నయ్య ఉత్తరం వ్రాయడానికి తగడనా నీ ఉద్దేశ్యం" చిరుకోపం నటిస్తూ అన్నాడు శ్రీపతి.

"ఏమిటీ! బావగారు నాకు ఉత్తరం వ్రాసేరా! ఏమని" అంది త్రుళ్లిపడి.

"అదీ నేనే చెప్పాలిగాబోలు, చదువు నీకే తెలుస్తుంది" అన్నాడు, కవరామె ఒళ్లో పడేస్తూ.

బావగారు తనకి ఉత్తరం వ్రాయవలసిన విషయం ఏమొచ్చింది చెప్మా! ఏ నవలలపోటీ లోనో ఆయనకి మళ్లా ఫస్టు ప్రయిజు రాలేదు కదా! అలాటివేవన్నా ఉన్నా తన తమ్ముడికే వ్రాస్తారే. మరేమై ఉంటుంది చెప్మా! అతనిది అందరితోనూ చాలా చనువుగా మాట్లాడే స్వభావమయినా తను ఒత్తిగించు కుని మొహమాట పడుతూ తూచితూచి మాట లాడుతుంది కనక తనతో అతనూ అలాగేమాట లాడుతారే! అలాటిది ఇవాళ ఉత్తరంలో ఏం వ్రాసుంటారు? ఉత్తరం తెరచి చూచింది.

సౌ. అపర్ణను

ఆశీర్వదించి వ్రాయునది. అన్ని పత్రికల లోనూ ప్రచురింపబడుతున్న నీ కథలూ సీరి యల్సూ చూస్తూనే ఉన్నాను. చాలాబాగు న్నాయి. నువ్వింత వృద్ధిలోకి వస్తావని కలలో గూడ ఊహించలేదు. నేను "వెలుగు" పత్రిక స్థాపిస్తున్నాను. ప్రతి పత్రికలోనూ నీఆర్టికల్ కనీసం ఒకటేనా ఉండాలి తిరుగు టపాలో ఆర్టికల్ పంపగలవు. ఇట్లు,

ప్రభంజన్.

ఉత్తరం చదివి తనకి తెలీకుండానే

గతించని గతాలు

నిట్టూర్పు విడిచింది అపర్ణ. "ఇదేనా శుభవార్త" గొణిగింది మెల్లిగా, "కాదా మరి, ఎక్కడేనా రచయితలు సంపాదకునికి కథలు పంపిస్తారు. వేసుకుంటే చాలనివరితపిస్తారు. అలాటిది సంపాదకుడే స్వయంగా నీ ఆర్టికల్స్ ప్రతి పత్రికలోనూ వేస్తానని కోరితే అది రచయితలకు శుభవార్త కాక మరేమిటి? చూసేవా! అన్నయ్యకి నీ మీదెంత గురో! నెల నెలా కనీసం ఒకటేనా ఆర్టికల్ తీసుకుంటాడట. అన్నట్టు నీకు చిత్రలేఖనంగూడా వచ్చుగదా! ఏదైనా ఆర్టుగీసి పంపిస్తే వేసుకుంటాడేమో! ఇంకా ఏమేం పంపిస్తే బాగుంటుందో" అని ఇంకా ఏదో చెప్పేకు పోతున్నవాడల్లా ఒక్కసారి అపర్ణ వేపు తిరిగి "అరే! ఏమిటలా ఆలోచిస్తున్నావు? ఓ! క్రొత్త పత్రికలో మొట్ట మొదట ప్రచురింప వలసిన కథ కదా మరి. మాంచి బాగా ఉన్న ప్లాటు తీసుకోవాలనా? చాలా మంచి కథ వ్రాయేం" అంటూ పిల్లలో సహా వీధిలోకి దారితీసేదు శ్రీపతి.

"హు! వెధవలోకం" అనుకుంది అపర్ణ కసిగా, ఏప్రయత్నమేనా వరుసగా రెండు మూడుసార్లు ఫలించకపోతే ఆ వ్యక్తి చేతకానిదని కాకుల్లా పొడుస్తారందరూ. కాలం కలిసివచ్చి వరుసగా రెండు ప్రయత్నాలుఫలిస్తే ఆ వ్యక్తే నేర్పరి, తెలివైనది, శక్తివరురాలు అంటారు.

అదే! ఆరేళ్ళ క్రిందట వాలుగైదుసార్లు ఏ పత్రికకి పంపినా తన రచనలు తిరిగివచ్చేవి. అప్పటికే తన బావగారు గొప్ప రచయిత. తమ్ముడ్ని చూడడానికి ఆయన కుటుంబంతో సహా వచ్చేరు. ఇదే హాల్లో ఇదే కుర్చీలో కూర్చుని ఏవో కాగితాలు చదువుతున్నారొకనాడు బావగారు. ఏదో చదువుతున్నారనుకొని తెచ్చిన కాఫీ గ్లాసు చప్పుడయ్యేటట్టు టేబుల్ మీద పెట్టి వెళ్ళిపోతూంటే తన వేపు చూసి చిన్నగా నవ్వుకున్నారు. తరువాత మరికాస్సేపటికి అతనూ, తోటికోడలూ, ఆడబడుచూ (తల చెడినావిడ) అదే హాల్లో ఏదో విషయం చర్చించుకుంటూ నవ్వుకోడం వినిపించింది. కుతూహలం ఆగక వాళ్ళ సంభాషణ వినడానికి ప్రయత్నించింది అపర్ణ.

"ఇలాంటి వాళ్ళందరూ రచనలు చెయ్యబట్టే ప్రపంచమిలా తిరగబడుతోంది!"

అంటున్నారు బావగారు.

"కథలు బాగా రాయాలన్నా పూర్వజన్మ సుకృతం ఉండాలి. ఏదో మీరు వ్రాస్తున్నారని ఈసుకోనం వ్రాస్తే ఆ కథలిలాగే ఉంటాయి." తోటికోడలు గొంతు. "అయినా నీ కథల్లా తనెలా వ్రాయగలదురా ప్రభా! కలకత్తా, బొంబాయిలలో పనిచేయడంవల్ల సంపాదించిన లోకజ్ఞానం, మన అమ్మ పెంపకంలో విజ్ఞానం అందరికీ, సాధ్యమా! నేనూ రాస్తాను కథలు ఎవడేనా వేసుకునే వాడుంటే." ఆడబడుచు గొంతుకలో వ్యంగ్యం, బయటనించి వింటున్న అపర్ణకేదో అనుమానం తగిలింది. ఇందాక బావగారు చదువుతున్న కాగితాలకీ ఇప్పుడు వీళ్ల విమర్శలకీ ఏమైనా సంబంధం ఉందేమోనని హాల్లోకి వెళ్లింది. ఒక్కసారిగా వాళ్ల మాటలాగిపోయేయి. టేబిల్ దగ్గరున్న, ఇందాక ఏ కుర్చీలో కూర్చున్నారో అదే కుర్చీలో బావగారు కూర్చుని ఉన్నారు. సోఫాలో వాలి ఉన్నాది తోటికోడలు, కింద చాప పరుచుకొని పడుక్కున్నారు ఆడబడుచు, సరాసరి టేబిల్ దగ్గరకువెళ్లి ఆ కాగితాలేమిటోనని చూసింది అపర్ణ, అది కొద్ది రోజుల్రకిందట ఒక పత్రికకు తను పంపిన కథానిక.

"ఏమిటలా చూస్తున్నావు, నీ కథే. తిరిగి వచ్చింది." అంది తోడికోడలు చిన్నగా నవ్వుతూ, అది నవ్వుకాదు, ఇది నీ పరాజయం సుమీ అని ఎత్తి పొడవడం, అయినా తన కథలు తిరిగివచ్చేస్తే ఆవిడకెందుకో అంత సంతోషం. "నాకు వచ్చిన కవరు నా అనుమతి లేకుండా ఎవరు చించేరు" కోపంతో కొంచెం బిగ్గరగానే అంది అపర్ణ.

"నేనే చింపేను. మరదలుగారి రచనలు కూడా లనిపించింది ఏ పత్రికలోనో పడితే చూసే భాగ్యం మాకెలాగూ లేదుగదా! పోని వాళ్లా పంపేముందయినా అందరికీచూపించవు రహస్యంగా పంపేస్తావు, అంచేత చింపవలసి వచ్చింది" అన్నారు బావగారు అపర్ణ ముఖం లోకి చూస్తూ.

'ఏ పత్రికలోనో పడితే చూసే భాగ్యం లేదూ' అంటే 'తన రచనలేమీ బాగుండవు, అంచేత సంపాదకులు తీసుకోరని చెప్పడమేగా ఆయన ఈనాడు గొప్ప పేరుపడ్డ రచయిత కావచ్చు. మొదట్లో తన కథలెలా ఉండేవి బాగుండేవే అనుకో, అది కొందరి అదృష్టం. తనో గొప్ప కథకుడైనప్పుడు తన రచనలను ఎత్తి పొడవకపోతే "ఈ యా మార్పులు చేస్తే నీ కథ ప్రచురణకు బాగుంటుందమ్మా' అని మాటవరసకేనా అంటే తనెంత సంబరపడి ఉండేది. అసలు తన ఇష్టంలేకుండా కవరు చింపడమే మొదటి తప్పు. ఛీ! ఏంమనిషి, ఎదుటివాళ్ళను మానసికంగా హింసించడంలోనేనా అతని ఆనందం! తను అతనంత బాగా రచనలు చెయ్యక పోవచ్చు. ఆ విషయం మనసులో అనుకుంటే పోయేదిగా. అందరితో చెప్పి నవ్వులాట చెయ్యడంవల్ల అతనికేం కలిసొచ్చింది. ఇలా మనసు పరిపరి విధాల ఆలోచిస్తూంటే అక్కడ నిలవలేకపోయింది. యాంత్రికంగా వచ్చి గదిలో మంచం మీద వాలిపోయింది.


* * *

నుదుటిమీద చల్లని చెయ్యిపడి మగతగా తెలివి వచ్చింది. ఎదురుగా శ్రీపతి "మీరు వచ్చేశారా" అంటూ లేవబోయింది. గాని శరీరం తన స్వాధీనంలోలేదు. "అరే! లేవకు, జ్వరం వచ్చింది. ఒళ్ళు వేడిగా ఉంది. ఇప్పుడే డాక్టరుగారు వస్తారు. మందిస్తారు." అన్నాడు ఆప్యాయంగా.

మరో పది రోజులు పోయిన తరువాత "పర్ణా! ఈ మధ్యనేమీ కథలు పంపడం లేదేమిటి అడిగేడు శ్రీపతి."

"ఎందుకండీ! నా కథ ఎలాగూ బాగుండవు, పంపినా స్టాంపుల దండుగేగాని మరేంలేదు" నీర్సు నమిలింది తను. "మతి లేకపోతేసరి, నీ కథలు బాగుండవా! కాలం కలిసిరాక నీ ప్రయత్నాలు ఫలించడంలేదుగాని నీ రచనలలో చేవ లేకగాదు, వెంటనే రచనలు చేసి పత్రికలకి పంపు, నీ ప్రయత్నాలు ఫలిస్తాయి.' వినువులో కూడిన ఆజ్ఞ.

ఆహా! ఒక్కతల్లికన్న బిడ్డలైనా ఇద్దరికీ ఎంత తేడా! ఏమీశక్తిలేని ప్రతిమలో కూడా శక్తిపోయడం ఒకరి స్వభావమైతే, పూర్తిగా శక్తి పూరితమైన దాన్ని గూడ నిర్వీర్యం చెయ్యడం మరొకరి స్వభావం. నిజానికి తనలో శక్తిలేదు. ఆ సంగతి తనకి తెలుసు. కాని ఆయన వ్రాయమన్నప్పుడు కథలు వ్రాయక పోతే ఆయన చిన్నబుచ్చుకోరూ! ఆవేశంలో అరడజను కథలు వ్రాసింది వరుసగా. పొల్లు పోయిన రచన ఒక్కటీలేదు. మొదటిసారి తన రచన ప్రచురింపబడి నప్పుడు తన భర్త ఎంత గర్వపడ్డారనీ, ఏడిపించి ఏడిపించి గాని చెప్పలేదు నీ రచన ప్రచురింప బోతున్నారని. అదిగూడా తిరిగి వచ్చేసిందన్నారు. మళ్ళా ఒక పూటల్లా తనని విచార సాగరంలో ముంచేసి తరువాత నీకథ పడబోతోందని చెప్పి, ఆనందసాగరంలో తోసేసేరు. ఆ రాత్రి తెల్లవార్లూ తనకి నిద్దర పట్టలేదు, ఏవో ఆలోచనలు, ఇంకా చాలా కథలూ గేయాలూ రాసెయ్యాలి. అన్నట్టు నవలగూడా వ్రాస్తే, అవును మరి పోటీకి పంపిస్తే బాగుంటుంది. తెల్లారి శ్రీపతిలేచి తనకళ్లు ఎర్రగా ఉండడంచూసి "నీతో చాలా కష్టం పర్ణా! ఆనందం వచ్చినా, దుఃఖం వచ్చినా ఆపుకోలేవు. కథతిరిగి వచ్చిందని ఆ రోజు జ్వరం పెట్టుకున్నావు. (కథ తిరిగి వచ్చినందుకే జ్వరం పెట్టుకున్నాదని ఆయన భ్రమ, అసలు సంగతి ఆయనకు తెలుస్తేగా.) ఇవాళ కథ పత్రికలో పడుతుందంటే ఆనందంలో ఉక్కిరి బిక్కిరై పోతున్నావు చిన్న పిల్లలా నన్నేమనాలి" అన్నారు.



"వేళాపాళా లేకుండా ఏమిటి నిద్ర" భర్త కుదుపుతో ఈ లోకంలో పడింది. తరువాత భోజనాలూ మొదలైన కార్యక్రమం, పర ధ్యాన్నంగానే పనిచేస్తోంది తను, ఆ రాత్రి గూడ తనమనస్సు తీవ్రమైన ఆలోచనలతో నిండిపోయింది. కేవలం తన్ను వెక్కిరించడమే ధ్యేయంగా పెట్టుకొన్న వ్యక్తికి తన రచనలు పంపడమా! ఏమో ఎప్పుడేలోపం కనిపిస్తే ఎలా పరిహసిస్తారో! పంపకపోతేనో! ఎందుకు పంపలేదని ఆయన అడగకపోరు. ఎలా సమా ధానం చెప్పడం? భగవాన్! నన్నెందుకిలా పరీ క్షిస్తున్నావు, బావగారికి నామీదెందుకంత కృప కలిగింది? తను క్రొత్త పత్రిక స్థాపిం చేరే అనుకో, రచయితలు కరువా! రచనలకు కొదవా! రచనలు పంపుమని తనకే ఎందు కలా ఉత్తరం వ్రాయాలి.

తెల్లారి టేబిల్ మీద రెపరెపలాడుతున్న ఇన్‌లాండ్ కవర్‌మీద పడింది శ్రీపతి దృష్టి. ఏమిటోనని చూసేడు.

శ్రీ బావగారికి

అపర్ణ అనేక నమస్కారములు. మీరు

గతించని గతాలు

కోరిన విధంగా నా రచనలు మీకు పంపలేనం దుకు విచారిస్తున్నాను. అందుకు నన్ను క్షమించవలెను మీరు కోరిన విధంగా నేను ఆర్టికల్స్ పంపినట్టయితే మరదల్నన్నే అభి మానంచేత అవి ఎలాటివైనా మీరు ప్రచురి స్తారు. సంపాదకులకు మంచికథలు ఎన్నుకుం దికి స్వాతంత్ర్యం పూర్తిగా ఉండాలి ఆ స్వాతంత్ర్యంలేని పక్షంలో పత్రిక ఎక్కువ జనాదరణ పొందడానికి అస్కారం తక్కువ. మీకు నా మీద ఉన్న దయకు కృతజ్ఞురాలిని. మీ 'వెలుగు' పాఠకులకి వెలుగు కావాలని ఆశిస్తున్నాను.

చిత్తగించవలెను
ఇట్లు,
అపర్ణ.

"పర్ణా! ఏమిటీ ఉత్తరం," ఇల్లు దద్దరిల్లేలా అరిచేడు శ్రీపతి. సమాధానం రెడీగానే ఉంచుకుంది అపర్ణ. వంటింట్లోంచి చెయ్యి తుడుచుకుంటూ వస్తూ, "అంతేనండీ! మరి! సంపాదకులు బంధుత్వాలకన్నా రచన లకే విలువియ్యాలి" అంది నిరసంగా. "నీ రచనల్లో కొట్టిపారెయ్య దగినవేమీ ఉండవన్న ధీమాతోనేకదా వాడలా రాసేడు. పిలిచి పిల్ల నిస్తానంటూంటే కులం తక్కువన్నట్టుంది నీతో" విసుగు, కోపంతోకూడిన స్వరం. సమాధాన మియ్యలేదపర్ణ, "రచనలకే విలు విచ్చినా నీ రచనలలో పనికిమాలిన దొక్కటి చూపించు, పోనీ అలా అన్న వాడ్నొకడ్ని చూపించు" అన్నాడు. బాధగా నవ్వింది అపర్ణ. ఔను ఆయనకేం తెలుసు ఒకప్పటి తన రచనలమీద ఆయన అన్నగారి అభి ప్రాయం, తెలీకపోడమే మంచిది. అనేక వ్యాసంగాలున్న ఆ సంపాదకుడైన రచయిత ఆ మాటలు సులువుగా మరచిపోయి ఉండ వచ్చుగాని తనెలా మరచిపోగలదు. కాని అది తన హృదయంలోనే నిలిచిపోవాలి. తన ప్రాణాతి ప్రాణమైన తన భర్తకసలు తెలియ కూడదు.

వారఫలం
మహేష్

8-3-1974 శుక్రవారం మొదలు
14-3-1974 గురువారం వరకు

మేషం:— వృత్తిలో సాటివారి పోటీ పెరుగు తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలి స్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి నూతన విషయాలను తెల్సు కొంటారు. అనవసమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉం టాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుం టాయి! సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిధునం:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభి స్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుం టుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి

కర్కాటకం.— వ్యాపారంలో అనుకూలవార్త [illegible]ంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు

సింహం :- రావలసిన డబ్బు సమయానికి అందు తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహా రాలు బాగుంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య:- వృత్తి వ్యాపారాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయా లను తెల్సుకొంటారు సాహసముతో కూడిన వ్యవహా రాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

తుల:— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉం టాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం:— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహస ముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాహిత్య కళారంగల్లో మీ కృషి రాణిస్తుంది.

ధనుస్సు:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ప్రయా ణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహా రాలు బాగుంటాయి. వారం ఆఖరులో సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. మీ విలువైన వస్తువులు పోవచ్చును.

మకరం:— వృత్తిలో మానావమానాలు అభి స్తాయి నూతన వ్యవహారాలు బాగుంటాయి ప్రయో జనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్థి

వ్యవహారాలు బాగుంటాయి. మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలిస్తాయి. స్త్రీలకు — సంతోషకరమైన వార్తలను వింటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

కుంభం:— అనవసరమైన శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం:— మీ ఆలోచనలు బాధదాయకంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. ●



భోగి పండుగనాడు ఐదు సంవత్సరాల మా బాబుకి తలంటు పోస్తున్నాను. మా అత్త గారువచ్చి నాతో "అమ్మాయి! ఈరోజు మీరందరు తలంటు పోసుకుంటారు కాబట్టి భోజనాలకు ఆలస్యం కాకుండా వుండేందుకు ఏమి పిండివంట చేయమన్నావే?" అన్నారు. నేను "బాబుకి ఇష్టంకదా సగ్గుబియ్యం, సేమ్యాలు, జీడిపప్పులువేసి పాయసం వండండి మధ్యాహ్నం వేరే ఇంకేమయినా చేసుకుందాం" అన్నాను. ఈ మాటలు విన్న మా బాబు తలంటు వద్దని పేచీ పెడుతున్నవాడే, ఏడుపు ఆపి "అమ్మా! మనకు యింకా పిల్లలు పుడతారా?" అన్నాడు." నాకు నవ్వువచ్చి ఎందుకు అంటే, చెప్పలేదు. ఫామిలీ ప్లానింగు ఉపన్యాసాలు వీడి కెవరు చెప్పారా? అని ఆశ్చర్య పడ్డాను.

తర్వాత మావారు బాబును బుజ్జగించి మిఠాయిలు కొనిఇచ్చి, బాబు! ఇంకా పిల్లలు పుడతారా అని అమ్మని ఎందుకు అడిగావురా?" అన్నారు. వాడికా సంగతి ఎలా తెలిసిందా అని ఆశ్చర్య పడుతూ...

బాబు గబగబా అల్మారా దగ్గరికెళ్ళి, "బాలల బొమ్మల రామాయణం" పుస్తకం పట్టుకొనివచ్చి, అందులో "దశరథుడు" "పుత్రకామేష్టి యాగం"— యజ్ఞ పురుషుడు పాయసం పాత్ర దశరథుడి కివ్వడం భార్యలు తినడం నలుగురు పిల్లలు కౌసల్య, సుమిత్ర, కైకలు ఉయ్యాలలో పరుండపెట్టి బొమ్మ లను చూపించి, "డాడీ! ఇదిగో ఈ బొమ్మ లలో పాయసం తిన్నారు కాబట్టే, వాళ్ళకి నాలుగు అబ్బాయిలు పుట్టారుకదా! మరి ఈ వేళ నువ్వు, నేను, మామ్మ, అమ్మ, తమ్ముడు పాయసం తిన్నాము. మరి మనకు కూడా అల్లాంటి అబ్బాయిలు పుడితే, వాళ్ళను మనం ఆటకపైనాద ఉయ్యాలలో పడుకో పెట్టాలికదా. అందుకని అడిగాను" అన్నాడు పి.- శాస్త్రి వాడికి ఆరేళ్ళు. వూర్ణ (సార్జెన్ ఫిషరీస్,

హైదరాబాద్ నోట్‌బుక్

పేరుబోట్లపాలెం వ్యవహారం :

నాగార్జునసాగర్ కుడికాల్వ పేరుబోట్లపాలెం డిప్కట్ త్రవ్వకంలో జరిగిన అవకతవకల విచారణకు న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామిని నియమించడం న్యాయకాముకులకు ఎంతో సంతోషం కలిగించింది. శ్రీ కుప్పుస్వామి న్యాయ దేవతను సాక్షాత్కరింపు కొన్నట్లు చెప్పే శ్రీ అల్లాడి కృష్ణస్వామి కుమా రులు. న్యాయ సంప్రదాయం, ప్రజాస్వామ్య వ్యవస్థ సంప్రదాయం కూలంకషంగా తెలిసినవారు. ఈయన క్షుణ్ణంగా విచారణ జరిపి, ఇక ముందు ఇలాంటి అక్రమాలు జరగకుండా అరికట్టగల చర్య లను మూడునెలల గడువులోగా సూచించగలరనే జంట నగరాలవారు ఆశిస్తున్నారు.

బస్సులలో ధూమపానం :

పొగత్రాగడం బుద్ధభగవానునికి ముందునుంచి మనదేశంలో ఒకరూపంలోను, 16వ శతాబ్దంలో పొగాకు అమెరికానుంచి వచ్చిన తర్వాత అనేక రూపాల లోను వ్యాపించిందని చరిత్ర చెబుతుంది. బాగుం టుందేగాని, వ్యాపించకుండా బస్సులలో ఈ పొగ వ్యాపించినప్పుడు మాత్రం మహాచిదరవుతుంటుంది. ఈ ధూమపాయుల పక్క ప్రయాణీకుడు తప్పుచ్చ కూడ అనుకోకుండా పొగవదలుతూ, కాళిదాసుని ఉుక్తులు, మేఘంతో సంభాషిస్తున్నట్టు పొగపెట్టి బస్సు కప్పు చూస్తుంటాడు. అసలే కిటకిటలాడే బస్సులలో ఈ ధూమపానపరాయణులు తమ చుట్ట, బీడీ, సిగరెట్లులతో తమ చక్రాంకనాలుచే వైష్ణవ మతమయం చేస్తున్నార అనిపిస్తుంది. ప్రభుత్వం టికెట్టు రహిత ప్రయాణాన్ని నేరంగాచేసి, శిక్షిస్తున్నట్టే బస్సులలో ధూమపానాన్ని నేరంగా శిక్షిస్తే ఎంతబాగుండును!

శిశు సంక్షేమ కార్యాల సమన్వయం :

రాష్ట్ర ప్రభుత్వం తాలూకు వివిధ శాఖలు నిర్వహిస్తున్న శిశుసంక్షేమ కార్యక్రమాలను సమ న్వయ పరచడం అవసరమని విద్యాశాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఫిబ్రవరి 10న రవీంద్ర భారతిలో ఆంధ్ర బాలానంద సంఘం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ బాల రంగస్థలం ప్రారంభిస్తూ అన్నమాటలు త్వరగా కార్యరూపం పొందితే మంచిది. ఈ ఒక్క విషయంలోనే కాదు, వివిధ విషయాలలో శాఖల మధ్య చర్యల సమన్వయం అవసరమనుకుంటాము. బాల నాట్యరంగస్థలాభివృద్ధికి రేడియో అక్కయ్య శ్రీమతి న్యాయపతి కామేశ్వరి, అన్నయ్య శ్రీ న్యాయపతి కామేశ్వరరావు చేసిన కృషిని మంత్రి ప్రశంసించారు. నిజంగా బాలల మనోవికాసం కోసం వారిద్దరూ చేసిన, చేస్తున్న సేవ అపారం.

ఘంటసాల సంగీత పీఠాలు :

తరంపాటు శ్రోతలను మధుర్యగానంతో, పాట కచేరీలతో పరవశులను చేసిన ఘంటసాల వెంక టేశ్వరరావు స్మారకార్థం సంగీతకళాశాలలలో ప్రత్యేక పీఠాలు స్థాపించడం అవసరమని కోరుతూ, హైదరాబాద్ చలన చిత్ర విమర్శక సంఘం ఫిబ్రవరి 11 ప్రెస్ క్లబ్బులో జరిగిన సంతాప సభలో తీర్మానించడం ఎంతో ఉచితంగావుంది. అధ్యక్షత వహించిన శ్రీ జి. ఎస్. వరదాచారి, మంత్రులు శ్రీయుతులు మండలి వెంకటకృష్ణారావు, పల్లా సుబ్బారాయుడు, చలన చిత్ర నిర్మాత శ్రీ తమ్మా రెడ్డి కృష్ణమూర్తి, శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయ శాస్త్రి మొదలయినవారు శ్రీ ఘంటసాల సంగీత విద్వత్తును ప్రశంసిస్తూ, ఆయన ఫిబ్రవరి 11న చెన్నపురిలో అకాలమరణం చెందడం విచారకరమని, విద్యాబాలబాలికలకు ఉచితంగా సంగీతం నేర్పడమే ఆయనను గౌరవించడమని అన్నారు.

భారత కళా పరిషత్ బహుమతులు :

భారతకళా పరిషత్ ఇటీవల కళాపరిషత్తులో ఏర్పాటు చేసిన ఆరవ అఖిలభారత కళా ప్రద ర్శనంలో "అనావృష్టి" అనే తైలవర్ణ చిత్రానికి బంగారు పతకం పొందిన యువ చిత్రకారుడు శ్రీ నరేంద్రరాయ్‌ని, "ధ్వని ప్రాదుర్భావం" అనే చిత్రానికి బహుమతి పొందిన ప్రముఖ చిత్రకారుడు శ్రీ కె. రాజయ్యను, గాంధీ శిల్పానికి (బస్ట్) బహు మతి పొందిన యువశిల్పి శ్రీ జి. బాలయ్య కళా ప్రియులెవరైనా అభినందించక తప్పదు. ఈ బహు మతులను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీర మాచనేని వెంకట నారాయణ పంచిపెట్టారు.


బర్మన్ దంపతులు :


ఈ మధ్య పర్యాటకులుగా కళకోసం ఇల్లువిడిచి, ఉత్సాహంతో సంసారం పెట్టి ప్రపంచమంతటా పర్యటిస్తూ గ్రాఫిక్ ప్రింటింగు రీతులను, ఆకర్షణీయమైన కళారూ పాలను ప్రచారం చేస్తున్న బర్మన్ దంపతులు శ్రీయుతులు ఫ్రాంక్, బ్యూలా హెండ్రిచ్‌లనుంచి మనం నేర్చుకోవలసింది ఎంతైనా వుంది. కళాభవన్‌లో ఫిబ్రవరి 10నుంచి వారంపాటు పెద్ద మాక్స్ ముల్లర్ భవన్ ఆధ్వర్యాన జరిపిన కార్యశాల్లో కి పందలాది కళాభిమానులు వచ్చి వివిధ విషయాలపై నేర్చుకున్నారు. ఈ దంపతులు ఆస్ట్రేలియా వాస్త వ్యులు. ఇద్దరు పిల్లలు. వారూ రంగులతో కుంచె లతో ఆడుకుంటుంటారు. ఈ అనురాగ దంపతుల కృషి ఫలించి జనంలో సరసత, కళాదృష్టి వ్యాపిస్తే, వారికి అంతకన్నా కావలసింది లేదట. ఇవి వారి మాటలు.

ఉపశ్రుతి :

కోటలో పాగా వేశారు పాతాళానికి. కోటాల్లో పాగా వేశారు— కొత్త పాలకుల.

—తిరుమల రామచంద్ర


ఆల్బో-సాంగ్
అన్ని వయసుల
వారికీ ఆదర్శక బలవర్ధకం
మీరు ఇన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు యువకులకు కూడా పటిష్ఠమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూ కూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సత్వరా మీరు ఆరోగ్యంగా వుంటారు
ALBO-SANG
FOR POORLY AND IMPROPERLY NOURISHED BABIES AND ADULTS
జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).


Shilpi HPMA 36/73 Tel
తీవ్రమైన
తలనొప్పి నుండి నిమిషాల్లో
నివారణ!
కేవలము ఒక్క
అవేదన్®
ప్లస్ దీ వరం
SQUIBB
SARABHAI CHEMICALS PVT LTD.
సత్వర నివారణ —
అవేదన్ ప్లస్

సంఘర్షణకి దారితీసిన సంబరం

అనంతపురం జిల్లా కొంగనపల్లి గ్రామసర్పంచి ఇంటిముందు వో తేవారు "పీర్లపండుగ" సంబరాల్ని ప్రదర్శిస్తూ, డ్రమ్ములు వగైరాలా శక్తి కొద్దీ వాయించనారంభిస్తే సర్పంచిగారు, ఆయన మేనల్లుడూ గొడవాపి, పొమ్మన్నారట. కానీ వారామాట వినక తమ పీర్లపండుగోత్సవాన్ని పొడిగించారట. దాంతో కోపోద్రిక్తుడైన సర్పంచి గారు ఇం-ఎవాద కాల్పులు చేస్తే, ఉడతాభక్తితో మేనల్లుడాగుంపుమీదో రెండు నాటుబాంబులు విసిరాడట. దాంతో వో కుర్రాడు చనిపోయాడట.



భార్యమీద కోపం...!

ఆర్కాటుజిల్లా నెగుల్‌పుదుప్పట్టి గ్రామవాసి 30 ఏళ్ళ సుబ్రహ్మణ్యానికి, అతని భార్య ధరణిఅమ్మాళ్‌కూ పెళ్ళయినప్పటినుంచీ ఒక్క క్షణం కూడా పడేదికాదట. వారికి మూడేళ్ళ వెంకటేశన్ అనే కొడుకూ, ఏడాది కూతురు ఉండేవాళ్ళున్నారట. వో నాడు భార్య మీద వచ్చిన కోపాన్ని పట్టలేక, కూతురు పండుకొని వాళ్ళు దొరకబుచ్చుకుని బట్టలుతికినట్టు నేలకేసి శక్తికొద్దీ బాది, అంతతోకని, కోపం, పగ చల్లారక, ఆ పసికందును కాళ్ళతో మట్టిపిసుక్కినట్టు కుమ్మి చంపేశాడట. వెనకటి చక్రధరి(సినిమాలో) ఆ తండ్రి భక్తితో కొడుకును కాళ్ళతో కుమ్ముకున్నాడు. యీ నాటి భక్తుడు కోపంలో తన కూతుర్ని కుమ్ముకున్నాడు. రెండూ ఆవేశాలేనా!

భార్యావియోగం—బలాత్కారం—హత్య

పుదుప్పట్టు గ్రామవాసి 24 ఏళ్ళ సెల్వం అనే వో హాయిన భార్య శాంతి తన పుట్టింటికి మాప్పాం పట్టు అనే వూరు వెళ్ళిందట. భార్యా వియోగం (టెంపరరీ)లో వున్నసెల్వం దారికాచి, వైతినాయక్ కుప్పంఅనే వూరు నుంచి చెరుకుతోటల వారగా యింటికి నడచి ఒంటరిగా వస్తున్న కళ్యాణరామ్ అనే అతని భార్య 22 ఏళ్ళ యశోదను బలాత్కరించబోయాడట. ఈ చర్యకు ఆమె ప్రతిఘటించేసరికి, ఆవేశంతో, కోపంతో సెల్వం ఆమెను గోళ్ళతో గిల్లి, అంతతో ఆగక పీకనులిమి చంపి, ఆమె మంగళసూత్రాన్ని, చెవుల కమ్మలను తీసుకుని పారిపోయాడట

ఎవరు చేశారు ?

కల్యాట్‌అనే వూరిలోని వో కాలేజీకి చెందిన విద్యార్థులు గుజరాత్ ఆహార సమస్యాం ఆందోళనల్లో పాల్గొని, వో గుంపుగాచేరి, బాబూభాయ్ పటేల్ అనే వో యమ్మెల్యేగారింటి మీదకు వెళ్ళి ఆయన చేత ఫిబ్రవరి 28లోగా రాజీనామా చేస్తాననిపించి, అక్కడ నుంచి తిరిగి కాల్యాట్‌వస్తుంటే దారిలో మాహ్మ అనే గ్రామంలో కొందరు వారిని ఆపి, చితకతన్ని వో పెరులో పారేసి, చచ్చాపోయా

రట. తీరతరాక, కాలంకర్మం కలిసిరాక పదిమంది విద్యార్థులు ఆ ఏరుకు బలై పోయారట. — హాండిడిట్ !



పోలీస్‌లాకప్‌లో ఉన్న వృద్ధుని మరణం

హాంకాంగ్ పోలీసులు ఫిబ్రవరి ఆరో తేదీన జరిగిన ఓ దొంగతనం సందర్భంగా 55 ఏళ్ళ ... అనే వృద్ధుణ్ణి లాకప్‌లో పడేస్తే ఆతగాడు ఏడవ తేదీ రాత్రి హఠాత్తుగా చని పోయాడట. శవం శరీరం మీద సిలాంటి గాయాలూ లేవట — మరి ఎటుల !

చెట్టులోనించి పొగలు !

బ్యాంకాక్‌కు 560 కిలో మీటర్ల దూరంలో వున్నపొక భవుద్ధ ఆలయంలోని ఓ చెట్టు పై భాగం నుంచి ప్రతి సాయంత్రం ఆరున్నర ప్రాంతంలో నల్లని, తెల్లని దట్టమైన పొగలు వస్తున్నాయట. అది విడ్డూరమని కొందరు, కాదు మహాత్మ్యమని కొందరు అనుకుంటూ ఆ సమయానికి వేలాది ప్రజలు గుమికూడు తున్నారట.

ప్రేమనగర్ సెట్‌లో అగ్నిప్రమాదం

నటి హేమమాలిని నటిస్తున్న హిందీ చిత్రం ప్రేమ్‌నగర్‌కు యిటీవల మద్రాసులోని వాహినీ స్టూడియోలో చాలా ఖరీదయిన సెట్ ఒకటి వేశారట నిర్మాతలు. ఆ సెట్‌లో కావాల్సిన షూటింగ్ ఆరంభమయ్యేలోగానే ఆ సెట్ భగ్గున మంటంటు కుని, కళ్లెదుట కాలిబూడిదై పోయిందట. ఈ సెట్‌నింప పాతికవేలని నిర్మాత రామానాయుడు గారన్నారట.

వారంలో జరిగిన ఘోరాలు !

బెంగుళూరులో ఫిబ్రవరి మొదటి వారంలో 142 దొంగతనాలు జరిగాయట. పోయిన సొమ్ము విలువ 91,712 రూపాయలట. అనేక కేసుల అపరాధాల వసూళ్ళుగా పోలీసుశాఖ ద్వారా 16,667 రూపాయలు వచ్చాయట. అదేవారంలో జరిగిన 31 రోడ్డు ప్రమాదాలలో మూడు చావులట— పోలీసుశాఖ ఉవాచ.


పార్వతీ మాన్షన్‌లో

చిత్తూరులోని "పార్వతీ మాన్షన్" హోటలు మేనేజరుగా 35 ఏళ్ల సుబ్బారావనే ఆయన కో నెల క్రితం చేరాడట. శ్రీహరి, దేవేంద్రన్ అనే యిద్దరు యువకులు మొన్న ఆ హోటలులో కో రూము తీసుకుని, రామమూర్తి, తులసీరామ్, సౌందరరాజన్ అనే స్నేహితులను కూడా తమ రూముకు ఆహ్వానించి, అంతా కలిసి మధువును ఆస్వాదిస్తున్నారట. మేనేజరు సుబ్బారావు వారి రూముకు ఓ అమ్మాయిని తీసుకు వెళ్ళాడట. ఆ అమ్మాయి వరంగా ఏదో లొల్లూచేసిచ్చి, అది పోట్లాటయి, ఆ అట శృతిమించిందట. దాంతో ఆ అయిదుగురూ కలిసి సుబ్బారావును చితకతన్ని, అతను స్పృహ తప్పి పడిలేక కూడాబడి వాంతి చేశారట. ఆ దెబ్బలకు చచ్చిపోయిన సుబ్బారావుని పక్క మేడ మీదకు యీడ్చేసి, అంతా పక్కాపోయారట. ●




Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vi[illegible]wada-3. Editor: S. Radhakrishna


కాస్త పక్కకు జరుగు గురూ! ఇంకోడొస్తున్నాడు
BUS STOP
రవిచందర్



సంతోషమే సగము బలము


ఆవిణ్ణి అలా పేరు పెట్టి పిలవ కూడదు! సిస్టర్ అని పిలవాలి! తెల్సిందా!
ఆవిడ నా భార్య డాక్టర్!!

Regd. No. H/ VJ/41 ANDHRA SACHITRA VARA PATRIKA

